# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES.

OFFICIAL REPORT

*Tenth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 5th December, 1968

The House met at Half-past Eight of the Clock

(Mr. Deputy Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS.

### CHEMICAL FERTILISERS

186—

* 774 (6802) Q.—Sri R. Mahananda (Darsi) :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether any departmental check of stock accounts and physical verification of stocks of chemical fertilisers in the Agricultural depots at Cuddapha and Rajampet was taken up in 1964 ;

(b) if so, whether there was any deficit of stocks ; and

(c) if so, was any action taken against the persons responsible and who are they ?

The Minister for Agriculture (Sri P. Thimma Reddy) :—(a) Yes, Sir.

(b) There were deficits of stocks etc and the net loss was estimated at Rs. 1,00,423-36.

(c) The case was entrusted to the C. I. D. As per the suggestion of C. I. D. the following persons who are alleged to be involved in the case were placed under suspension :

1. Sri K. P. Veera Reddy, the then Agricultural Extension Officer Cuddapah
2. Sri M. Sankaraiah, Depot Clerk
3. Sri S. A. Wahab, Depot Clerk
4. Sri Md. Nisar Ahmed, U. D. C.
5. Sri V. M. Abdul Vazir L. D. C.

Police have filed a charge sheet against the above persons in court of judicial First Class Magistrate, Cuddapah, and the case is under trail.

శ్రీ ఆర్. మహానంద :—ఈ case ఎప్పుడు file చేశారు ? గవర్నమెంటుకు Police వారి దగ్గరనుంచి మొదటి రిపోర్టు ఎప్పుడు వచ్చినది ? Suspension ఎప్పుడు పెట్టారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి : — ఇది 1963 డిశంబరునుంచి ఉన్నది. కోర్టులోకి పోయినతరువాత —the last adjournment was on 26-9-68.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :—Permit holders మద్రాసు నుంచి లారీలలో తెచ్చుకుంటున్నారు. ఆ లారీలు మధ్యలోనే అమ్ముకొని డిపోలకు లేకుండా చేస్తున్నారు. పోయినసారికూడ అట్లాంటి కేసులు ఒకటి, రెండు తమ దృష్టికి తీసుకువచ్చాను, ఎలాంటి చర్య తీసుకుంటున్నారు? దీనిని పకడ్బందీగా నిర్వహించడానికి, account maintain చేయడానికి ఏ చర్య తీసుకుంటున్నారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇది కొంచెం యిబ్బందికరమైన విషయం. 1963 లో department కు సంబంధించిన fertilizer అప్పుడు department handle చేస్తున్నది. ఇప్పుడు department చేయడంలేదు. Co-operatives చేస్తున్నారు. ఇప్పుడు Co-operatives కూడ మానుకొని Private Sector కు licence holders కు యిస్తున్నారు. త్వరలోనే fertilizer గవర్నమెంటు distribute చేయడం, licence permits అవసరం లేకుండా —it is becoming a free commodity.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు):—Accounts, physical verification అన్నారు. దీనికి ఏమైన rules ఉన్నాయా ? ఉంటే ఎన్నిరోజులకు Stocks verification చేయాలి ? ఆ రోజులలో అట్లా అన్నిచోట్ల చేస్తున్నారో లేదో చూచారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది తమకు విదితమే. కో ఆపరేటివ్ మినిష్టర్ గారు మనవి చేసినారు. Stocks verification, audit యివన్నీ చాల ఆలస్యం అవుతున్నాయి. ప్రభుత్వం త్వర త్వరలో లెక్కలు చూసేదానికి, audit చేసేదానికి ప్రయత్నం చేస్తున్నారు, అట్లా చేసిననాడు యింత పెద్ద కష్టాలు ఉండేదానికి వీలులేదు, ఇన్ని ఏండ్లు యిది పేరుకోవలసిన అగత్యము లేదు.

శ్రీ టి. నాగేశ్వరరావు (మంగళగిరి) :— Annual Inspection' 64 లో జరిగింది అన్నారు ప్రతిసంవత్సరము annual inspection చేయమని కోర్టులో ప్రొవైడ్ చేశారు. 64 కు ముందు ఈ case లో ఎప్పుడు చేశారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది తెలియదు. 1963 లో యిది బైటకు వచ్చినది.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :—సస్పెన్షన్ అనేది punishment కాదుగదా ?

When the Government is convinced that these people have committed the offence, why not they be dismissed first, and let the case take its own course.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—బహుశః Criminal code మార్చవలసివస్తుందేమో! ఎందుకంటె ఏదైన అనుమానం వచ్చినప్పుడు trial చేసి తప్పు వచ్చిన తర్వాత, వారి మీద చర్య తీసుకోవచ్చును గాని, అనుమానం వచ్చి లెక్కలలో చూచినంత మాత్రాన dismiss చేసి trial చేయడం, అది —

Sri B. Ratnasabhapathi :—Culprits are Government servants. Unless the Government is convinced that they committed offence, why should they go to court. Let the Government take action against its own servants.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— Dismiss చేస్తే వాడు మళ్ళీ court కు పోతున్నాడు. Transfer చేస్తే కోర్టుకు పోవడం జరుగుతూ ఉన్నది.

Sri B. Ratnasabhapathi :—Let them go to Court.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అంత సులభం కాదు. మళ్ళీ రేపు యిదే శాసనసభలో అనవచ్చు సరైన చర్య తీసుకోకుండా మనుష్యులను dismiss చేసి వాళ్ళు మళ్ళీ writs కు పోయేటట్లు, restore చేసేటట్లు.........

శ్రీ బి. రత్నసభాపతి : —అనవచ్చును అని మనం hypothetical గా ఎందుకు answer చేయాలి. Here is a case where people have committed offence, and they are Government servants. Government takes action against those servants. That is a different matter. Even while passing certain legislation the Chief Minister has said "let people go to court and take their own course of action. We have got powers to take action on these poor people". Under such circumstances, when you found that the Government servants have committed offences why not the Government take appropriate action against them ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— మంచిది. వాళ్ళను ముందు dismiss చేసి, మళ్ళీ విచారణ చేసి, trial చేసి, శిక్ష చేయుమంటారు. Dismiss చేయడం కడపటి శిక్ష. విచారణ చేసి accused కు కూడ అవకాశం యివ్వడం న్యాయ ధర్మం. తాము చూచిన situation ప్రకారం Legal Department ఏమి చెప్తుందో చూస్తాము.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—మన రాష్ట్రం లో fertilizers, corruption కు చాల fertile గా పని చేస్తున్నాయని నేను విన్నాను. ఈ విషయంలో మంత్రిగారు వారి అభిప్రాయం ఏమిటో తెలివిస్తారా ?

శ్రీ పి తిమ్మారెడ్డి :—ఏమైనా అనుకోవచ్చును. దాదాపు 40, 50 కోట్ల రూపాయల fertilizer మన State లో అమ్మకం అవుతున్నది. దాదాపు 10, 12 లక్షల టన్నులు ఇక్కడ పంపకం అవుతున్నది. 4 కోట్ల ఎకరాలకు ఈ fertilizer పంపకం కావలసియున్నది. దీనిని సక్రమంగా చేయాలనే ఉద్దేశ్యంతో ముందర Agriculture Department చేస్తూ ఉంది. ఇది సరిగా లేదని Co-operatives కు యిచ్చినాము. Co-operatives ద్వారా కూడ సరిగా జరగలేదని Private traders కు ప్రయత్నం చేస్తున్నాము. ఈ

తోపలనే త్వరగా free market కు పోయి మిగతా వస్తువుల మాదిరి యిది కూడ అమ్మకం అయికొనేటట్లుగా ఉంటే హాయిగా ఉంటుందేమో ననిపిస్తున్నది.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్లు) :—1964 లో audit జరిగినప్పుడు పట్టుకున్నాము అన్నారు. అంతకుముందు ఎన్ని సంవత్సరాల క్రిందట audit జరిగింది? అసలు జరిగిందా? జరిగితే ఎన్ని సంవత్సరాల ముందర జరిగింది? అంటే ఎన్ని ఏళ్ళనుంచి ఈ corruption జరుగుతున్నదో తెలవిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆ వివరాలు లేవు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—ఎంత డబ్బు involve అయింది? ఏమైనా డబ్బు వసూలు చేశారా? ఊరికే సస్పెన్షన్సేనా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—పొరపాటు వచ్చినది. కోర్టులో ఉన్నదని మనవి చేసినారు. ఇదివరకు కనబడలేదు. లక్ష రూపాయలకుపైగా అని తేలింది. ఇప్పుడు కోర్టులో విచారణ చేస్తున్నారు.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :—గవర్నమెంటు action వల్ల black market తగ్గింది అనుకోండి. ఈనాడు జరుగుతున్నది ఏమంటే—Transport క్రింద కిలో మీటరకు 25 పైసల లెక్కన యిస్తున్నారు. మామూలుగా మార్కెట్‌లో 43 రూపాయలు అమ్ముతూ ఉంటే private dealers 40 రూపాయలు అమ్ముతున్నారు. దానివల్ల Co-operative Societies అన్ని market లేకుండా దెబ్బతిని పోతున్నాయి. ఈ charges తగ్గడానికి, revise చేయడానికి Government పూనుకుంటుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—దీనిలో రెండు మూడు సమస్యలు యిమిడి ఉన్నాయి. ఒకటి, గవర్నమెంటు నిర్ణయం చేసిన rate కంటె రెండు మూడు రూపాయలు తక్కవగా అమ్మేటప్పుడు ప్రత్యేకంగా రైతు అనేవాడికి చాల సంతోషంగా ఉంటుంది. 40 రూపాయలు అమ్మిన బస్తా ఒకప్పుడు 110 రూపాయలు అమ్మింది. ఈ దినం 43 రూపాయలు ఉన్నది, 40 రూపాయలకు అమ్ముతున్నది. రైతు పరిస్థితిలో చూస్తే రైతుకు కావలసినంత దొరుకుతూ ఉన్నది. Market rate, గవర్నమెంటు కంట్రోలు rate కంటె తక్కువగానే దొరుకుతున్నది. రెండో పక్షం వస్తే—వీళ్ళు తక్కువకు అమ్ముతున్నారని co-operative వాళ్ళు తక్కువకు అమ్మలేరు. కాబట్టి cooperative వాళ్ళ దగ్గర అమ్మకం కాకుండా ఉన్నది. మూడవ పక్షం—Transport లో co-operative వారు మిగిలించుకొనేదానికి అవకాశం లేదు. వాళ్ళు ఎవరికో ఒక rate ప్రకారం tenders యిచ్చి తెచ్చుకోవాలి. Private people అయితే, నిదానించి లారీలవాళ్ళతో మాట్లాడుకొని, there is a personal element, కొంచెం save చేసుకొనేదానికి కూడ వీలు ఉన్నది. Transport, కో ఆపరేటివ్ వారికి ఒక rate, ప్రైవేటు వాళ్ళకు ఒక rate ఉన్నది అంటున్నారు. దానిలో కూడ చాల లోపాలు ఉన్నాయి. కో ఆపరేటివ్ వాళ్ళు తీసుకొనే దానిలో తూకాలు తక్కువ వస్తున్నాయి. కల్తీలుకూడ కనబడుతున్నాయి. అంటే Private వాళ్ళు చేయలేదనికాదు. Comparative గా చూస్తే యివన్నీ చాలచిక్కులతో యున్నది. అందుకే మనవి చేస్తున్నాను. ఇప్పటికే 70% free trade కు

పోయింది. 30% కూడ free trade కు పోయేటట్లుగా ఉంటే బాగా ఉంటుంది.

శ్రీ బి. రత్నసభాపతి :— Freight charges గవర్నమెంటు ఎందుకు యిచ్చుకోవలసి వచ్చింది ? ప్రైవేటు రంగంలో యివ్వనీండి, co-operative రంగంలో యివ్వనీండి. Prices variations జరుగుతూ ఉన్నాయి. కోఆపరేటివ్ వాళ్ళు ఒక price కు అమ్ముతున్నారు. ప్రైవేటువాళ్ళు యింకొక price కు అమ్ముతున్నారు. మొత్తంపైన freight అన్నది సరిగా ఉపయోగ పడడంలేదు. Fraud జరుగుతున్నది. Freight మాత్రం వసూలు చేసుకుంటు న్నారు అనే పెద్ద ఆందోళన ఉన్నది. అది ఎంతవరకు నిజము ? లైసెన్సు యిచ్చినప్పుడు రవాణావాళ్ళు చేసుకొనేటట్లుగాని, Trains లో జరిగేటట్లుగాని గవర్నమెంటువారు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అటువంటి ఆందోళనకు ఆధారం లేకపోలేదు. కొన్ని పొరపాట్లు అక్కడా యిక్కడా జరుగుతున్నవి. వాటిని ఎట్లా నిలపాలి . అనే విషయంలో యిబ్బందులు వున్నాయి. రైల్వేలో చేయమని నేను రెండు మూడు పర్యాయాలు వ్రాయడం, పర్సనల్‌గా చెప్పడం జరిగింది. రైలులో పంపాలంటే—ఒకప్పుడు కంప్లైయింట్స్ వచ్చాయి. కో-ఆపరేటివ్స్‌కు కంట్రా క్టర్సు తీసుకుపోయి ఫెర్టిలైజర్ యిస్తే బస్తాకు రెండు మూడు, నాలుగు కిలోల వరకూ తక్కువ వచ్చింది. తూకం వేసి యివ్వమంటే మాకు వచ్చింది యిదే తీసుకోండి అనడం జరిగింది. ఈ పరిస్థితిలో వున్నది. రైల్వే ఏర్పాటుకు సంబంధించి నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు మంత్రిగారి సమక్షంలో మాట్లాడితే వారు చెప్పారు — మూడు నాలుగు నెలలు అడ్వాన్సుగా ఏర్పాటు చేసుకుంటేతప్ప వాగిన్స్ దొరకవు అనడం జరిగింది. ఫెర్టిలైజర్ స్టీమర్‌లో వచ్చి రాగానే, మద్రాసు నుంచి, వైజాగ్ నుండి—ఇరవై వేల టన్నులు వచ్చింది—ఎప్పటి కప్పుడు అక్కడ నుండి తరలించాలి. కాని, అక్కడ పెట్టుకోవడానికి వసతులు లేవు. ఏదయినాసరే, 24 గంటలలోపల క్లియర్ చేయాలి. అందువలన లారీల ద్వారా పంపించవలసి వస్తున్నది. అటువంటి విధిలేని పరిస్థితులు వస్తున్నవి.

శ్రీ బి. రత్నసభాపతి :—ఈ ఫ్రైట్ తీసివేయడానికి—గవర్నమెంటు దీనిని భరించడమనే పద్ధతి తీసివేసి, ప్రైవేటు లైసెన్సుదారు భరించేట్లు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఏదయినా, డెస్టినేషన్ వరకూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు యీ ఫ్రైట్ భరిస్తారు.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—ఈ ఫ్రైట్ నిర్ణయం చేయడం వలన కోఆపరేటివ్స్‌కు డిస్‌అడ్వాంటేజ్ వచ్చిందని, ప్రైవేటు వారికి అడ్వాన్టేజెస్ వున్నాయనే మాట దృష్టిలో పెట్టుకుంటే గత రెండు సంవత్సరాల నుంచి జరుగుతున్న పరిస్థితులను గమక చూస్తే ఫ్రీ ట్రేడ్‌కు వదిలిపెట్టడంవలన రైతులకు ప్రయోజనం జరిగిందని స్పష్టంగా ఋజువైంది కాబట్టి, మొత్తం ఫ్రీ ట్రేడ్‌కే వదిలిపెడతారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చూస్తున్నాం. కో ఆపరేటివ్ మార్కెటింగ్ ప్రెసిడెంట్స్, రిజిస్ట్రార్ వారు నాలుగైదు దఫాలు సమావేశం కావడం జరిగింది.

వారుకూడా—యిది మేము నిర్వహించలేము, ఫ్రీ ట్రేడ్ క్రిందకు వదిలిపెడితే బాగుంటుందని సలహా యిస్తున్నారు.

### CONVERSION OF YEMMIGANUR GOVRNMENT FARM INTO SOIL TESTING UNIT

187—

* 897 (7521) Q.—Sri P. O. Satyanarayana Raju (Yemmiganur) :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that there are proposals to convert the Government Farm at Yemmiganur into Soil Testing Unit ;

(b) if so, when is it likely to be converted ; and

(c) the area that will be covered by the Soil Testing Unit ?

Sri P Thimma Reddy :—(a) and (b) :—The Laboratory at Government Farm at Yemmiganur has been converted into a Soil Testing Laboratory in April, 1968.

(c) The Districts of Kurnool, Cuddapah and Anantapur come under this Jurisdiction

శ్రీ ఆర్. మహానంద:—ఈ సాయిల్ టెస్టింగ్ యూనిట్సు జిల్లాకొకటి ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నదా ? ఇప్పుడివి దూరదూరంగా వుండడంవలన పనిలో చాలా ఆలస్యం జరుగుతున్నది. రిజల్ట్సు సరిగా రావడం లేదు. అందువలన, ప్రతి జిల్లాకు ఒకటి పెట్టే ఆలోచన ఉన్నదా; ఉంటే ఎప్పుడు పెడతారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఉద్దేశ్యం అదే. వుయ్ విల్ డు అవర్ బెస్టు

శ్రీ బి. రత్నసభాపతి:—గవర్నమెంటు ఫారమ్సు అని, రకరకాలుగా వుంటున్నాయి. డైరీఫార్మింగ్‌ని, వెట్ కల్టివేషన్ ఫారమ్సు అని రకరకాలుగా పెట్టినట్లుగా వున్నది. ఇవన్నీ గవర్నమెంటు రెలిన్‌క్విష్ చేసేసి, రైతులకే వాటిని యిస్తున్నారు అన్నారు. ఇటువంటిది జమ్మలమడుగు తాలూకాలో ఉప్పలపాడు అనే గ్రామంలో కొంతమంది హరిజనులు చేసుకునే భూమిని గవర్నమెంటు తీసుకున్నది. అది కూడా హరిజనులకు యిస్తున్నారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—కొన్ని కారణాలవలన కొన్ని సరిగా జరగడం లేదు. గవర్నమెంటు ఫారమ్సులో ఓవర్ హెడ్స్ ఎక్కువ అయి నష్టం వస్తున్నది. ఈమధ్య వాటిని సవరించడం జరిగింది. రెండవది, అనుభవంకలిగిన రైతులను-యిన్‌స్టెడ్ ఆఫ్ ఫీల్డ్ మెన్ అండ్ డెమాన్‌స్ట్రేటర్స్-కొంతమంది టెక్నికల్ పీపుల్, కొంతమంది నాన్-టెక్నికల్ పీపుల్స్‌ను కూడా తీసుకుని చేస్తే బాగుంటుందని అభిప్రాయం. చాలా ఫారమ్సు బాగానే పనిచేస్తున్నవి. ఉప్పలపాడు ఫారమ్ కూడా చాలా లాభదాయకంగా ఉన్నది. అక్కడ డ్రై కల్టివేషన్‌కు సంబంధించి, ఆయిల్ సీడ్స్ మిల్లెట్సుకు సంబంధించి, ఆ సీడ్స్ ఉత్పత్తి చేసి, రైతులకు యివ్వడం జరుగుతున్నది.

శ్రీ సి. వెంగయ్య (మార్కాపూర్):—ఈ సాయిల్ టెస్టింగ్ యూనిట్స్ మన రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి ? రెండవది, కర్నూలు జిల్లాలోని కంభం తాలూకాలో ముందు ప్రభుత్వం విజ్ఞానమందిరం కట్టించి, తరువాత విరమించుకున్నామని పోయిన సంవత్సరం నేను అడిగిన ఒక ప్రశ్నకు—దానిని సాయిల్

టెస్టింగ్ లెబొరేటరీగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని-సమాధానంగా చెప్పారు. దానికి సంబంధించి ఏమి చెబుతారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—విజ్ఞాన్ మందిరం-ఆముదాలవలసలో ఒకటి; రాజమండ్రిలో ఒకటి-అవి సాయిల్ టెస్టింగ్ లాబొరేటరీగా మార్చడం జరిగింది. మిగతావి ఏమి చేశారో ఆ వివరాలు ప్రస్తుతం నావద్ద లేవు.

శ్రీ కె. ప్రభాకరరావు:-మొబైల్ సాయిల్ టెస్టింగ్ లేబొరేటరీస్ ప్రతిజిల్లాలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అవన్నీ చేయవలసిన పనులే. చేయాలనే ప్రయత్నం.

TACCAVI LOANS

188—

* 6-9 (5664) Q.—Sri D. Venkatesam (Kuppam) :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the taccavi loans recieved by ryots consist 25% subsidy or not ;

(b) whether the Govrnment has issued any instructions to Revenue authorities to deduct 25% of the amount in the loan amount received ; and

(c) whether the interest will be charged on the loan amount received or on the balance amount deducting subsidy portion.

Sri P. Thimma Reddy :—(a) The Taccavi loans given to the ryots do not consist of an element of 25% subsidy in all cases but it varies from scheme to scheme

(b) Yes, Sir.

(c) On the successful completion of the work within the stipulated time, 25%of the loan amount initially sanctioned will be treated subsidy and eliminated from the accounts, and revised loan orders for the balance of 3/4 of the loan amount as per the revised loan orders issued. But the difference in interest already paid in the original loan and now required to be paid atter a reduction has to be adjusted against the last instalment

శ్రీ డి. వెంకటేశం:—మంత్రిగారు "యాజ్ పర్ ది రివైజ్డ్ ఆర్డర్సు" అన్నారు. ఆ రివైజ్డ్ ఆర్డర్సు ఎప్పుడు పంపించారు ? ఇదివరకుయిచ్చిన లోన్స్‌లో లాస్టు యిన్‌స్టాల్‌మెంటును సబ్సిడీగా ట్రీటు చేస్తామన్నారు. ఇప్పుడు రివైజ్డు ఆర్డర్సులో-ఫస్టులోనే, 25 పర్సెంటు డిడక్ట్ చేస్తూ ఆర్డర్సు ఇచ్చామన్నారు. ఆ ఆర్డర్సు ఎప్పుడు యివ్వడం జరిగింది ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది చాలా పెద్ద భోగట్టా, దీనిని గురించి నేను డిపార్టుమెంటులో అడిగాను. ఏమిఅవుతున్నదీ అంటే-యీ లోన్స్ యిచ్చే వాటిలో సబ్సిడీ యిన్‌వాల్వ్ చేయడం అంటే-దాదాపుగా 59 నుంచి యిచ్చినది కొంత, 65-66 లో నాలుగైదు దఫాలుగా యిచ్చినది కొంత, వున్నది. దీనిలో వేరీయింగ్ రేట్స్ వున్నవి. 6 హెచ్. పి. వారికి 50 పర్సెంట్, 6 టు 10 హెచ్. పి థర్టీసెవెన్ అండ్ హాఫ్ పర్సెంట్, 10 హెచ్. పి. పైన 25 పర్సెంటు యిట్లా ఉన్నవి. ఒకతూరి యిచ్చినప్పుడు ఒక

విధంగా మరొకతూరి యిచ్చినప్పుడు మరొకవిధంగా వున్నది. ఇందులో సమితులు ఏర్పడకముందు యిచ్చినది వున్నది; సమితులు ఏర్పడిన తరువాత యిచ్చినది ఉన్నది; తరువాత ఎల్. యం. బిస్ యిచ్చినవి వున్నాయి. దాదాపు కోటి రూపాయిలో, ఎంతో రైతులకు రావలసిన మొత్తం ఉన్నది. దీని బాధ్యత ఎవరూ తీసుకోకుండా వున్నారు. ఇప్పుడు రెవిన్యూ డిపార్టుమెంటు తీసుకోవలయునా; సమితులు తీసుకోవలయునా? ఎల్. యం. బిస్ తీసుకోవలయునా? అనే ప్రశ్న వున్నది. ఏ రైతులకైతే సబ్సిడీ ఆఫర్ చేశామో అందులో బహు కొద్దిమందికే యిది అందినది. దీనిపై నేను ప్రత్యేకంగా యాక్షన్ తీసుకుంటు న్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):— ఈ సబ్సిడీ అనేది— అసలు, రైతు చేశాను అని దరఖాస్తుపెట్టుకోలేదు అనే కారణం ఈనాటికీ ప్రకటించకుండా, పదేళ్లుగా పడివున్న కేసులు వున్నవి. అందువలన ఒక ఏడాది తిరగగానే అధి కారులే స్వయంగా వెళ్ళి విచారించి, అటోమేటిక్‌గా ప్రకటించే ఏర్పాటేమైనా చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—దీనికనే నేను సమితి అధ్యక్షులకు ఒక సర్క్యులర్ లెటర్స్ వ్రాశాను. ఏమని? మీ మీ సమితి ఏరియాస్‌లో ఏ ఏ కాలంలో, ఆయిల్ ఇంజిన్స్, మోటర్స్ వీటికి సంబంధించి సబ్సిడీరావలసివున్నదో, ఆ సబ్సిడీ చేరిందీ లేనిదీ దయచేసి వివరాలు సేకరించండి... ....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—కేవలం మోటార్సుకు సంబంధించేగాక, మిగతా అన్ని రకాలైన అప్పులకు సంబంధించీ కొశ్చన్‌లో వున్నది. ఈ సబ్సిడి డిక్లేర్ చేసినవాటన్నిటికీ-భవిష్యత్తులో ఆరుమాసాలు, సంవత్సరం జరగగనే వారంతట వారే అధికారులు స్వయంగా వెళ్ళి, పరిశీలించి, ప్రకటించే ఏర్పాటేదైనా చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—సమితులు ఏర్పడకముందు యిచ్చిన లోన్స్ కొన్ని వున్నవి. సమితులు ఏర్పడిన తరువాత యిచ్చినవి కొన్ని వున్నాయి. ఎల్. ఎం.బిస్ ద్వారా కూడా యిచ్చినవి వున్నవి. ఇందులో సబ్సిడి యిన్ వాల్స్ చేసినప్పుడు దీనిని ఎవరు పరిష్కరించాలి? సమితులు-మా కాలంలో చేసినవి మేము చూస్తాము అంటున్నారు. ఎల్.ఎం.బిస్‌కు సమితులకు సంబంధం లేదు. సమితులు రాకముందు రెవిన్యూ డిపార్టుమెంటువారు యిచ్చిన లోన్సు కూడా వున్నవి. అందువలన, వారు సబ్సిడీ మాకు రావాలని కోరినట్లయితే దానిని వెంటనే పరిశీలించడం జరుగుతున్నది. గవర్నమెంటుకు మొత్తం కట్టేసినవారికి, వారికి తెలియకపోవడంవలన, వారికి అందవలసిన సబ్సిడీ అందడం లేదు. అందువలన, వారికి ఏరూపంలో సహాయం చేస్తామన్నా నేను తోడ్పడతామని మనవి చేస్తున్నాను.

శ్రీ టి.సి. రాజన్(పలమనేరు) :— ఈ తక్కావీలోన్సు తహశీల్దారులు యిచ్చినట్లే యిచ్చి తాము వసూలు చేయవలసిన బాకీలకుగాను వారు యిచ్చి నట్లుగా జమవేసుకుంటున్నారు. ఇది ప్రభుత్వానికి తెలుసా? వి. ఒ. లుకూడా యిట్లా చేస్తున్నారు. దీనిని కొంచెం పరిశీలిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది మా నోటీసుకు రాలేదు.

శ్రీ పి. సుబ్బయ్య :—మంత్రిగారు సెల్ఫ్ రెసెన్స్ ఎక్స్‌ప్రెస్ చేశారు. పది సంవత్సరాలుగా రైతులకు యివ్వవలసిందే యివ్వడంలేదు, కాని రెవిన్యూ అధారిటీస్ వారినుంచి రాబట్టుతున్నారు. ప్రభుత్వం ఆ రెవిన్యూ అధారిటీస్ తోనే వారికి యివ్వవలసిందికూడా ఎందుకు యిప్పించరు? జిల్లాలోవుండే కలెక్టరులకు ఆదేశాలిచ్చి తహశీల్దారులచేతనో, బి.డి.ఓ. లచేతనో రైతులకు యివ్వవలసిన సబ్సిడీ వర్కవుట్ చేయించి, యిప్పించే ఏర్పాటు ఎందుకు చేయకూడదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆ విషయం చెప్పబడింది. అయినా, ఇంకా జరగవలసినంత పని జరగడం లేదు. వారిచ్చే సలహాలుకూడా తప్పకుండా అంగీకరించి, అచరణలో పెట్టడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎ. మాధవరావు :—15 ఎకరాలకుపైగా వుండేవారికి ఎంత లోన్సు యిచ్చారు? ఇకముందైనా యిట్లా యివ్వడం ఆపుతారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—వారికే ఎక్కువ అవసరం వుందనికూడా మనవి చేస్తున్నాను. వారికి యిస్తాము. తక్కువవారికికూడా యిస్తాము.

శ్రీ ఆర్. మహానంద :—వ్యవసాయశాఖామంత్రిగారు 23—3—68 న 1775వ ప్రశ్నకు జవాబు చెబుతూ 4-8-55 దరిమిలా యిచ్చిన అన్ని లోన్సుకూ సబ్సిడీ యిస్తామని చెప్పారు. ఇక్కడ ఇప్పుడు చెప్పడంలో వేరియేషను వస్తోంది. ఇప్పుడు సబ్సిడీ నిర్ణయించకపోగా పూర్తి మొత్తము వసూలు చేస్తున్నారు. పీనల్ ఇంటరెస్ట్ పది రూపాయలకు అణా వంతున—చద్దంత ఊరగాయ అవుతోంది. కనీసం అది తేలేవరకు అయినా వసూలు కావలసిన లోన్సుకు స్టే ఆర్డరు యిస్తారా? ఇవ్వకపోతే రైతుల గతి ఏమిటి? అట్లా వసూలు చేసినవాటిని వాపస్ యిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నేను అడ్మిట్ చేస్తున్నాను. ఇదంతా చాలా కన్‌ఫ్యూజ్‌గా తయారైంది. లోన్సు, లోన్సులోవుండే సబ్సిడీలు—రెవిన్యూ వారిచ్చిన లోను నాలుగు వంతులుగా వసూలు చేయాలంటే నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. ఇందులో సబ్సిడీ ఇన్వాల్వ్ అయివుంది. ఈ సబ్సిడీని అడ్జస్ట్ చేయడానికి దిక్కు లేకుండాపోతోంది. నేను ప్రత్యేకంగా డిపార్టుమెంటువారిని పిలిచి ఒకటిరెండుసార్లు మాట్లాడి ఇది అన్యాయము, అక్రమము రైతులకు యివ్వవలసిన సబ్సిడీ క్షమాపణలతో అందజేయడం అగత్యమనికూడా చెప్పాను.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :—కమ్యూనిటి డెవలప్‌మెంటు లోన్సుకు సబ్సిడీ వుండేది. అవి కూడా లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకుల ద్వారా యిస్తున్నారు. కమ్యూనిటీ డెవలప్‌మెంటు లోన్సుకుతప్ప వేరే లోన్సుకు సబ్సిడీలు లేవు. కమ్యూనిటీ డెవలప్‌మెంటు లోన్సుకు వర్కు కంప్లీట్ అయిన తరువాత సబ్సిడీ డిడక్టు చేయాలని వున్నది. వెంటనే కమ్యూనిటీ డెవలప్‌మెంటు లోన్సు కలెక్టుచేయడం ఆపుదల చేసేటట్లు అన్ని పంచాయతీ సమితులకూ యిన్‌స్ట్రక్షన్సు యిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—55 నుంచి యిచ్చినలోన్సు యివి. వీటికి సబ్సిడీ సరిగా అడ్జస్ట్ చేయలేము. రెవిన్యూవారు యిచ్చారు. సమితి వారు యిచ్చారు. ఇప్పుడు ఎస్. ఎం. బీల ద్వారా యిస్తున్నారు. మూడు నాలుగు డిపార్టుమెంటుల నుంచి యిస్తున్నారు కాబట్టి దీనికి సంబంధించిన ఉద్యోగస్థులను పిలిపించి మాట్లాడి సక్రమమైన ఏర్పాటు చేస్తారని మనవి చేస్తున్నాను.

Sri D. Venkatesham :—On successful completion of work, subsidy portion will be given. It does not pertain to oil engines only. There is purches of bulls, deepening of wells and so many other items of development of agriculture. Moreover, the subsidy portion will be met by Central Government. The Central Government has given funds to the State Government and we have got a subsidy portion with us. What are you going to collect. Are you going to issue orders suspending loan collections given under taccavi manual so far ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—వెంటనే సస్పెండు చేయడానికి కూడా వీలులేదు. ఎక్కడెక్కడ సబ్సిడీ ఇన్‌వాల్వ్ అయిన లోన్సు వున్నాయో 55 నుంచి కూడా పునశ్చరణచేసి చూడాలి, ఇందులో సెంట్రలు గవర్నమెంటు డబ్బేకాదు, స్టేటు గవర్నమెంటు పోర్షను కూడ వున్నది—సబ్సిడిలో. ఇవన్ని అక్కరగా చూడడానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను.

### RETRENCHMENT OF TEACHERS

189—

* 708 (6332) Q.—Sarvasi A. Madhava Rao, R. Satyanarayana Raju (Narsapur), P. Subbaiah, S. Vemayya (Sarvepalli) and K. Govinda Rao (Anakapalli) :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that nearly 14,000 teachers were retrenched in our State ;

(b) if so, the purpose and the circumstances under which this was done ;

(c) what is the reason for changing the teachers pupil ratio all of a sudden from 1:25 to 1:30 ;

(d) whether the Government are aware that it will lead to a fall in the standards of education ; and

(e) whether the Government propose to restore the ratio to the previous 1:25 and if not, the reasons therefor ?

The Minister for Education (Sri P. V. Narsimha Rao) :—(a) No, Sir.

(b) Does not arise.

(c) The change was made with a view to effect economy in Government expenditure and also as a measure of sufficiency in order to see that the teachers are fully employed.

(d) No, Sir.

(e) The matter is under consideration.

శ్రీ ఎ. మాధవరావు :— మన పాలసీలు దిన దినం ఛేంజి అవుతూవుంటే ఎట్లా ? ఇంత మందికి ఉద్యోగాలు పోతున్నాయికదా. వీటిని 69 నుంచి తీసేస్తున్నారు. మన పాలసీలో ఫ్లక్చుయేషన్సు వుండవలసిందేనా లేక స్థిరంగా వుంచుతామా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఇప్పుడే నేను నో అని మనవి చేశాను. 14 వేల మంది టీచర్సుకు ఉద్యోగాలు పోయాయా అంటే లేదని చెబితే కూడా పోయాయికదా అంటే నేనేమి చెప్పను ?

I would like to remind the hon. Members that the position as it stood in 1956 is as follows :

There shall be at least one teacher for every 40 pupils in average attendance provided that when the number of pupils in average attendance in any one standard or section of standard exceeds 40, it shall be divided into two sections if the District Educational Officer so directs having regard to the existence of sufficient accomodation, equipment and of qualified staff.

The position as it obtained at the end of 1957 or in the beginning of 1958 is as follows :

The roll strenth expected for each school is deemed to have been raised from 35 to 40. When the roll strength exceeds 40 or multiples of 40, an extra additional teacher is permitted for the additional roll of 20. The average attendance of public or private schools should not be lower than the attendance prescribed for aided schools. This shows that the criterion of average attendance was dropped for the first time. It was there until 1959 ; only thereafter it was changed to total enrolment in the light of the need to step up enrolment under the Compulsory Primary Education Act. We went on enrolling pupils, but found to our dismay that the average attendence every day had no relation to the total enrolment. The Education Commission has said that ; the Educationists have said that: the D. E. Os. have said that : hon. members have said it so many times that there is terrific wastage and stagnation in education. If 100 pupils are enrolled in Class I, at the end of Class V even 20 have not remained in the school. This is because attendance is not being insisted upon and wastage is not being properly tackled. Therefore, Government had at some stage to think of some ways and means of giving more importance to average attendance. As a result, we have now shifted the importance. Instead of 40 enrolment, we say 30 attendance. In 90% of the cases where the attendance is well-maintained, this makes no difference, but in cases where there is carelessness on the part of teachers or the parents to send the children to school there is a great disparity.

There is an incentive to improve average attendance. This emphasis has been shifted and we have reverted to the 1957–58 formula. As a result no teacher has been retrenched. This has been very clearly stated. We have given instructions to the effect that no human hardship should be caused.

Either educationally or administratively, there is nothing wrong that has been done by the Government now.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—1, 30 నుంచి 1, 25కు మార్చాలని రెండు మూడు సంవత్సరాలుగా ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేస్తున్నారు. క్రొత్తగా పాసైన వారు కొన్ని వేలమంది ఉన్నారు. ఎంతకాలం దీనిని ఆలోచిస్తారు ? తొందరగా పూర్తి చేస్తారా ?

Sri P. V. Narasimha Rao :—I have to add just one more thing. All single-teacher schools are exempt from this rule. సింగల్ టీచరు స్కూలులో ఐదుగురున్నా 10 మంది ఉన్నా ఒక ఉపాధ్యాయుడు ఉండక తప్పదు. 40 స్టూడెంట్స్ అని కాని 30 ఏవరేజ్ అని కాని లేదు. ఇటీవల మరొక ఇన్‌స్ట్రక్షన్ కూడా ఇచ్చాము.

In the adjustment of this attendance and teachers we shall not allow any two-teacher schools to be coverted into single-teacher schools. This should be appreciated. That means, the two-teacher schools are also exempt from this rule because we cannot reduce the two-teacher schools and increase the single-teacher schools The policy, as far as possible, is to see that single-teacher schools are upgraded to two-teacher schools.

(Interruptions)

Let them hear me first. I am prepared to answer any questions. I am on very firm ground both on educational and administrative grounds. తెలుగులో ఇదివరకు చెప్పిందే తర్జుమా చేసి చెబుతాను. నేను చెప్పిన సగటు హాజరు సూత్రం ఏకోపాధ్యాయ పాఠశాలలకు వర్తించదు. అంతేకాకుండా ఇద్దరు ఉపాధ్యాయులు ప్రస్తుతం ఉన్న పాఠశాలలకు ఏ విధంగాను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చడానికి దీనిని వర్తింప చేయకూడదు. అనగా దీని వర్తన ముగ్గురు టీచర్లు, అంతకు పైబడిన పాఠశాలలకే వర్తిస్తుంది ఇవి అన్ని అప్లయ్ చేసిన తరువాత ఏ ఉపాధ్యాయుని తీసివేయడం కాని తొలగించడం కాని జరుగలేదు. అండర్ కన్సిడరేషన్ అంటే టీచర్ల యూనియన్ దీనిని మార్చాలని చెప్పారు. టీచర్లకు ఎక్కువ ఉద్యోగాలు ఇవ్వాలనే కారణం చేతనే చెప్పినట్లు నాకు స్ఫురిస్తున్నది. విద్యా విధానాలకి సంబంధించినంత వరకు ఉపాధ్యాయుని కేంద్ర బిందువుగా తీసుకోడానికి నేను సిద్ధంగా లేను. విద్యా విధానానికి విద్యార్థిని కేంద్ర బిందువుగా తీసుకోవలసి ఉంటుంది.

శ్రీ సి. వి. కె. రావు :— కేంద్ర బిందువు అంటే ఎక్స్‌ప్లెయిన్ చేయండి.

శ్రీ పి. వి. నరసింహారావు :— కేంద్ర బిందువు అంటే Centre of gravity. (Laughter). It should be a student-oriented policy; not a teacher oriented policy. మనం పిల్లలకు చదువు చెప్పడానికి ఉపాధ్యాయులను చేస్తున్నాము. ఉపాధ్యాయులకు ఉద్యోగాలు ఇవ్వడానికి పిల్లలను తీసుకు రావడం లేదు. నేను ఈనాడు ఉపాధ్యాయ సంఘాలవారితో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాను. ఎవరితోనైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నాను. ఏవరేజ్ అటెండెన్సు ప్రాతిపదిక అన్ని విధాలా శ్రేయస్కరమని నా అభిప్రాయం. మార్చుకోనేట్లా నచ్చచెప్పగలిగితే ఆలోచించడానికి సిద్ధంగా ఉన్నాను. ఓపెన్ మైండు ఉన్నది, క్లోజ్డ్ మైండు కాలేదు. అదే అర్థం అండర్ కన్సిడరేషన్ అనడానికి.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం):— టీచరు ప్రైవేట్లు చెప్పడం ఎక్కువై పోతోంది. ప్రతి స్కూలులోను ప్రైవేటు చదివే పిల్లవాడే తనే పాస్ అవుతున్నాడు. ఏమీ ఆధారం లేని పిల్లలు బాధపడుతున్నారు. మంత్రిగారు దీనిపై చర్య తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను. తెలుగు తెలిసిన మంత్రిగారు కూడా ఇంగ్లీషులోనే మాట్లాడుతున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :— మంత్రిగారు ఇంగ్లీషు మాట్లాడడానికి ఉపాధ్యాయులు ప్రయివేట్లు చెప్పడానికి ఈ ప్రశ్నకు ఏమీ సంబంధం లేదు.

శ్రీ కె. గోవిందరావు :— ప్రైమరీ స్టేజి గురించి చెప్పారు. సెకండరీ స్టేజిలో బాగా ఎక్కువ సంఖ్యలో విద్యార్థులున్నచోట ఒక క్లాసుకు 60 మంది పిల్లలుంటున్నారు. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వస్తే విద్యాస్థాయి పెంచడానికి తోడ్పడుతుందనే భావిస్తున్నారా?

Sri P. V. Narasimha Rao:— There should be a teacher for every class. సెకండరీ విద్యా స్టేజిలో ఇది వర్తించదనే వర్తించదు.

Sri K. Govinda Rao:— For how many students?

Sri P. V. Narasimha Rao: — Additional sections and increase in strength are permitted when it exceeds 55 for the first 110 and for every second 110.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :— సింగిల్ టీచర్ స్కూల్సు గురించి చెప్పారు. అక్కడ అన్ని తరగతుల విద్యార్థులు ఉంటారు. ఒకే టీచరు అందరికి చెప్పాలంటే ఎట్లా చెప్పగలడు?

శ్రీ పి. వి. నరసింహారావు :— గౌరవ సభ్యులకు నేను ఒకటి మనవిచేయదలచాను. ఏకోపాధ్యాయ పాఠశాలలు మన దేశంలోనే కాక మనకంటే చాలా అభివృద్ధి కాంచిన అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండు వంటి దేశాలలో ఇప్పటికీ నడుస్తున్నాయి. ఒక్క అడుగు ముందుకువేసి మనవి చేయదలచింది ఏమిటంటే ఉపాధ్యాయులను పెద్ద సంఖ్యలో నియమించడానికి డబ్బు వగైరా ఉన్నప్పటికి వారు ఏకోపాధ్యాయ పాఠశాలలను నడిపించుకుంటున్నారు. అందువల్ల ఏకోపాధ్యాయ పాఠశాలలను యాజ్ సచ్ ఏదో పేదవాళ్ళం కాబట్టి పెట్టుకున్నామని కాని ఆధునిక దేశాలలో లేదని కాని మనం విధిలేక పెట్టుకున్నామని కాని కాదు. ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు చదువు చెప్పగలడా అన్నప్పుడు మొత్తం సంఖ్యపై ఆధారపడిఉంటుంది. మనంగరం ఏకోపాధ్యాయ పాఠశాలలో చదువుకున్నవారమే. ఈశ్వరీబాయిగారు సికిందరాబాదులో చదివారు కాబట్టి వారికి తెలియకపోవచ్చును. మనమందరము ఏకోపాధ్యాయ పాఠశాలల్లో చదువుకున్నవారమే. పాఠశాలకు 20, 30 మంది కంటె లేరు.

Mr. Deputy Speaker :—Make your answer brief.

Sri P. V. Narasimha Rao :—I have to explain the theory and policy. What can I do? ఇండివిడ్యువల్‌గా అటెండ్ అవడానికి వీలయేది. ఒక పాఠం పూర్తిచేస్తే రేపు క్రొత్త పాఠం చెప్పేవారు. ప్రక్కవాడు పూర్తి చేయకపోతే ఆ పాఠంలోనే ఉంచేవారు. సంవత్సరం పొడుగునా ఇంత చదువు చెబుతాము. మీకు అబ్బినా అబ్బకపోయినా మాకు పూచీలేదనే మాట లేదు.

ఒక పుస్తకం ఆరు నెలల్లో పూర్తిచేస్తే రెండవ పుస్తకం ప్రారంభించేవారు. ఏకోపాధ్యాయ పాఠశాల పద్ధతి చెడ్డది అని ఎవరూ అనలేదు. ఈనాడు సంఖ్య పెరిగిపోతోంది కనుక ఒక ఉపాధ్యాయుడు పూర్వం చెప్పినట్లు లేదు అనే ఉద్దేశంతో మన రాష్ట్రంలోని 12 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలను తగ్గించడానికి నాలుగవ ప్రణాళికలో పూనుకొంటున్నాము.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :— అధ్యక్షా మంత్రిగారు శలవిస్తూ విద్యార్థుల యావరేజి మీద దృష్టి పెట్టుకొని పాలసీ నిర్ణయిస్తే మంచిదే అన్నారు. మనం ఈనాడు విద్యార్థుల సంఖ్య పెంచవలసిన ఆవసరం ఉన్నప్పుడు నిర్బంధ విద్యా విధానం ప్రవేశ పెట్టాలనుకున్నప్పుడు, లిటరసీ పెంచాలని ఆలోచించిన సందర్భంలో యావరేజి అటెండెన్సు ప్రతిబంధకం కాదా? దీనితోపాటు విద్యార్థుల సంఖ్య పెంచడానికి పూర్తి ప్రతిబంధకం కాదా? మంత్రిగారు ఏమి శలవిస్తారు?

శ్రీ పి. వి. నరసింహారావు:— నేను యిదివరకు చెప్పింది ఒక సందర్భంలో వాజరీ ఎంత ఉందనే ఆలోచన లేకుండా గబగబా మనం ఎంతో మందిని ఎన్రోల్ చేస్తూవచ్చాం. తరువాత వెనక్కు తిరిగి చూస్తే ఎన్రోల్ చేసినవారిలో నాలుగో వంతు అయిదోవంతు కూడా ఏవరేజిగా రావడం లేదు. దానివల్ల వేస్టేజి ఉంది. స్టేగ్నేషన్ ఉంది. wastage of resources and wastage of the time of the children who have been enrolled. ఇవి రెండూ జరుగుతున్నాయి. కాబట్టి ఒక సమయంలో మనం యావరేజి అటెండెన్సుకు ఎక్కువ ప్రాముఖ్యం యివ్వవలసి ఉంటుంది అనే నిర్ణయానికి రావడం జరిగింది. యావరేజి అటెండెన్స సరిగా చూసుకున్న తరువాత మళ్ళీ బేసిసును షిఫ్ట చేసుకోవచ్చును. This is only a pragmatic exercise. అంతకంటె ఏమీలేదు. There is nothing final in this or that. యావరేజి అటెండెన్సుపైన ఎక్కువ ప్రాముఖ్యం యివ్వవలసిన తరుణం వచ్చిందనే నిర్ణయానికి ప్రభుత్వం అనేక కారణాల వల్ల వచ్చింది. Grounds are very valid, Sir. ఈ పరిస్థితిలో అది తప్ప వేరే మార్గం లేదు. కోట్లు ఎన్రోల్ చేస్తున్నాం. పాఠశాలల్లో పిల్లలు ఉండడం లేదు. యావరేజి అటెండెన్సు ఖచ్చితంగా చూపించాల్సినది, దానిపైన ఉపాధ్యాయులను యిస్తామనే పద్ధతి పొరపాటైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు) :— అధ్యక్షా, మంత్రిగారు శలవిస్తూ విద్యార్థులను కేంద్రబిందువుగా తీసుకోవాలని అన్నారు. అది హర్షనీయమైనదే ఈ సందర్భంలో ఏకోపాధ్యాయ పాఠశాలలో యిద్దరు పనిచేసే పాఠశాలలో ఈ రూలు వర్తిస్తుందనడం సమంజసమే. ఆ పైన ఉన్న హెచ్చు క్లాసులు నడుస్తున్న ఉపాధ్యాయుల విషయంలో ప్రతి క్లాసులో 30-40 మంది ఉన్నప్పుడు ప్రతి విద్యార్థికి స్పెషల్ అటెన్షన్ పే చేయడానికి ఉపాధ్యాయులకు అవకాశంలేని కారణంగా స్టాండర్డు తగ్గుతుంది. దాని ఫలితం సెకెండరీ ఎడ్యుకేషనులో ప్రతిబింబిస్తుంది. కాబట్టి దానిని నివారించడానికి ఏ నూతన మార్గాలను అన్వేషిస్తారు?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఈ ప్రశ్న ! 1 నుంచి 40 ఎన్రోల్మెంటు నుంచి 1 నుంచి 30 వారరుకు ఎందుకు మార్చారు అన్నట్లుగా అర్థం చేసుకుంటు

న్నాను. ఈ మార్పువల్ల ఏ విధమైన నష్టంరాలేదు సరికదా మనం హోజరును పెంచడానికి ఇంప్రూవ్ చేయడానికి అవకాశాలు ఏర్పడ్డాయని మనవిచేశాను. తక్కిన విషయాలు భాస్కరరావుగారు 55–110 ఉన్న సంఖ్య మార్చడానికి ఏలుంటుందా అని అడుగుతున్నారు. దానిని గురించి వేరే ఆలోచించవలసి ఉంటుంది గాని ఈ ప్రశ్నకు దానికి సన్నిహిత సంబంధం లేదు.

శ్రీ ఆర్. మహానంద :— మంత్రిగారు చెప్పడంలో రిట్రెంచిమెంటు ఏమీ లేదని అన్నారు. జి. ఓ. ఎం. ఎస్. 1158 డేటెడ్ 29-5-68లో రిట్రెంచి చేశారు. వారిని రియిన్‌స్టేటు చేయడానికి జి. ఓ. ఎం. ఎస్. 5802 ప్రకారం రిట్రెంచి చేసినటువంటి వారినుంచే తీసుకోవాలన్నారు. మళ్లా లేటెస్టుగాయిచ్చిన జి ఓ. 3056/1508 ఎడ్యుకేషన్ డేటెడ్ 27-7-68లో 1 : 30 డూ నాట్ యిన్సిస్ట్ అంటిల్ ఫైనల్ ఆర్డర్స్ ఆర్ గివన్ అన్నారు. దానిలో రిట్రెంచి చేశారు. సమితులు గందరగోళంచేసి టీచర్సు అసోసియేషన్సు గోలచేసిన తరువాత రివైజు చేస్తూ 1-5-67న ఉన్న పోస్టులను తీసుకోవలసిందన్నారు. ఇదంతా కాంట్రరీగా ఉంది. ప్రక్కన ఉన్న మదరాసు స్టేటులో 1:25 ఉంది. అది గమనించారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— అందులో ఏమీ కాంట్రా లేదు. ఒక బేసిస్ మార్చినప్పుడు అడ్జస్టుమెంటు అవసరం. ఏమయినా అదనంగా ఉన్నారా, ఉంటే తీసేయండి అన్నాము. తరువాత అదనంగా లేరని చెప్పినప్పుడు అడ్జస్టు చేసుకోమని చెప్పి అడ్జస్టుమెంటు అయిన తరువాత ఎవరినీ తీసివేయడం జరగలేదని తేలుతున్నది. అంతేకాని ఏదో గజిబిజి పుట్టించాలని చేసినది కాదు. ఆలోచించి బేసిస్ మార్చడం జరిగింది. మార్చడంలో కొన్ని అడ్జస్టుమెంట్సు వచ్చినాయి. బహుశా ఒకే మానేజిమెంటులో ఉన్న క్లాసులు గాని స్కూల్సులో కాని కొన్ని అడ్జస్టుమెంట్సు రావచ్చు. అవి చేసుకొనడానికి టైము పట్టింది. ఫైనలు పిక్చరు రావడానికి సమయంవచ్చింది. ఇదీ పరిస్థితి. The D. P. I. has reported that almost every teach r would have been adjusted and absorbed.

శ్రీ ఎ. మాధవరావు :— 14 వేల మంది రిట్రెంచి కాలేదన్నారు. మొత్తం స్టేటులో అంతమంది కాలేదంటారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— 14 వేలమంది పోయినారా అని అడిగితే నో అన్నాను.

Mr. Deputy Speaker :— Next question.

Sri P. Subbiah :— So many questions are there. Half an hour discussion has to be allowed on this question, Sir.

Mr. Deputy Speaker :— Please send notice.

Sri P. Subbiah :— Today is non-official day, Sir. Question hour can be extended.

Mr. Deputy Speaker :— I have called the next question.

GRANTS TO MISSIONARY SCHOOLS

190 —

* 674 (6155) Q.—Sri Badrivishal Pitti (Maharajgunj) :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether any grants have been sanctioned during 1966-67 and 1967-68 to missionary schools ;

(b) in case they are not being sanctioned at present, whether they have not been sanctioned previouly ;

(c) if so, the year from which they have been stopped and the reasons therefor ;

(d) whether a list of the missionary schools to which grants have been sanctioned during 1966-67 and 1967-68 will be supplied ;

(e) whether the Government are aware of the fact that the said schools are collecting enormous fees ; and

(f) if so, the details of the fees being collected by such schools in the capital city ?

Sri P. V. Narasimha Rao :—(a) Yes Sir, grants have been sanctioned to some of the missionary schools during 1966-67 and 1967-68;

(b) and (c) Schools which have opted to remain outside the grant-in aid scheme are not getting any grant from Government from the year 1963-64.

(d) A list is placed on the Table of the House.

(e) The Schools which have remained outside the grant-in-aid scheme are reported to be collecting tuition fee and other fees not in accordance with the approved rates of fees.

(f) A statement containing the information is laid on the Table of the House.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

(VIDE ANSWER TO PART (d) OF L.A Q. NO. 6155 (STARRED) [*190]

*List of Missionary Schools which were Sanctioned Grant-in-aid during 1966–67 and 1967–68.*

1966–67.

(A) SECONDARY SCHOOLS :

1. St Marks Boys' Town, Jahanuma.
2. St. Peters High School.
3. St. Thomas (S P G) High School for Boys', Secunderabad.
4. Wesley Girls' High School, Secunderabad.
5. St. Philomena Girls' High School, Secunderabad.
6. St. Joseph Middle School, Secunderabad.
7. St. John's Middle School, Secunderabad.
8. Seventh Day Adventist High School, Secunderabad.
9. St. Thomas (S P G) Upper Primary School for Girls', Secunderabad.
10. M. B. Mission School, Hyderabad.

(B) ELEMENTARY SCHOOLS :

1. St. Thomss (SPG) Primary School Ammuguda.
2. St. Thomas (SPG) Primary School. Bolaram.
3. St. Thomas (SPG) Primary School, Trimulghery.

(C) SPECIAL SCHOOLS :

1. St. Prancis B. T. S. Secunderabad.

6-7-68

(A) SECONDARY SCHOOLS :

1. St. Marks Boys Town, Jahanuma.
2. St. Peters High School, Hyderabad.
3. St. Thomas (SPG) High School, for Boys', Secunderabad.
4. Wesley Girls' High School, Secunderabad.
5. St. Philomena Girls' High School, Secunderabad.

(B) ELEMENTARY SCHOOLS :

1. St. Thomas (SPG) Girls High School, Secunderabad.
2. St. Thomas (SPG) Girls' Primary School, Ammuguda.
3. St. Thomas (SPG) Girls' Primary School, Bolaram.
4. St. Thomas (SPG) Girls' Primary School, Trimulghery.

) SPECIAL SCHOOLS :

1. St. Francis B. T. S. Secunderabad.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

Vide Answer to Part (f) of L.A.Q. No. 6155 (Starred) [*190]

MONTHLY RATES OF COLLECTION OF TUITION FEE IN CITY MISSION HIGH SCHOOLS DURING 1968-1969.

| Name of the Institution. | K. G. | Primary. | Middle. | High. |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| | Rs. P. | Rs. P. | Rs. P. | Rs. P. |
| 1. Francis Girls' High School, Secunderabad. | — | 8-00 | 10-00 | 12-00 |
| 2. All Saints Higher Secondary School, Hyd. | — | 8-00 | 10-00 | 12-00 |
| 3. St. Ann's High School. Secunderabad. | — | 9-00 | 11-00 | 13-00 |
| 4. St. Joseph Middle School, Secunderabad. | 8-00 | 9-00 (I-IV) | 11-00 (V-VII) | — |
| 5. St. Ann's High School. Bolaram, Sec'bad. | — | 8-00 (1 to 4 class) | 10-00 (V class to VII) | 12-00 (VIII-IX) |
| 6. Rosary convent Higher Secondary School, Hyderabad. | — | 8-00 | 10-00 | 12-00 |
| 7. Little Flower Higher Secondary School, Hyderabad. | — | 8-00 | 10-00 | 12-00 |
| 8. St. George Grammar School, Hyderabad. (a) Boys | — | 5-00 | 6-00 | 7-00 |
| (b) Girls. | 20-00 | 5-00 | 5-00 | 6-00 |
| 9. St. Patrick High School, Secunderabad. | — | 8-00 | 10-00 | 12-00 |

| | (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|---|
| | | | Rs. P. | Rs. P. | Rs. P. |
| 10. | St. Mary's Hr. Secondary School, Sec'bad. | — | 8-00 | 10-00 | 12-00 |
| 11. | Stanley Girls Higher Secondary School, Hyderabad. | — | 6-00 | 7-00 | 9-00 |
| 12. | Wesley Boys High School, Secunderabad. | — | 8-00 | 10-00 (VI-VII) | 12-00 (VIII-XII) |
| 13. | Holy Mary High School, Hyderabad-4. | — | 8-00 | 10-00 (VI-VII) | 12-00 (VIII-XII) |
| 14. | Methodist Boys' Multipurpose Higher Secondary School, Hyderabad. | — | 9-00 | 9-00 | 10-00 |
| 15. | St. Anthony's High School, Secunderabad. | — | 8-00 | 10-00 | 12-00 |

(Statement)

STATEMENT SHOWING THE COLLECTION OF ADMISSION & SPECIAL FEE AND TERM FEE IN RESPECT OF CITY MISSION HIGH SCHOOLS WHICH HAVE OPTED TO REMAIN OUTSIDE THE GRANT-IN-AID SCHEME.

| | Name of the Institution | Admission Fee | | | Special Fee | | | Term Fee | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | P. | M, | H. | P. | M. | H. | P. | M. | H. |
| (1) | (2) | (3) | | | (4) | | | (5) | | |
| | | Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. |
| 1. | St. Francis School for Girls Secunderabad | 0-50 | 0-50 | 0-50 | 20/- | 20/- | 20/- | — | — | — |
| 2, | All Saints Higher Secondary School, Hyderabad | — | — | — | 10/- | 15/- | 20/- | — | — | — |
| 3. | St. Ann's, Higher Secondary School, Sec'bad. | 10/- (KG to UKG) | 10/- | 10/- | 5/- | 10/- | 15/- | — | — | — |
| 4. | Joseph Middle School, Secunderabad | 10/- | 10/- | 10/- | 5/- | 5/- | — | — | — | — |
| 5. | St. Ann's High Schools Bolarum | 5/- | 5/- | 5/- | 5/- | 10/- | 15/- | — | — | — |
| | Rosary Convent Higher Secondary School, Hyderabad | 0-50 | 0-50 | 0-50 | 20/- | 20/- | 20/- | — | — | — |
| 7. | Little Flower Higher Secondary School, Hyderabad | — | — | — | — | — | — | 20/- | 20/- | — |
| 8. | St. Porges Grammar School, Hyderabad. | 20/- | 20/- | 20/- | 7-50 | 7-50 | 47-50 | — | — | — |
| | | | | | @ 1/- for all cases | | | | | |

| (1) | (2) | |
|---|---|---|
| | | Rs. |
| 9. | St. Patricks High School, Secunderabad | — |
| 10. | St. Mary's Higher Secondary School, Secunderabad | 5/- |
| 11. | Stancly Girls High School, Hyderabad | 6/- |
| 12. | Wesley Boys Multipurpose High School, Secunderbad. | 1/- |
| 13, | Methodist Boys High School, Hyderabad | — |
| 14. | Holy Mary High School, Hyderabad | — |
| 15. | St. Anthonys' High School, Secunderabad | 0-50 |

P = Primary

M = Middle

H = High

| (3) | | (4) | | | (5) | | |
|---|---|---|---|---|---|---|---|
| Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. | Rs. |
| — | — | — | — | — | 20/- | 20/- | 20/- |
| 5/- | 5/- | — | — | — | 10/- | 15/- | 20/- |
| 7/- | 9/- | 7/- | 7/- | 7/- | 14/- | 15/- | 16/- |
| (Estt. Fee @ 2/- for classes I-XII) | | | | | | | |
| 1/- | 1/- | — | — | — | 13/- | 18/- | 18/- |
| (Electives @ 3 and 2 for 10 to 12 classes) | | | | | | | |
| — | — | — | — | — | 15/- | 15/- | 15/- |
| — | — | 10/- | 14/- | 25/- | 15/- | 15/- | 20/- |
| 0-50 | 0-50 | — | — | — | 10/- | 15/- | 20/- |

श्री बदरी विशाल पित्ती :—कोठारी कमीशन नें यह सिफारिश की है कि देश मे सब स्कूल्स एक ही प्रकार के होनें चाहिये। इस के लिये सरकार क्या कारवाबी कर रही है।

శ్రీ పి. వి. నరసింహారావు :—కొఠారీ కమిషను వారు చెప్పిన దానిని గమనించడం జరిగింది. అందుకనే యిప్పుడు గ్రాంట్ ఇన్ ఎయిడ్ బయట ఉండే స్కూల్సు గురించి ఏమి అధికారాలు ఉంటాయనేది యింతవరకు దాని నిర్వచనం జరగలేదు. వారు ఏమయినా చెప్పినదానికంటె ఎక్కువ ఫీజు కలెక్టు చేస్తే వారిని ఎలా మనం మందలించడం అనేదాని గురించి ప్రత్యేకం ఏమీ లేదు. దాని కొరకు కొన్ని అధికారాలు తీసుకుంటూ విద్యాచట్టం తీసుకు రావలసి ఉంది. అది తయారవుతున్నది. అనతి కాలంలోనే ఆ చట్టం ప్రవేశ పెడతాము.

శ్రీ కోన ప్రభాకరరావు :—టేబిలు మీద ఫోటోగ్రాఫ్ పెట్టలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీ బల్ల మీద లేకపోవచ్చును. కాని పెట్టబడినది.

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) :—అధ్యక్షా, బద్రీవిశాల్ పిత్తీ గారు అడిగిన దానిలో తెలంగాణా వివరాలు మాత్రమే యిచ్చారు. ఆంధ్రలో ఏమీ ఎయిడ్ చేయడం లేదా?

Sri P. V. Narasimha Rao.—The information appears to be confined to the City. I can get the information regrarding the whole State also

Sri V. Palavelli.—When can you furnish, Sir?

Sri P. V. Narasimha Rao.—I will get it placed on the Table of the House.

శ్రీ సి. వి. కె. రావు :—కాకినాడ మెక్‌లాన్ హైస్కూలు గురించి మీకు ఉత్తరం వ్రాశాము. దాని మీద చర్య తీసుకొని ఆర్డర్‌లో పెడతారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—దీనిపై సి. వి. కె. రావుగారి ప్రశ్న వుంది. అది ఇవాళో రేపో వస్తుంది. అప్పుడు సమాధానం చెబుతాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :—చాలా మిషనరి స్కూల్స్‌లో ఇంగ్లీషు మీడియంగా వుంది. అన్ని స్కూల్స్‌లో త్రిలాంగ్వేజ్ ఫార్ములా ప్రకారం తెలుగు రీజినల్ లాంగ్వేజ్‌గా కంపల్సరిగా పెట్టి తెలుగులో చెప్పే ఏర్పాటు చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—రీజినల్ లాంగ్వేజ్ తప్పకుండా వుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :—సెలబస్ వుంది. పాట్రన్ వుంది. వారు ఏ విధంగానైనా పెట్టుకోవచ్చు. మీడియం ఇంగ్లీషు, వేరే లాంగ్వేజి సెకండ్ లాంగ్వేజ్ పెట్టుకోవచ్చు.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యసెట్టి (సింగనమాల) :—గ్రాంట్స్ ఏ స్కూల్స్‌కు ఎంతెంత ఇచ్చారు? గ్రాంట్స్ ఇచ్చిన స్కూల్స్‌లో మన ప్రాధాన్యత ఎంత?

శ్రీ పి. వి. నరసింహారావు :—గ్రాంట్స్ గురించి లిస్టు ఇచ్చాము. ప్రాధాన్యత అంటే నాకు అర్థం కాలేదు కాని మనకు పవర్స్ ఏమైనా వున్నాయా లేదా అనేది వారి ప్రశ్నకు అర్థం అయితే రికగ్నిషన్ మొదలైన వాటికి సంబంధించి పవర్స్‌వున్నాయి. ఇంకా కొన్ని పవర్స్ అవసరం అనుకొంటున్నాను.

श्री बदरी विशाल पित्ती :—सूची तो आप नें देदी है। लैकिन कितनी कितनी रखम दिये हैं क्या इस की इत्तेला भी बाद मे आप दे देंगे।

श्री पी. वी. नरसिंहा राव :—अच्छी बात है। मै टेबल पर रख दूगा।

ENHANCEMENT OF TUITION FEES BY PRIVATE MANAGEMENTS

191—

* 663 (6092) Q.—Smt. J. Eshwari Bai :—Will the hon. Minister for Education be pleased to state :

the steps taken by the Government against putting an end to the evil practice of enhancing tuition fees by private managements?

Sri P. V. Narasimha Rao ,—There are two categories of private management schools (1) Schools which come within the grant-in-aid scheme and (2) Schools which are not remaining in the grant-in-aid scheme.

In respect of item (1) the total expenditure including salaries of staff minus tuition fees which is at the approved rates, is borne by the Government. As such, there may not be any institution which would have increased tuition fee as it is not beneficial to them.

respect of item (2) some of the institutions are said to have increased the tuition fee over and above the admissible rates during the last few years. The matter is engaging the attention of the Govt.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—గ్రాంట్స్ ఇవ్వని మిషన్ స్కూల్స్‌లో సెంట్ కేథరిన్ కాజీపేట గురించి వ్రాయలేదు. ఆ స్కూలుకు గ్రాంట్స్ ఇవ్వక పోవచ్చు కాని భవనాలకు 3,4 లక్షలు ఇచ్చారు. దానిమీద కంట్రోలు వున్నదా?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఎడ్‌హాక్ గ్రాంట్ ఏమి ఇస్తున్నారో అవి గ్రాంట్ ఇన్ ఎయిడ్ క్రిందకు రావు. అయితే గౌరవ సభ్యులు చెప్పింది నిజమే. వీటి మీద అదుపు ఆజ్ఞ ఎంతవుందని అడుగుతున్నారు చట్టరీత్యా రికగ్నిషన్ వరకు మనలకు అధికారాలు వున్నాయి. అవి చాలవు అని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కొన్ని స్కూల్స్‌కు గ్రాంటు ఇస్తున్నారు. కొన్నిటికి గ్రాంట్సు ఇవ్వకుండా రికగ్నిషన్ ఇస్తున్నారు. వారు ఇల్లీగల్‌గా ఎంత డబ్బు వసూలుచేసినా, ఎన్ని రిపోర్టులు ఇచ్చినా గవర్నమెంటు మాకు జోక్యం లేదంటున్నారు. ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నా మా జవాబు దారి లేదంటున్నారు. వాటిపై కంట్రోలు వుండదా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇప్పుడు చట్టరీత్యా మనం అధికారం తీసుకోక తప్పదు. ఆ చట్టం త్వరలోనే వస్తున్నది. వచ్చినప్పుడు గౌరవ సభ్యులు చర్చించవచ్చు, ఇప్పుడు రికగ్నిషన్ విత్‌డ్రా చేయడం తప్ప వేరే లేదు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—అదైనా చేయవచ్చు కదా.

శ్రీ పి. వి. నరసింహారావు :—అటువంటి పరిస్థితులు వుంటే తప్పకుండా చేయడం జరుగుతుంది. కాని దానివల్ల జరిగేది పిల్లలు బాధపడతారు, అది కూడా గమనించాలి.

శ్రీ పి. వెంకటరెడ్డి :—ప్రైవేటు మేనేజిమెంటు క్రిందవున్న స్కూల్స్‌లో ఎడ్మిషన్సుకు సంబంధించి డొనేషన్సుగా వసూలు చేస్తున్నారు. టీచర్స ఎపాయింట్ మెంటుకు రెండు వేలు, మూడు వేలు అని ఫిక్సెడ్ రేట్సు వున్నాయి. కనుక ఇంతవరకు సంబంధించి గవర్నమెంటు చేతుల్లో వుంచుకొని సెలక్షన్ బోర్డు పెట్టి జరిపించే ఆలోచన చేస్తుందా ?

శ్రీ పి. వి నరసింహారావు :—ఆ లైన్స్‌లోనే ఎడ్యుకేషన్ బిల్లు వ్రాయిస్తున్నాము. అప్పుడు గౌరవ సభ్యులు అబ్జెక్ట్ చేయకపోతే ఆ అధికారం మనకు వస్తుంది.

BOARD OF TRUSTEES TO BHEEMESWARA SWAMY TEMPLE

192—

* 57 (6204) Q.—Sri K. Ramanatham (Put by Sri M. Veeraragava Rao (Prathipadu) :—Will the hon· Minister for Endowments be pleased to state :

(a) whether the Government have appointed Board of Trustees to Bheemeswara Swamy Temple at Draksharamam in East Godavari district;

(b) if so, the names of the trustees;

(c) whether any of the member was in arrears to any temple previously and a decree was given against him;

(d) whether it is a fact that one of the members has misappropriated the funds of the marketing society;

(e) whether it is also a fact that another member is an insolvent, and

(f) if so, the reasons for appointing such persons as trustees?

The Minister for Endowments (Sri R. Ramalinga Raju) :—(a) and (b) Under section 15 (2) of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act. 1966, the Deputy Commissioner, Endowments Department, Kakinada appointed a Board of Trustees for Sri Beemesewaraswamy Temple, Draksharamam, East Godavari District with the following non-hereditary Trustees;

(1) Sri Undavalli Satyanarayanamurthy, S/o Sri Ramaiah.
(2) Sri K· V· Subba Rao, S/o Sri Venkata Sastry.
(3) Sri P. Seshagiri Rao, S/o Sri Atchuta Ramaiah.
(4) Sri M. Veeraju. M. L. A., S/o Ramachandrudu.
(5) Sri P. Suryarao, S/o Sri Janakiramayya.
(6) Sri T. Janakiramayya, S/o Sri Kotayya.
(7) Sri B. Suryanarayanamurthy, S/o Sri Veeranna.

(c) No, Sir.

(d) No information to that effect is available in the records of the Endowments Department.

(e) No, Sir.

(f) Does not arise in view of the answers to clauses (c), (d), (e). and

ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ చట్టం 1966 యొక్క 15-2 సెక్షన్ క్రింద కాకినాడ డెప్యూటీ కమీషనర్ గారు తూర్పు గోదావరి జిల్లా ద్రాక్షారామంలోని భీమేశ్వరాలయమునకు ఈ దిగువ నుదహరించిన వారిని వంశగతాను ధర్మకర్తలుగ నియమించినారు.

శ్రీ ఉండవల్లి సత్యనారాయణ

శ్రీ కె. వి. సుబ్బారావు

శ్రీ పి. శేషగిరిరావు

శ్రీ పి. సూర్యారావు

శ్రీ యం. వీర్రాజు

శ్రీ టి. జానకిరామయ్య

శ్రీ పి. సూర్యారావు

సి :— లేదండి.

డి :— ఎండోమెంటు డిపార్టుమెంటు వారి రికార్డులో మార్కెటింగు సొసైటి ధనం దుర్వినియోగం చేశారనే ఫోగట్లు లేదు.

ఇ :— లేదు.

ఎఫ్ :— సి, డి, ఇ లకు ఇచ్చిన జవాబు రీత్యా ఈ ప్రశ్న ఉత్పన్నము కాదు.

శ్రీ ఎం. వీరరాఘవరావు :— చట్టంలో కాంగ్రెసు సభ్యులనే వేయాలని వున్నదా లేక ప్రజా సేవ చేయుచు, దైవభక్తి గల వారిని వేయాలని వున్నదా? మంత్రిగారు చాలా దేవాలయాలలో వారి కిష్టమైనవారిని కమిటి సభ్యులుగా వేశారు. స్థానికంగా వున్నవారికి స్థానం లేకుండా చేశారు. కష్టపడి పనిచేసే వారికి స్థానం లేకుండా చేశారు. కారణం ఏమిటి?

శ్రీ ఆర్. రామలింగరాజు :— ట్రస్ట్రీలను ఎప్పాయింట్ చేసే విషయంలో పార్టి ప్రమేయం లేదు. వున్నంతలో, అప్లికేషన్సు వచ్చినంతలో ఎవరు దానికి తగుదురు అనే విషయాన్ని పరిశీలించి ఎప్పాయింట్ చేయడం జరుగుతుంది కాని అక్కడ పార్టి ప్రమేయం లేదు. ఇటువంటి టెంపుల్స్ విషయంలో ప్రభుత్వానికి కాని, కాంగ్రెసుకు కాని సంబంధం లేదు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— దేవాలయాలకు వేసిన ట్రస్టీలలో ఎంత మంది షెడ్యూల్ కాస్ట్‌వారు ఉన్నారు?

శ్రీ ఆర్. రామలింగరాజు :— షెడ్యూల్ కాస్ట్‌వారిని తప్పనిసరిగా వేయాలని ప్రభుత్వం ఉత్తర్వు వేసింది.

శ్రీ జె. ఈశ్వరీబాయి :— వేశారా?

శ్రీ ఆర్. రామలింగరాజు :— ప్రత్యేక ప్రశ్న వేస్తే సమాధానం తెప్పిస్తాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— ఆడవారిని వేశారా?

శ్రీ ఆర్. రామలింగరాజు :— ఆడవారిని కూడా అక్కడక్కడ వేస్తున్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—దీనికి ప్రత్యేక ప్రశ్న అక్కరలేదు. జవాబు మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఆర్. రామలింగరాజు :—ప్రతి దేవాలయానికి హరిజనుడు వుండాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. అయితే అప్లికేషన్స్ వచ్చిన చోట తప్పకుండా కన్సిడర్ చేస్తున్నారు. అప్లికేషన్స్ లేనిచోట లేకపోవచ్చు. ప్రత్యేక ప్రశ్న వేస్తే ఎక్కడెక్కడ హరిజనులు వున్నారో పూర్తి వివరాలు తెప్పిస్తాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఆడవారిని వేశారన్నారు. వారిలో హరిజనులు వున్నారా?

శ్రీ ఆర్. రామలింగరాజు :—అప్లికేషన్స్ వుంటే ఉండవచ్చు.

శ్రీ జి. సి వెంకన్న :—ట్రస్టీలుగా వేసేటప్పుడు పార్టీ ప్రమేయం లేకుండా ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి గలవారిని వేసే పద్ధతి కొనసాగిస్తారా?

శ్రీ ఆర్. రామలింగరాజు :—పార్టీలకు, రాజకీయాలకు దీనిలో స్థానం లేదు. వచ్చిన అప్లికేషన్స్‌లో దేవాలయాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకున్న వారిని మాత్రమే పరిశీలించబడతాయి.

## SERVICING OF TRACTORS

193—

* 865 (7301) Q —Sarvasri A. Madhava Rao and C. V. K. Rao:- Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government propose to organise though the Agro-Industries Corporation in all District Headquarters Centres for servising of tractors and also provide on hire to ryots agricultural tractors, bulldozers, drilling rigs, oil engines, pumpsets and sprayers etc. which are in great demand as the Agriculturists are unable to purchase such things;

(b) if so, when ; and

(c) if not, the reasons therefor ?

Sri P. Thimma Reddy :—(a) and (b) The Drilling Rigs acquired by the Corporation and borrowed from other institutions like Geological Surey of India, UNICEF etc., are already deployed in various Districts. A scheme to provide on hire to ryots, Agricultural Tractors, bulldozers etc., is also being worked out by the Corporation so as to enable the cultivators utilisation of modern Agricultural machinery. eventhough they may not be in a position to afford the purchase of such item . Similarly, the purchase and distribution of oil engines, pumpsets, sprayers etc., is also proposed to be takenup by the Corporation through hire purchase system. The Corporation has already called for offers for the supply of pumpsets from the manufacturers and as soon as the same is finalised, the work of distribution will start.

(c) Does not arise.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, యిప్పుడు tractors మొదలైన వాటిని ప్రతి district headquarters లోను రైతులకు facilities ను కలుగ చేయడానికి పెడుతున్నారా అని అడుగుతున్నాము. దానిగురించి తమరు ఏమి

సమాధానం చెబుతున్నారు? District Headquarters లో పెడుతున్నారా లేదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అవి పెట్టడానికి 2, 3 మాసాలలోపల ప్రారంభం చేయబోతున్నామండి.

శ్రీ సి. వి. కె. రావు :— ఇంతకీ ఆ orders అవ్వి,— వాటిని తెప్పించడానికి implements మొదలైనవి, తెప్పించడానికి orders వేశామని చెప్పారు. ఆ orders ఎప్పుడిచ్చారండి?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఆ orders పోవడం కూడా జరిగిపోయిందండి.

శ్రీ సి, వి. కె. రావు :— ఎప్పుడు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— బహుశః అవి వెళ్లి 2, 3 నెలలైంది. అనేకమైనవి వున్నాయి కదా! ఒకటే part వి కాదు. వీటకన్నిటిలో కొన్నిటికి orders యివ్వడం జరిగింది. బహుశ వచ్చే 2, 3 మాసాల్లో వస్తాయని అనుకుంటున్నాను.

### SEA ISLAND COTTON

194—

*655 (5930) Q.—Sri P. O. Satyanarayana Raju :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the area covered by Sea Island Cotton during the year 1967-68 ;

(b) the maximum yield achieved per acre during the year 1967-68 ;

(c) whether any incentive was introduced by our Government to popularise the crop ; and

(d) if so, the kind of incentives introduced ?

Sri P. Thimma Reddy :—(a) 600 acres. (b) 1414 K.Gs. of Kapas. (c) Yes, Sir,

(d) (i) 25% subsidy on plant protection chemicals subject to a maximum of Rs. 50/ per acre.

(ii) 50% sub.idv on hand operated sprayers subject to a maxi.num of Rs 100/ each.

(iii) subsidy at Rs. 40 per acre for fertilisers.

(ఎ) 6 వందల ఎకరాలండి. (బి) 14 వందల 14 కె.జీ. ల కపాస్ (Kapas) (సి) అవునండి. (డి) ఒకటి, 25 per cent subsid: Plant protection Chemicals కు గాను యివ్వడం జరుగుతోంది. Maximum 50 రూపాయల వరకు, రెండవది 50 per cent sub·idy, sprayers, dusters కొరకు నూరు రూపాయలవరకు యివ్వడం జరుగుతోంది. ఇంక మూడవది 40 రూపాయలు fertilizer కు గాను, సహాయం చేయడం జరుగుతూంది.

Sri P. O. Satyanarayana Raju :—Which is the place where maximum yield was recorded, Sir?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఇప్పుడు యిది జరుగుతూవుండేది ఒక ఎమ్మిగనూరులోనేనండి. అసలు యిది యింకెక్కడా లేదు. ఈ సంవత్సరం మటుకు అనంతపూర్ లో ప్రవేశపెట్టబడింది.

### AGRICULTURAL PRODUCTIVITY COUNCIL

195—

*726 (6448) Q.—Sri T. C. Rajan.—Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether there is any Agricultural Productivity Council in our State;

(b) if so, what are the functions of the Council; and

(c) who are the members of the Council and the basis on which they were nominated?

Sri P. Thimma Reddy:—(a) There is no Agricultural productivity Council in this State.

(b) & (c) Do not arise?

(a) Agricultural Productivity Council అనేది లేదండి.

(b) and (c) Do not arise.

శ్రీ టి. సి. రాజన్:—ఇప్పుడు Industrial Productivity Councils లాంటివి వున్నాయి. అలాగే Agricultural Productivity Councils ను కూడా ఏర్పాటు చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఈ Agriculture గురించి యిప్పుడు District level లో Collector దీనికి అధినేతగా అక్కడ వ్యవహారం జరుగుతూ వుంది. తరువాత పరిషత్తులలో దీనిగురించి ప్రత్యేక శ్రద్ధతో జరుగుతూవుంది. సమితులన్నీ కూడా ఈ వ్యవసాయానికి సంబంధించే ప్రధానంగా ఎంచుకొని ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నవి. అందువల్ల దీనికి ప్రత్యేక Productivity Councils వేర్పాటు చేయవలసిన అవసరంలేదని చెప్పి ప్రభుత్వం భావిస్తున్నది.

### MID-DAY MEALS SCHEME

196—

*631 (5520) Q.—Sarvasri Y. Venkata Rao (Vemur) & M. Ch. Nagaiah (Prathipadu):—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether any articles supplied by the Government for the mid-day meals of pupils of the Elementary school Villabadu in the Amrithalur Panchayat Samithi, Tenali taluk was misappropriated by the Sarpanch;

(b) what is the extent of misappropriation;

(c) what action has been taken for recovery of the amount; and

(d) whether any prosecution is launched against him and if not the reasons therefor?

Sri P. V. Narasimha Rao:— (a) Yes, Sir.

| | | | |
|---|---|---|---|
| (b) | Milk powder | .. | 250 lbs. |
| | Rolled Wheat | .. | 216 lbs. |
| | Oil | .. | 27.8 lbs. |

(c) The sarpanch was directed by the Block development Officer to remit an amount of Rs. 760-46 towards cost of misused articles but he did not comply with the instructions of the Block Development Officer. The matter was brought to the notice of the Collector who has referred the case to the Police Department for investigation.

(ఎ) అవునండి.

(బి) వారు అపహరించింది-పాలపొడి 250 పౌ. రోల్డ్ ఓట్స్ 216 పౌ. నూనె 27 8 పౌ.

(సి) సర్‌పంచ్ గారిని 760 రూ.లు వెంటనే చెల్లించవలసినదని బి డి. ఓ. గారు కోరటం జరిగింది. వారు ఏమీ చెల్లించటం జరగలేదు. కాబట్టి అది కలెక్టర్ గారికి రిపోర్టు చేయుటం జరిగింది. వారు దానిని పరిశీలనార్థం పోలీసువారికి పంపించారు.

శ్రీ వై. వెంకటరావు :— మిస్‌ఎప్రోప్రియేషన్ జరిగి సంవత్సరంపైన అయినది. దీని రికవరీకోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా రికవరీ కాలేదా? వెంటనే ఎందుకు చర్య తీసుకోలేదు?

శ్రీ పి. వి. నరసింహారావు :— అందువల్లనే వారిపైన క్రిమినల్ కేసు పెట్టటానికి పోలీసు వారికి ఇన్‌వెస్టిగేషన్‌కు పంపించటం జరిగింది. లేటెస్ట్ ఇన్‌ఫర్మేషన్ ఏమిటంటే — ఇప్పటికి ఇంకా పోలీసువారి పరిశీలన పూర్తి కాలేదు.

శ్రీ ఎ. సి. హెచ్. నాగయ్య :— ఈ విచారణ జరపటానికి జరిగిన జాప్యానికి తగిన కారణాలు మంత్రిగారికి తెలిసినవా?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఇవాళ ఇక్కడ ప్రత్యుత్తరం ఇవ్వవలసివస్తుందని—రెండు రోజుల క్రితమే కలెక్టర్‌ను కనుక్కోవటం జరిగింది. వారు పోలీసువారికి వ్రాసినారు. పోలీసువారు తమ పరిశోధన ఇప్పటికీ పూర్తిచేయ లేదని తెలిసింది. తొందరగా చేయుమనికూడ వారికి చెబుతాము.

## ENGLISH INSIITUTES

197—

*970-A (5356)-(J) Q.—Sri Vavilala Gopalakrishnayya :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether there are two English Institutes, one at Hyderabad and the other at Bangalore, for training the teachers, and what are the qualifications for admission in these Institusions ;

(b) whether any special allowance is being given to those persons after training and what is the work entrusted after training ;

(c) whether any discrimination is being shown in appointing the people after training in the English language by giving preference to the trainees from Bangalore ; and

(d) if so, the reasons therefor ?

Sri P. V. Narasimha Rao :— (a) Yes, Sir. The two Institutions are (i) The Regional Institute of English South India, at Bangalore, and (ii) The Central Institute of English at Hyderabad. A note showing the qualifications required for admissions to these two institutes i placed on the table of the House.

(b) Yes, Sir. An allowance of Rs. 100 per month is given if the trained teacher is appointed as a staff tutor in an English language teaching campaign centre.

(c) No, Sir. As per decision taken by the Board of Governors regarding staff pattern in language teaching campaign centres, personnel trained in Regional Institute of English, South India, Bangalore, alone should be appointed as the tutors in these centres. This is because they alone can fit into the scale of pay of posts sanctioned for the English teaching campaign centres. Those trained in the Central Institute of English generally belong to higher scale of pay than those who undergo training at Regiona Institute of English, Bangalore and it will not be possible to fit them into the staff pattern in English language teaching centres. The selection of a tutor is based on (a) the suitability for the posts of the person concerned and (b) his merit and performance at the Regional Institute of English as assessed by the Director of the Institute.

(d) Does not arise.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE WITH REFERENCE TO ITEM (A) OF L.A.Q. NO. 5356-J (STARRED). * [ 197 ]

I. Qualifications for admission to the Regional Institute of English, South India, Bangalore.

The Regional Institute of English, Bangalore conducts intensive courses of five months duration in modern methods of teaching English. School Assistants and Deputy Inspectors of the combined cadre who satisfy the following conditions are normally being recommended by the District Educational Officers for selection to undergo the said Training in Regional Institute of English, South India, Bangalore.

(a) Trainees should have a good command of Spoken English but need not necessarily have been teaching English.

(b) They need not possess M.A., or Hons. Degree in English but all should have a University Degree.

(c) a B.T. or B. Ed., or L.T. or similar professional qualification should be regarded as essential.

(d) they should be good class-room teachers of whatever subjects they teach.

(e) they should be physically fit and vigerous (Normal sight and hearing are important).

(f) they should be adaptable sort of people prepared to accept new ideas and techniques.

(g) they should be willing to join the Institute.

(h) Both men and women are eligible.

The trainees should not exceed the age limit of 40 years for deputation to the said Training. The Director, Regional Institute of English is the selecting authority.

II. Qualifications for admission to the Central Institute of English, Hyderabad.

Regarding selection of trainees by the Central Institute of English, Hyderabad there are three types of courses being conducted by the Central Institute of English, Hyderabad.

(1) The Certificate course,

(2) The Diploma course in the Teaching of English.

(3) The Diploma course in English studies.

The following candidates are eligible for undergoing Certificate and Diploma course in the teaching of English.

(a) Lecturers in English from teacher-training college preferably with a first or second class M.A. Degree in English and a good B.T. Degree with methods of teaching English as a special subject.

(b) Lecturers in English from Universities and Arts and Science and Commerce Colleges preferably with a first or second class M.A., Degree in English.

(c) Teachers of English at prefessional institutions such as Engineering, Technical, Medical and Agricultural Colleges and Defence Training Establishments.

(d) Teachers from Training Schools and inspectors with a good academic record if they are expected to held responsible positions in the field of English language teaching.

(e) Teachers from High and Higher Secondary Schools who have a good academic record and are to be employed as teacher trainees will also be considered for admission if places are available.

For diploma course in English Studies.

Lecturers in English at Degree Colleges and Universities will be eligible for admission, They should ordinarily have a first or second class Master's degree in English Language and literature preferably with some experience of teaching degree classes.

The candidates should be ordinarily between 25 and 40 years of age.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆ తేడా ఎందుకు చూపించవలసి వచ్చింది? బెంగుళూరు వారికి చాలా అగ్రస్థానం ఇవ్వటము, హైదరాబాదులో ఉన్నవారికి తక్కువ స్థానము ఇవ్వటము ఎందుకు వచ్చింది?

శ్రీ పి. వి. నరసింహారావు :— లేదండి. బెంగుళూరులో వారు చెప్పేటటువంటి పోస్టు అక్కడకు పోయేవారు లోయర్ స్థానం వారు, ఇంతకన్నా తక్కువ స్థానంవారు. ఇక్కడివారు లెక్చరర్స్ ఇంగ్లీషు టీచ్ చేసేవారు. కాలేజీలలో చెప్పేవారు ఇక్కడివారు. ఈ కోర్సుకు ఆ కోర్సుకు అసలు సంబంధంలేదు.

## SECOND GHAT ROAD TO TIRUPATHI

198—

* 66 (6336) Q.—Sri A. Eswara Reddy (Tirupathi):—Will the hon. Minister for Endowments be pleased to state:

the estimated cost for laying the second ghat road to Tirumalai from Tirupathi and the time by which it will be completed?

Sri R. Ramalinga Raju :—Rs. 44 lakhs. The work is expected to be taken p shotly and complet d within a period of of two years from the date from which it is taken up. 44 లక్షల రూ.లు, ఈ పనిని తొందరలోనే తీసుకొనుటకు తలపెట్టినారు. మరియు, యీ పనిని తీసుకొనినది మొదలు రెండు సంవత్సరములలో పూర్తి కాగలదని తలుస్తున్నారు.

శ్రీ ఎ. ఈశ్వర రెడ్డి :—ఏరియల్ రోప్ వే విషయం ఎట్లా వదలివేశారు ? సెకండ్ ఘాట్ రోడ్ పొడవు ఎంత ? మొదటి ఘాట్ రోడ్ 14 మైళ్లు ఉంది. సెకండ్ ఘాట్ రోడ్ ఎట్లా పోతుంది ? ప్రదర్శనం చేసుకొని పోతుందా ? చంద్రగిరివైపు నుండి పోతుందా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :—మొదటి ఘాట్ రోడ్ ఎక్కడ ప్రారంభించిందో రెండవ ఘాట్ రోడ్ అదే స్థలం అల్లిపర్ దగ్గరనుండి స్టార్ట్ అయి పడమర దిశగా మొదటి ఘాట్ రోడ్ ఎక్కడైతే ఆఖరవుతుందో అక్కడే యీ రెండవ ఘాట్ రోడ్‌నుకూడ ఎటాచ్ చేస్తారు. మధ్యన ఎక్కడా ఎటాచ్ చేయరు. ఈ రోడ్‌కు నడుపులు బహుశా 4, 5 మాత్రమే ఉంటాయిగాని అంతకంటె వడుపులుకూడ ఉండవు.

## BONUS TO RYOTS

109

* 602 (6242) Q.—Sri R. Sathanarayana Raju :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government are giving bonus to the ryots, who produce better yielding varietes of I.R. 8 and Taichung I and supply of seeds to the Seeds Corporation ; if so, the details of the Scheme ;

(b) if so, the rate of bonus ;

(c) whether orders have been issued for payment of bonus to the ryots who supply seeds to the National Seeds Corpor tion ; and

(d) if not, the reasons therefor ?

Sri P. Thimma Reddy :—(a) (b) Government have issued orders for payment of a delivery bonus of Rs. 3 per quintal of paddy of high yielding varieties, when delivered to the Government or their agents over the p.ice fixed for the other coarse varieties. Consequently, the ryots are not eligible for bonus if the stocks are delivered to the National Seeds Corporation.

(c) No, Sir.

(d) When the Government issued orders regarding the payment of bonus, they had procurement aspect in m.nd. Further, the prices fixed are only floor prices. The National Seeds Corporation is at liberty to pay any price it can, above the floor price, to furthe its objectives.

This bonus is applicable as per the existing orders only, when grain is made over to the Government or their agents. Ryots are not eligible for it when the stocks are sold to the National Seeds Corporation.

It may, however, be stated that what the Government fixed are only the floor prices. The Corporation is at liberty to pay not only an extra (bonus) of Rs. 3 over the minimum price but something more also if it considers that such a step is conducive to its interests.

ప్రభుత్వానికిగాని, ప్రభుత్వం నియమించిన ఏజంట్స్‌కుగాని ఇచ్చిన ధాన్యానికి క్వింటాల్‌కు 3 రూ. బోనసు ఇవ్వబడుతుంది. అంతేగాని, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ వారికి ఇచ్చినదానికి యీ బోనసు వర్తించదు.

(సి) లేదండి.

(డి) ఈ ధరలు ఫ్లోర్ ప్రెయిస్. కనీస ధరలే. నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ వారు ఇంకా హెచ్చుగా ఇచ్చేదానికి అభ్యంతరంలేదు వారు ఇచ్చేటట్లుగా ఉంటే.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—మన గవర్నమెంటు 3 రూ. బోనసు ఇస్తున్నప్పుడు—నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌వారు ఇవ్వకపోవటానికి కారణం ఏమిటి? వారిచేత ఇప్పించటానికి ప్రయత్నం చేస్తారా? తాడేపల్లిగూడెంలో చాలా మంది నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌కు సప్లయి చేశారు. వారు బోనసు ఇవ్వకపోవటంవల్ల రైతులలో ఆందోళనగా ఉంది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ప్రభుత్వానికిగాని, ప్రభుత్వం నియమించిన ఏజంట్స్‌కుగాని ఇస్తేనే యీ బోనసు వర్తిస్తుంది. నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ వారు ఇవ్వదలచుకొంటే 3 రూ.లు ఇవ్వవచ్చును. 30 రూ. లు ఇవ్వవచ్చును ఏ ధర ఇచ్చేదానికైనా వారికి అవకాశం ఉంది. కాని మన ప్రభుత్వం నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ వారిని "మీరు యీ ధర ఇవ్వండి" అని చెప్పేదానికి అవకాశంలేదు.

DRY CROP SCHEME IN RAYALASEEMA

200—

* 697 (6270) Q.—Sri R. Satyanarayana Raju :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether there is any proposal with the Government to implement "Drycrop" scheme in the Rayalaseema area of the State ;

(b) if so, whether any survey has been conducted ; and

(c) if so, the findings of the Survey ?

Sri P. Thimma Reddy :—(a) No, Sir.

(b) & (c) Do not arise.

(ఎ) లేదండి (బి) అండ్ (సి) ఉత్పన్నించదు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :—దీనిని సర్వే చేయించటానికి తీసుకొంటున్నారని ఆ మధ్య పత్రికలలో వచ్చింది. మెట్ట ప్రాంతాలలో వ్యవసాయాభివృద్ధి జరగవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా రాయలసీమలో అభివృద్ధి జరగవలసిన అవసరం ఉంది. ఇకముందైనా అటువంటి సర్వే చేయించటానికి ఏదైనా ప్రయత్నాలు చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది ఆలోచించవలసిన విషయమే.

NO. OF CENTRES FOR LIVESTOCK NOMADIC CATTLE BREEDERS 201—

* 667 (6117) Q.—Sri R. Mahananda : –Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) how many centres are opened to improve the Livestock nomadic cattle breeders in the State from 1959 to 1962 ; what are they

(b) how many bulls are supplied to these centres and their cost ;

(c) how much expenditure was incurred on all these centres under recurring and non-recurring till March, 1965 ; how many bulls died during this period ; and the reasons for the same ;

(d) whether all these breeders have been paid maintenance ; and

(e) whether it is a fact that there was no propor check and inspection by the Departmental people about the maintenance of these bulls ; if so, the action taken ?

Sri P. Thimma Reddy :—(a) Sir, Eight centres. They were at Dornal and Yerragondapalem in Kurnool District, Ashokanagar, Velapalli, Bhandasapalle and Madanapalli in Warangal District ; and Yainda and Marnoor in Adilabad District.

(b) Fourteen bulls as a cost of Rs. 14.000 were supplied to the two centres in Kurnool District. Twelve bulls at a cost of Rs. 7,150 were supplied to the four centres in Warangal District, and four bulls at a cost of Rs. 2,400 were supplied to the two centres in Adilabad District.

(c) Total expenditure for all centres under recurring was Rs. 87,494 and under non-recurring Rs. 27,598. Twele Bulls died during this period, seven bulls due to snake bite. two bulls due to Anthrex and the remaining three due to diseases like Acute Diarhoera, H.C.N. poison and Acute Tympenmy respectively.

(d) Subsidy towards maintenance of bulls was paid only in two centres in Kurnool District and two centres in Warangal District. It was not paid in other centres as facilities for proper inspection of bulls were not afforded by the custodians.

(e) The nomads did not stick to one place but moved from place to place in the Forest area along with their cattle. So it was not possible in some cares to have regular checks. The Centres ware finally closed as they saved the pupose for which they were started.

(ఎ) 8 సెంటర్స్—ఇవి కర్నూలుజిల్లాలో డోర్నాల ఎర్రగుండపాలెం. వరంగల్ జిల్లాలో అశోక్‌నగర్, వెలపల్లి, భండార్నపల్లి, మాదన్నపల్లి. ఆదిలాబాద్ జిల్లాలలో ఎయిందా మర్నూరు.

(బి) 14 వేలు ధరచేసే 14 బుల్స్ కర్నూలుజిల్లాలోని రెండు సెంటర్స్‌కు ఇవ్వటం జరిగింది. 7,150 రూ.లు ధరచేసే 12 బుల్స్ వరంగల్ జిల్లాలోని నాలుగు సెంటర్స్‌కు ఇవ్వబడినవి. 2.200 రూ.లు చేసేవి 4 కోడెలు ఆదిలాబాద్ జిల్లాలోని రెండు సెంటర్స్‌కు ఇవ్వటం జరిగింది.

(సి) వీనికి మొత్తం రికరింగ్ ఖర్చు రూ. 87.494 నాన్ రికరింగ్ రూ. 27,598 వీటిలో 12 పశువులు పాములు కరవటంవల్ల ఇతర రోగాలవల్ల

చనిపోయాయి. ఇంకో 3 పశువులు డయేరియా వేరే రోగాలు వచ్చి చనిపోయాయి.

(డి) కర్నూలు జిల్లాలోని రెండు సెంటర్స్‌కు, వరంగల్ జిల్లాలోని రెండు సెంటర్స్‌కు మాత్రమే వీటికి సబ్సిడీ ఇవ్వటం జరిగింది. మిగతా చోట్ల అక్కడ పశువులు చచ్చిపోయాయి కాబట్టి వాటిని సరిగా చూడడం లేదు కాబట్టి ఇవ్వలేదు.

(ఇ) వీరిని నొమేడ్స్ అంటారు—దేశతిరుగుడు వాళ్లు —వాళ్లకు లంబాడీలకు ఇవ్వటం జరిగింది. ఇపుడు దానిని నిలిపివేయటం జరిగింది

శ్రీ ఆర్. మహానంద—కొన్నింటికి యీ మెయిన్‌టెనెన్స్‌కు ఇవ్వలేదు అన్నారు. చచ్చిపోయేంతవరకు అవి బ్రతికిఉన్నాయికదా. వాటిని ప్రతి సంవత్సరం వచ్చి చూసి, మెయిన్‌టెనెన్స్ గ్రాంట్సు ఇస్తూ ఉండాలికదా. ఎందుకు ఇవ్వలేదు. కొన్ని పాములుకరచి, కొన్ని డయేరియా జబ్బులవల్ల చచ్చిపోయాయన్నారు. అప్పుడప్పుడు అధికారులు తనిఖీచేసి మందులు సప్లయిచేసే అవకాశం ఉన్నదా? లేదా?

శ్రీ పి తిమ్మారెడ్డి:—వారు ఫలానాచోట ఉంటారని చెప్పటానికి వీలులేదు. వీరిని నొమేడిక్ ట్రయిబ్స్ అంటారు. వారు ఒక చోటనుండి ఇంకో చోటకు వచ్చి కసువు ఉన్న చోట్లకు పోతారు. ఫలానాచోట ఏదన్నా రోగాలు తగులుతున్నాయంటే ప్రభుత్వ ఉద్యోగస్థులు వెళ్లి సహాయం చేయటానికి వీలుంటుంది.

LIBRARIES RUN AT LOCAL LIBRARY AUTHORITY

202—

* 640 (5688) Q.—Sri P.O. Satyanarayana Raju:—Will the hon. Minister for Education be pleased to state :

(a) the No. of Libraries run by the Local Library Authorities in our State ;

(b) the No. of Libraries run by the Local Library Authority in Kurnool District ;

(c) whether there are any proposals to open more libraries in Kurnool District; during 1968-69 ; and

(d) if so, the places selected for their location ?

Sri P. V. Narasimha Rao :—(a) 1,016

(b) 46

(c) The answer is in the negative.

(d) Does not arise.

Sri P. O. Satyanarayana Raju :—Sir, What is the criteria fixed for locating a library ?

శ్రీ పి. వి. నరసింహారావు :—క్రయిటీరియా ఏమి ఉంది? ఆ పరిసరాలలో అవసరంబట్టి ఉంటుంది. అసలు అన్నిచోట్ల ఉండాలని అభిమతము.

STAFF UNDER LOCAL LIBRARY AUTHORITY

203—

*984 (5361-(U) Q.—Sarvasri P. Govardhana Reddy (Munugode) and K. Sudershana Reddy (Narasampet) —Will the hon Minister for Education be pleased to state :

(a) whether the staff working under Local Library Authoritie are Government servants or Local bodies servant ; and

(b) are they eligible for Pension and Provident Fund, if not the reasons ?

Sri P. V. Narasimha Rao :—(a) They are not Government servants. These employees constitute a distinct service under Local Library Authorities, under Section 19-A and clause (f) under sub-Section (2) of section 25 of the Andhra Pradesh Libraries Act, 1960.

(b) No Sir. The question of extending the benefits of provident fund and pension to these employees is under consideration of Government ;

T. T. D. Dharma Pratishtanam Committee

20 :—

*80 (6564) Q.—Sri A. Eswara Reddy :—Will the hon. Minis- for Endowments be pleased to state :

(a) whether the T. T. D. Dharma Pratishtanam Committee has been constituted at Tirupati in Chittoor district ;

(b) the essentials and objects of such a Committee ; and

(c) whether the recipients of the President Award when they are available locally, are being drafted in that Committee ?

Sri R. Ramalinga Raju :—(a) No, Sir. The matter is engaging the attention of the T. T. Devasthanams and the Commissioner, Endowments Departments.

(b) The objects of the said Hindu Dharma Pratishtanam, as set out in section 91 (3) (b) of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1966, include :

(i) promotion and propagation of the Hindu Dharma and the training of Dharmacharyas, Dharma Pracharaka and such other personnel as may be required therefor ;

(ii) preparation, publication and dissemination of literature relating to Hindu Dharma ;

(iii) the establishment and maintanance of institutions for imparting instructions in the Hindu Dharma ; and

(iv) any other purpose connected with or incidental to the aforesaid objects.

(c) As the Committee has not yet been constituted, the question of drafting or otherwise of recipients of the President's Award, who are locally available, has not arisen so far.

(ఎ) లేదు. ఈ విషయాన్ని టి. టి. దేవస్థానంవారు, ధర్మాదాయశాఖ కమిషనర్‌గారు పరిశీలిస్తున్నారు.

(బి) 1966, ఆంధ్రప్రదేశ్ ధర్మ హిందూ మత సంస్థల ధర్మాదాయ చట్టంలోని 91 (3) (b) విభాగంలో పేర్కొన్న విధంగా సదరు హిందూధర్మ ప్రతిష్ఠాపన ఉద్దేశ్యాలను అనుసరించి హిందూధర్మాన్ని అభివృద్ధి చేయడం, ప్రచారం చేయడం, ధర్మాచార్యులకు, ధర్మప్రచారకులకు, అందుకు అవసరమగునట్టి తదితర వ్యక్తులకు శిక్షణ యివ్వడం. 2. హిందూధర్మానికి సంబంధించిన సారస్వతాన్ని తయారుచేయడం, ప్రచురించడం, వ్యాప్తిచేయడం, హిందూ

ధర్మంలో సూచనలు గరపడంకోసం సంస్థలను స్థాపించడం, నిర్వహించడం, పై తెలిపిన ఉద్దేశ్యాలకు సంబంధించిన లేక అనుబంధంగా ఉండుతున్న ఏదేని యితర ప్రయోజనం.

(సి) కమిటీని యింకను ఏర్పాటు చేయలేదు. కాబట్టి స్థానికంగా లభ్యమయ్యే రాష్ట్రపతి బహుమతి గ్రహీతలను చేర్చుకొనే విషయం యిప్పటివరకు ఉత్పన్నం కాలేదు.

### BHASKARAKELI BANANAS

205—

*753 (6599) Q.—Sri Vavilala Gopalakrishnayya :—Will the hon. Minister for Agriculture be pleased to state :

what are the facilities provided to encourage and grow more Bhaskarakeli Bananas, which grow in abundance and are of good quality and were appreciated by Rashtrapathi, the Prime Minister and the Press :

Sri P. Thimma Reddy :—Sir, the answer is in the negative భాస్కరకేళీ అరటిపండ్లను అభివృద్ధిచేసె విషయమై ఎలాంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—బహుశః మంత్రిగారు కూడ చూశారనుకుంటాను ప్రపంచంలోఉన్న అరటిపండ్లలో పొడవు, బరువు, మంచి రుచి కలిగినదిగా వచ్చినది. వారిని ప్రోత్సహించేటట్లయితే ఇండియాలో గౌరవం పెరుగుతుంది అదిఏదైనా ఆలోచిస్తారా? లేకపోతే మనకు గౌరవం అక్కరలేదు అనుకుంటారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—వీరు చింతపల్లి forest లో సీలేరు ప్రాజెక్టు దగ్గర కొంతభూమి కావాలి అన్నారు ఎంతభూమి, ఎక్కడ ఏమి అని దానిని Forest Department వారు చూస్తున్నారు. వెంకట రామగూడెం దగ్గర, తాడేపల్లిగూడెం దగ్గర గవర్నమెంటుభూమి, tube well ఉన్నది. దానిక్రింద 30. 35 ఎకరాలు కావాలి అన్నారు. అది యిచ్చేదానికి వీలు ఉంటుందా లేదా అనే విషయం కూడా గవర్నమెంటు పరిశీలనలో ఉన్నది.

### TURMERIC CROP IN SRIKAKULAM DISTRICT

206—

* 824 (7076) Q.—Sri M. Venkatarami Naidu (Parvathipuram) : Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether there is any special scheme for the development of turmeric crop in Srikakulam district ; and

(b) when the said scheme will be implemented ?

Sri P. Thimma Reddy :—(a) No, Sir.

(b) Does not arise.

(ఎ) లేదు.

(బి) ఉద్భవించదు.

శ్రీ ఎం. వెంకటరామినాయుడు :—మా ప్రాంతాలలో పసుపువంట ఎక్కువ అభివృద్ధిగా పండిస్తున్నారు. వారికి ప్రోత్సాహం యిచ్చి గవర్నమెంటు కొంతవరకు సహాయంచేస్తే చాల బాగా ఉంటుంది. తరువాత ఆలగొండ దుంపలు అని అక్కడ ఎక్కువ ఖరీదు కలిగినటువంటిది. సులువుగా పంట పండేది అయి ఉన్నది. అలాంటివాటిలో గవర్నమెంటుకూడ శ్రద్ధతీసుకొని పని చేసే లాగా ఉంటే గవర్నమెంటుకు చాల డబ్బు ఉంటుంది ప్రజలుకూడ చాల బాగు పడతారని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—మంచిది. అక్కడ కస్తూరి పసుపు పండుతుంది. కస్తూరి పసుపు చాల ప్రశస్తమైనది. మనరాష్ట్రంలో కస్తూరిపసుపు, దుగ్గిరాల పసుపు, చేకూరిపేట పసుపు అని మూడు రకాలుగా ఉన్నది. కస్తూరి పసుపు చాల ప్రశస్తమైనది. మంచి విలువ కలిగింది. కొద్ది acreage మటుకు ఉన్నది. గౌరవనీయసభ్యులు నాతో మాట్లాడితే దీనిసంగతి ఏమి చేయాలని తప్పని సరిగా చేయగలిగిన సహాయం చేస్తాము.

CATTLE FARM AT BANAVASI

207—

* 899 (7524) Q.—Sri P. O. Satyanarayana Raju :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that the Centre is taking over the Cattle Farm at Banavasi in Adoni taluk of Kurnool District ; and

(b) if so, the stage at which the matter now stands ?

Sri P. Thimma Reddy:—(a) and (b) Sir, the Government have accepted the proposal of the Government of India for transfer of the Government Livestock Farm, Banavasi free of cost to Government of India for locating a Centrally Administered Buffalo Breeding Farm. The Government of India's final decision is awaited.

EVENING CLASSES IN COLLEGES

208—

* 967 (5351N Q.—Sri M. Bhim Reddy (Dommat) :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether Evening classes are being conducted in all the Colleges, established in 956, in Telangana ;

(b) if so, whether it is a fact that only in Siddipet College, Evening Classes are not being conducted ;

(c) whether it is a fact that the Principal of the said College and the District Collector of Medak, have addressed the Director of Public Instruction on 2-8-1966, that there is need for Evening College at Siddipet ; and

(d) if so, the action taken thereon ?

Sri P. V. Narasimha Rao :—(a) Yes, Sir. Except Siddipet College.

(b) Yes, Sir.

(c) Yes, Sir. The Collector Medak in his letter dated 15-10-66 recommended the starting of an evening session in Siddipet College during 1967-68.

(d) The need for the starting of evening College at Siddipet was not immediately felt and hence the question of starting evening classes from 67–68 was not considered. The proposal to start evening college at Siddipet during the current academic year has been deferred for want of funds.

శ్రీ ఎం. భీంరెడ్డి :— కలెక్టరు వ్రాసిన దాని మీద యింతవరకు చర్య తీసుకోలేదు. సిద్ధిపేట విడిచిపెట్టి అన్ని colleges నడుపుతాము అంటున్నారు. సిద్ధిపేట ఒకటి విడిచిపెట్టవలసిన అవసరం ఏమి వచ్చింది ? వచ్చే సంవత్సరమైనా తీసుకోనేదానికి చర్య తీసుకుంటారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— గత రెండు సంవత్సరాలనుంచి డబ్బు లేకనే ఆపడం జరిగింది అనుకుంటాను. వచ్చే సంవత్సరం దానిని ఆలోచిస్తాము.

### REDUCTION OF SCALE OF HINDI TEACHERS

209—

* 675 (6167) Q.—Sarvasri N. Raghava Reddy and P. Subbaiah :- Will the hon. Minister for Education be pleased to state :

(a) the reasons for withdrawal of the Rs. 100–150 grade given to the trained secondary grade teachers who passed Bhushan in Hindi, through Rc. No. 12358!/C2/67–2, dated 15–3 1968 ;

(b) what would be the additional benefit to the trained secondary grade teachers getting Rs. 80–150 pay scale by acquiring additional Hindi qualification ;

(c) whether the Government will take steps to withdraw the above orders and restore the grade of Rs. 100–150 ; and

(d) if so, from what time ?

Sri P. V. Narasimha Rao :—(a) he candidates passing an Oriental title or an equivalent qualification are eligible for the higher scale of pay of Rs. 100–5–150, if trained, otherwise to Rs. 100–5–135.

The standard of the Bhushan Examination is not equivalent to an Oriental title or B. A. degree in Hindi. It is equated to a pass in Intermediate Examination only.

As candidates passing Hindi Bhushan are not in possession of qualification equivalent to an oriental title are B. A. standard, clarifications were issued in Director of Public Instruction's Office Proceedings Rc. No. 12358!–G2/67, dated 13–1–1968 that candidates who passed Bhushan Examination appointed as Grade II Pandits are eligible for the time scale of pay of Rs. 80–150. This time scale also applies to secondary grade teacher who passed Bhushan examination and are working as Hindi Pandits, Grade II.

(b) Secondary grade teachers who are in the time scale of pay of Rs. 80–150 do not get any additional benefit by passing 'BHUSHAN' Examination in Hindi. If such teachers are appointed as Hindi Pandits, they will continue on the same time scale of pay of Rupees 80–150. If they improve their qualification in Hindi by passing B. O. L. (Hindi) or any other equivalent examination, they get higher scale of pay of Rs. 100–150.

(c) No, Sir.

(d) Does not arise.

(బి) Oriental title పరీక్షలు లేక వాటికి సమానమైన పరీక్షలు ఉత్తీర్ణులైన వారికి 100 నుంచి 150 వరకు అనే grade యివ్వడం జరుగుతుంది. వారు trained అయితే. Trained కాకపోతే 100 నుంచి 135 అనే grade యివ్వడం జరుగుతుంది. భూషణ అనే పరీక్ష యొక్క స్థాయి Oriental B. A. లేక Hindi B. A. పరీక్షతో సమానంగా లేదు అనే నిర్ణయానికి రావడం జరిగింది. భూషణ్ పరీక్ష intermediate పరీక్షకు సమానం అని నిర్ణయించారు. కాబట్టి భూషణ్ పరీక్ష pass అయిన వారికి యిప్పుడు నేను మనవి చేసిన grades యివ్వడానికి వీలులేదని Director of Public Instructions స్పష్టీకరణ చేయడం జరిగింది. అందుకని వారు 80-150 grade కు మాత్రమే అర్హులు అని నిర్ణయించడం జరిగింది. రెండవ grade హిందీ పండితులుగా ఈనాడు పని చేస్తున్న భూషణ్ పరీక్ష ఉత్తీర్ణులకు కూడ ఈ grade వర్తిస్తుంది. 80-150 grade లో ఉన్నటువంటి సెకండరీ grade teachers భూషణ్ పరీక్ష కావడంవల్ల ప్రత్యేకమైన లాభం వారికి ఏమి ఉండదు. హిందీ పండితులుగా నియమించబడితే మునుపటి grade లోనే ఉంటారు. వారు Oriental language B. A. పరీక్ష గాని, Hindi పరీక్ష B. A. గాని pass అయినట్లయితే వారికి 100-150 grade యివ్వడం జరుగుతుంది.

(సి) లేదు.

(డి) ఉద్భవించదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఒక G. O. క్రింద వీళ్ళను junior Hindi Pandits గా promote చేసి, తరువాత రెండవ G. O. క్రింద తీసి వాళ్ళ జీతం తగ్గించడం జరిగింది. Basic training pass అయిన Secondary grade teachers కు 80-150 ఉన్నది. అటువంటి వాళ్ళను promote చేసి demote చేయవలసిన అవసరం ఏమి ? ఒక G. O. వచ్చి మరొక G. O. క్రింద వచ్చిన హక్కును కొట్టుకు పోతుందా ? మంత్రిగారు నేను నంబరు యిచ్చిన G. O. ను చదివి అంతకు పూర్వం యిచ్చిన promotions నైనా నిలబెట్టడానికి ప్రయత్నం చేస్తారా ? లేకపోతే తుగ్లక్ లాగా ఉంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :—మొదట భూషణ్ గురించి కూడ పై grade యివ్వమని చెప్పడం జరిగినట్లు ఉన్నది. అది దేనికి సమానం అని పరిశీలన జరిగిన తరువాత B. A. కు సమానం కాదు అని చెప్పడం జరిగింది. అయితే అంతకు క్రితమే యివ్వబడిన వాళ్ళను ఆ grade లోనే ఉంచండి. Higher Start of Rs. 100 to such of those Hindi Pandits possessing Bhushan qualification and appointed before 11-7-1967.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అదివరకు యిచ్చిన జీతం కూడ వసూలు చేయాలని వచ్చినది.

Sri P. V. Narasimha Rao :—Orders might be reconsidered to continue the higher scale of Rs. 100 at least in case of those who were appointed.... ...

The matter was examined and instructions were issued to the Zilla Parishads and the District Educational Officers to allow higher start of Rs. 100 to such of those Hindi Pandits possessing Bhushan

qualification and appointed before 11-7-1967 without sanction of any furtner increments and the recoveries if any, already ordered need not be effected and that further appointment of Bhushan candidates should be only on the time-scale of Rs. 80-150. These were the instructions.

శ్రీ పి. సుబ్బయ్య :—మన పెద్దలు చెబుతూ వుంటారు—చారు వచ్చి మజ్జిగను కొట్టుకపోయిందని. ఇక్కడ సెకెండరీ గ్రేడ్ టీచర్‌కు భూషణ్ వున్నది. అంటే, సెకెండరీ గ్రేడు అనవసరం అయిందన్నమాట. వారే చెప్పారు—అయితే మొదటి జి. ఓ. ను రెండవ జి. ఓ. వచ్చి కొట్టుకు పోయినట్లుగా వున్నది 100-150 వున్నప్పుడు, 'భూషణ్ వున్నప్పుడు రికవరీకిగాను నోటీసు యిచ్చారు. అది అమలు చేయకుండా ఆపుదల చేయమని కోరుతున్నాను'.

శ్రీ పి. వి. నరసింహారావు :—రికవరీ గురించి చెప్పాను. ఇది ఇంటర్ మీడియేట్‌కు సమానమనే నిర్ణయానికి వచ్చారు. దానికి సరిపోయిన జీతం యిస్తున్నాము.

SCULPTORS' TRAINING CENTRE AT TIRUPATHI

210—

*104 (6661) Q.—Sarvasri A Easwara Reddy and T. C. Rajan :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether a school is being run for sculptors at Tirupathi by the T. T. Devasthanams ;

(b) if so, the name of the Superintendent of Sri Venkateswara Sculptor Training Centre ; and

(c) the qualifications prescribed for admission into the Centre and the job opportunities available for the students after the course is completed ?

Sri R. Ramalinga Raju :—(a) The S. V. Training Centre for sculptors is being run at Tirupathi.

(b) Sri V. E. S. Deva Shanmughanadha Sthapathi is the Superintendent of the Training Centre.

(c) A candidate seeking admission into the centre should have at least passed IV Form, with not less than 40% of marks in Telugu or Tamil, Mathematics and Drawing, and should have an aptitude for this act. He should not be less than 15 years and more than 20 years of age on the date of selection for the training. Those who successfully complete the training can get themselves employed in this State or in the neighbouring States, especially in South India, where construction of new temples and renovation of existing ones, are taken up.

శ్రీ ఆర్. రామలింగరాజు :—తిరుపతిలో శిల్పులకు శ్రీ వెంకటేశ్వరా శిక్షణ కేంద్రం నిర్వహింపబడుతున్నది. ఈ శిక్షణా కేంద్రానికి వి.ఇ.యస్. దేవ షణ్ముఖనాథ స్థపతి సూపరింటెండెంట్. తెలుగులో గాని, తమిళంలోగాని, తరువాత లెక్కలు, డ్రాయింగులోను 40 పర్సెంట్ తక్కువగాని మార్కులతో, కనీసం నాలుగవ ఫారం ఉత్తీర్ణులై వుండవలెను శిక్షణకు ఎన్నిక చేయు అభ్యర్థి 15 సంవత్సరములకు తక్కువ గాకుండాను, ఇరవై సంవత్సరాలకు మించ

కుండాను వుండవలెను. ఈ శిక్షణ విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు మన రాష్ట్రంలోగాని, పొరుగు రాష్ట్రాలలోగాని — ముఖ్యంగా దక్షిణ ప్రాంతంలో కొత్త దేవాలయాలు నిర్మాణపు పనులలోను, దేవాలయాల పునరుద్ధరణ జరుగు చున్నచోట్ల పనులు దొరుకును.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :— ఈ శిల్పుల శిక్షణా కేంద్రానికి ఒక స్థపతి — ఆంధ్రేతరుడు సూపరింటెండెంటుగా వున్నారని మంత్రిగారు సెలవిచ్చారు. వారు విగ్రహాలను అన్నింటినీ అమ్మివేయడం, విద్యార్థులకు వచ్చిన స్టయిఫండ్సను అపహరించడం జరుగుతున్నది. దానిని గురించి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు, టి.టి.డి. ట్రస్టీస్ బోర్డు చైర్మన్‌కు ఎన్నోసార్లు ఫిర్యాదుచేయడం జరిగింది, ఆ విషయమై మంత్రిగారు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— నా దృష్టికి యీ విషయాలను గౌరవ సభ్యులు తీసుకువచ్చారు కాబట్టి, వాటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటానని మనవిజేస్తున్నాను.

శ్రీ టి. సి. రాజన్ :— విద్యలన్నింటిలో శిల్పవిద్య సులువైనదేమీ కాదు. ప్రభుత్వంకూడా యీ విద్యకు సంబంధించి సరిగా పట్టించుకోకపోయినట్లయితే ఆ నైపుణ్యమంతా కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదమున్నది. ఈ ట్రైనింగ్ అయ్యేవారికి మరింతగా ప్రోత్సాహం యిచ్చి, శిల్పకళా నైపుణ్యాన్ని పునరుద్ధరించడానికి, సరాసరి వారికి ఉద్యోగాలు కల్పించడంలో, ఉపాధి కల్పించడంలో. ప్రత్యేకమైన ఏర్పాట్లుచేసే ఆలోచన వున్నదా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— ఆంధ్రప్రదేశ్‌లోనేగాక, దక్షిణాపథంలో ఎక్కడ పని వున్నప్పటికి వీరికి దొరుకుతుంది. ఎక్కడ పని వున్నా, వారికి మేముకూడా తగిన సహాయం చేస్తాం.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ప్రశ్నోత్తరాలు ముగిసినవి

## BUSINESS OF THE HOUSE

డాక్టర్ టి. యస్. మూర్తి :— మెడికల్ కాలేజ్ ఎడ్మిషన్స్‌గురించి పది, పదిహేను మందిమి క్వొశ్చన్స్ పంపించాము. వాటికి సంబంధించి యింతవరకు డేట్ లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— చాంబర్‌లోకి వచ్చి మాట్లాడితే తెలుస్తుంది

డాక్టర్ టి యస్. మూర్తి :— సెషన్ అయిపోవస్తున్నది. దానిని గురించి అడుగుదామంటే మంత్రిగారు లేరు. ప్రొహిబిషన్ విషయం చెప్పాము, మంత్రిగారు లేరు. సెషన్ జరుగుతూవుంటే మంత్రులు యిక్కడ సరిగా వుండడం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరు గనుక వ్రాతపూర్వకంగా నాకు యిచ్చివుంటే బాగుంటుంది. అదేమీలేకుండా వారు లేరు అంటే ఎట్లా ?

డాక్టర్ టి. యస్. మూర్తి :— మెడికల్ కాలేజి ఎడ్మిషన్స్ గురించి నేను చెప్పడానికి అవకాశం లేకపోతున్నది.

Mr. Deputy Speaker :—You will have to find out. Who will help you ? You will have to find out at what stage it is.

Dr. T.S. Murthy :—From whom are we going to find out when the Minister is not present here ?

శ్రీ కె. సి. శ్రీరంగయ్య సెట్టి .—రూల్ 74 క్రింద నేనొకటి యిచ్చాను. మా ఏరియాలో సెకెండ్ కోహినూర్ వజ్రం దొరికినట్లు పత్రికలలో వచ్చింది. ఇంతవరకు నాకు ఇన్‌ఫర్మేషన్ రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఇప్పుడు నేను దానినిగురించి ఎట్లా చెప్ప గలను.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—ఈ కోట్యా గ్రూప్ ఆఫ్. విలేజెస్ గురించి సుప్రీంకోర్టు స్టే యిచ్చింది....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—నేను ఆన్సర్ చెయ్యాలనేనా...

శ్రీ సి. వి. కె. రావు :—ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత...

డాక్టర్ టి.యస్. మూర్తి :—కన్‌సర్న్డ్ మినిస్టర్ లేనప్పుడు....

Sri P. V. Narasimha Rao:—I want to submit one thing to you, Sir. 'మంత్రులు లేరు; మంత్రులు లేరు' అనేమాట వినబడుతున్నది. రెండు హౌసెస్ ఒకేసారి నడుస్తున్నవి. ఇటువంటి ప్రశ్నలే అక్కడకూడా రైజ్ అయ్యే అవకాశం వున్నది. అందువలన అక్కడ పని వున్న మంత్రికి యిక్కడ పని లేకుండా యిక్కడ పనివున్న మంత్రికి అక్కడ పనిలేకుండా ఒక ఖచ్చితమైన పద్ధతి అవలంబిస్తే మంచిదని మనవిచేస్తున్నాను. అక్కడా యిక్కడా లేకపోతే ఆయన అది పొరపాటని చెప్పవచ్చుగాని, రెండు హౌసెస్ సమావేశం ఒకేసారి జరుగుతున్నప్పుడు, వారు అక్కడ వున్నప్పుడు అట్లా చెప్పడానికి వీలులేదు. మంత్రులు లేరు లేరు అంటున్నారు వారు వుండరు' వారికి యింకొకచోట పని వుంటే పోతారు.

శ్రీ సి. వి. కె. రావు :—నా మనవి ఒకటి—ఇవాళ రెండు సభలూ వున్నాయి కాబట్టి వెడుతున్నారు ఒక సభ సమావేశమే వున్నప్పుడు యీ మహానుభావులు ఎప్పుడు కూర్చున్నారు అంతా యిక్కడ ? ఇక యిప్పుడు అక్కడ వున్నారో, యిక్కడ వున్నారో ఎలా తెలుస్తుంది ? భగవంతుడిగూర్చి చెప్పినట్లు—'అందుగలడిందు లేడను'....పద్యం వీరి గురించికూడా గుర్తుకువస్తుంది. కనుక వారు చెప్పినది అంగీకరించడానికి వీలులేదు. మన హౌస్‌కు సంబంధించి నంతవరకూ మంత్రులు యిక్కడ వుండాలని నేను పట్టుబడుతున్నాను.

శ్రీ టి. పాపారావు (నగరికటకం) :—అధ్యక్షా, అక్కడ కౌన్సిల్, యిక్కడ అసెంబ్లీ వుండడంచేతనే యీ నిర్బంధం వస్తున్నది. ఈ కౌన్సిల్ వున్నందువలన అదనపు ఖర్చుకూడా అవుతున్నది. కౌన్సిల్ లేకుండా ఏకంగా ఒకే శాసనసభగనుక పెడితే యీ నిర్బంధం లేకపోయి వుండేది. అది ఏమైనా ఆలోచిస్తారా ?

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय । मैंने एक स्थागन प्रस्ताव दियाथा। हम सुनते है कि मोगल काल में एक तरह का जिजया वसूल किया जाता था। लेकिन अब ब्रह्मानन्द रेड्डी काल में मन्दिरों मसजिदों से बिजली टेक्स वसूल किया जारहा है..

मिस्टर डिप्टी स्पीकर:—ठीक है, वह जब यहां हाउस के सामने अएगा तो देखा जायेगा।

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీ పర్మిషన్ లేకుండా మాట్లాడ వద్దని మీరన్నారు. కాని వారు దానిని గమనించడంలేదు కావాలంటే మేము కూడా అదేవిధంగా మాట్లాడతాం.

శ్రీ బి. రత్నసభాపతి :— వావిలాల గోపాలకృష్ణయ్యగారు అటువంటి ప్రశ్న లేవదియ్యడం అన్యాయం. ఎందుకంటే—మీరు ఒక నిర్ణయం తీసుకోవడం, దానికి స్టిక్ ఆన్ కావడం మంచిదే. వారికి ఛాన్స్ లేకపోతున్నది అంటే — that is their privilege. I think it goes to the question of previlege. దానిపైన అబ్జెక్షన్ చేయకూడదు.

శ్రీ సి. వి. కె. రావు :—తమరు చాలా సక్సెస్‌ఫుల్‌గా కండక్టు చేస్తున్నారు. It is a very successful debating going on. Well, go ahead, you may be little liberal. Please permit my friend Sri Vavilala to have some chance.

Mr. Deputy Speaker :—He does not want anything to say now.

Sri C· V. K. Rao :—No. no. You do that because we can assert ourselves,

Mr. Deputy Speaker :—Let us be serious with the business.

Sri Vavilala Gopalakrishnayya ;—I am very greatful for the generosity of Sri C· V. K. Rao. (Laughter)

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### re : DISCONTINUANCE OF THE CONSTRUCTION OF A BUILDING TO THE KOTHA BAZAAR HIGH SCHOOL, KHAMMAM.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :—అధ్యక్షా, నేను యిచ్చిన విషయమేమంటే — ఖమ్మం పట్టణంలో వందమంది విద్యార్థులు అక్కడ చదువుకోవడం జరుగుతున్నది. 1964 కు పూర్వం 7 లక్షల రూపాయలు దానికి పర్మనెంట్ బిల్డింగ్ — కన్‌స్ట్రక్షన్ కొరకు గవర్నమెంట్ గ్రాంటుద్వారా అత్యవసర పరిస్థితి అని, ఆ యిచ్చిన గ్రాంటును నిలుపుదల చేసి, ఆ కన్‌స్ట్రక్షన్‌ను డ్రాప్ చేసారు.

పది, పన్నెండు వందలమంది పిల్లలు చెట్లక్రింద, పాకలక్రింద కూర్చుని చదువుకోవడంవల్ల విద్యాబోధన సరిగా జరగడంలేదు. విద్యాభివృద్ధికి అంతరాయం కలుగుతోందనే అభిప్రాయం ఆ పట్టణ ప్రజలలో బాగా పేరుకొని వుంది. అక్కడ నిర్వాహకులు ప్రభుత్వానికి విజ్ఞప్తులనేకం పంపడం జరిగిందికాని ప్రభుత్వం దాని

పైన శ్రద్ధ తీసుకోనందువల్ల చాలా పెద్ద ఆందోళన, అలజడి రేకెత్తి వుంది. జిల్లా హెడ్ క్వార్టర్సు వుండే నగరంలో పది, పన్నెండు వందలమంది విద్యార్థులున్న నగరంలో ఆ పాఠశాలస్థితి అట్లావుంటే జనంలో ప్రభుత్వమంటే ఏమి అభిప్రాయం వుంటుందో అనిపిస్తోంది. ఎన్నో రూపాయలు దానికీ, దీనికీ ఖర్చు చేస్తున్నాము కాని విద్యకు సంబంధించి ఇట్లా చేస్తుంటే యువతరంలో వ్యక్తికి ఉండవలసిన సానుభూతి, మర్యాద ఏ రూపంలో ఉంటాయో గమనించవలసిందని కోరుతూ తక్షణం డిపార్టుమెంటువారు ఆపుదల చేసిన బిల్డింగు నిర్మాణాన్ని చేపట్టి సత్వరంగా నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ, తక్షణం దానిని మార్చవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి వి నరసింహారావు:— అధ్యక్షా, 28–4–65 వ తేదీన 40 వేల రూపాయలు యీ కొత్తబజారు ఖమ్మం బాలుర ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి మంజూరు చేయడం జరిగింది. అయితే పి. డబ్ల్యు. డి. వారు తయారుచేసిన ప్లానులలో యీ తరగతి గదులయొక్క డైమెన్షన్స్—పొడవు, వెడల్పు సరిగా పెట్టనందున ఆ ఎస్టిమేట్సు, ప్లానులు మార్చవలసిందని ఛీఫ్ ఇంజనీరుగారికి చెప్పడం జరిగింది. 1965-66 లో వారు ప్లానులు మార్చి పంపించడంలో జాప్యం జరిగినందున ఆ సంవత్సరం దానిని చేపట్టడం జరగలేదు. తరువాత, 1966-67 వ సంవత్సరంలో పార్ట్—2 స్కీమ్సుక్రింద దీనిని చేర్చడం జరిగింది. కాని, ధనాభావం వల్ల తీసుకోవడం జరగలేదు. 1967-68 లో కూడ, ప్రస్తుతంకూడా ఇది ఒక కొత్త స్కీముగా తీసుకొనే పరిస్థితి—ధనాభావంవల్ల లేదుకాబట్టి వచ్చే సంవత్సరం బడ్జటరీ ప్రావిజను వున్నట్లయితే దీనిని చేపట్టుతామని మనవిచేస్తున్నాను.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ:—వారు చెప్పినదానినిబట్టి నిరాశే గోచరిస్తోంది. ఇంకా ప్రావిజను లేదని, డబ్బు వున్నట్లయితేనే కట్టిస్తామనే మాటలు చెబుతుంటే యీ మధ్య హెచ్చించిన డబ్బు అంతా ఇలాంటివాటికి ఖర్చు చేయకుండా దేనికోసం ఖర్చు చేయాలని ప్రభుత్వము చూస్తున్నదో వివరణ యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. వి. నరసింహారావు:—డబ్బు ఉంటే కట్టిస్తాము అన్నాను. డబ్బు లేకపోతే ఎక్కడ కట్టిస్తాము? కట్టించము. మంచి బిల్డింగు వచ్చేవరకు పాకలలోనే చదువుకుంటారు. వచ్చే సంవత్సరం ఆలోచిస్తాము.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ:—ఇక దానికి పరిమితం లేదా?

శ్రీ పి. వి. నరసింహారావు:—పరిమితం ఏమి ఉంటుంది? అటువంటి స్కూల్స్ వేలకొలదీ వున్నాయి.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ:—పదెనిమిది సంవత్సరాలైనప్పటికీకూడా ఏమి గమ్యం లేనట్లుగా చెబుతుంటే ఎట్లా?

## PAPERS LAID ON THE TABLE

### ANNUAL ACCOUNTS OF THE ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD TOGETHER WITH THE AUDIT REPORT THEREON FOR 1967-68

Sri P. V. Narasimha Rao :—Sir, on behalf of the Chief Minister, I beg to lay the following papers on the Table of the House;

1. I beg to lay on the Table under sub-section 5 (a) of Section 69 of the Electricity (Supply) Act, 1 48 (Central Act No 54 of 1948), a copy of the Annual Accounts of the Andhra Pradesh State Electricity Board together with the Audit Report thereon for the year 1967-68.

### NOTIFICATIONS ISSUED UNDER SECTIONS 9 AND 16 OF THE ANDHRA PREDESH MOTOR VEHICLES TAXATION ACT, 1963.

I beg to lay on the Table under sub-section (2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Andhra Pradesh Act 5 of 1963) a copy of the notification issued in G. O. Ms. No. 1658, Home (Tr, II) Department dated 15-10-1968 and published in the Andhra Pradesh Gazette dated 7-11- 968 under sub-section (1)of section 9 of the said Act.

Sri P. V, Narasimha Rao :—I beg to lay on the Table under sub-section (3) of section 16 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963 (Andhra Pradesh Act 5 of ,963) a copy of the notificatien issued in G. O. Ms. No. 1113, Home (Tr. II) Department dated 3-7-1968 and published in the Andhra Pradesh Gazette dated 18-7- 968 under sub-section (1) of section 16 of the said Act.

### AMENDMENT TO THE ANDHRA PRADESH MOTOR VEHICLES RULES, 1964.

Sri P. V. Narasimha Rao :—I beg to lay on the Table a copy of the notification issued under G. O. Ms. No. 3 1, Home (Tr. I) Department dated 19-3-1968 containing an amendment to the Andhra Pradesh Motor Vehicles Rules 1964.

Mr. Deputy Speaker :—Papers laid on the Table.

## BUSINESS OF THE HOUSE

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎన్ని రోజులు సెలవు తీసుకున్నారు-యీ హౌస్‌కు —యిన్ని రోజులు సెలవు అని వుంటుందా? ఆయన లీడర్ ఆఫ్ ది హౌస్ కదా.

Mr. Deputy Speaker :—He is not here today.

Smt. B. Jayaprasada ;—Does he need C. V. K. Rao's permission, Sir?

Sri C. V. K. Rao :—He does not need hon. Lady Member's permission also, Sir. Just I wanted to know the position from the Chair, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు :—అధ్యక్షా, షుగర్ కేన్ గ్రోయర్స్ తరపున నేను పిటిషను యిస్తానంటే నిన్న యివ్వమన్నారు, కాని నిన్న మనం చర్చలలో వుండి యివ్వలేదు. ఇంతవరకు వారు షుగర్ కేన్ కొన లేదు. ఇబ్బంది పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ షుగర్ కేన్ గ్రోయర్స్

అసోసియేషను వారు ఒక పిటిషను స్పీకరుగారికి యివ్వమని నాకు యిచ్చారు, నేను యిస్తానని తీసుకున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ఇవ్వండి కానీ పిటిషను సరిగా వుందా లేదా, ప్రొవిజన్సు ప్రకారం వుందా, లేదా అనేది ఒక కమిటీ అభిప్రాయం యివ్వాల కాని దాని లాభం ఏమి వుందో తమరు కూడ కొంచెం గమనించండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇది పబ్లిక్ ఐ కి వస్తుందని. మనం రూల్స్ మారిస్తే కొంత ప్రయోజనం వస్తుంది.

## NON-OFFICIAL BUSINESS

## BILLS

### The Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands(Extension to Andhra Area) (Andhra Pradesh Amendment) Bill, 1968.

Sri Vavilala Gopalakrishnayya :—Sir I beg to move "That leave be granted to introduce the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Extension to Andhra Area) (Andhra Pradesh Amendment) Bill, 1968."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఇది నేను తమకు సర్క్యులేట్ చేసినదాంట్లో కొంత పొరపాటు వుంది. It should be like this-Extension to Andhra Pradesh Area. ఈ పేరు మార్చ వలసిన అవసరం వుంది. ఆంధ్ర అని వ్రాశాను, తెలంగాణా ఏరియాలలో వున్న టెనెన్సీ లాల్సు ఆంధ్రకు అనుసరింపజేస్తే—ఇక్కడ 14 సం. ల నుంచి ఆక్టువుంటే అక్కడ ఉపయోగం లేకుండా వున్నది. వారు ప్రోగ్రెసివ్‌గా హక్కులు సంపాదించుకున్నారు. దానిని ఎక్స్‌టెంట్ చేయాలని దీని ఉద్దేశం.

Mr. Deputy Speaker :—The question is :—

"That the leave be granted to introduce the Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands Extension to Andhra Area (Andhra Pradesh Amendment) Bill. 1968."

The motion was adopted.

### THE ANDHRA PRADESH LEGISLATURE PROCEEDINGS (PROTECTION OF PUBLICATION) BILL, 1967.

Sri Vavilala Gopalakrishnayya :—I beg to move :

"That further chosideration of the first reading of the Andhra Pradesh Legislature Proceedings (Protection of Publieation) Bill 1967" be taken up."

Mr. Deputy Speaker :—Motion moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, దీనిని ఇది వరకు డెఫర్ చేశాము. మళ్లా నోటీసు యిచ్చాము, కాబట్టి మళ్ళా ప్రారంభిస్తున్నాను. ఇది ఏ స్టేటుకు ఆ స్టేటు చేస్తే యిబ్బంది అవుతుంది కనుక, ఆల్ ఇండియాకు

వర్తించేటట్లు చేస్తే బాగుంటుంది—ఇతర స్టేట్స్‌లో పత్రికలలో వాటికి కూడ ప్రొటెక్షన్ వస్తుందనే అభిప్రాయంతో ఇప్పుడు ఆగాము. సెంట్రల్ గవర్నమెంటు వారు కన్సిడర్ చేస్తున్నాము అన్నారు. మొదట లోకసభలో ఫిరోజ్‌గాంధి యీ విషయం తెచ్చినప్పుడు శాసనసభలో చేసుకోవచ్చునని అన్నారు. మళ్లా లా డిపార్టుమెంటు ఆలోచించిన తరువాత ఇతర సమస్యలు కూడా వున్నాయి కనుక, ఒక రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ప్రొసీడింగ్స్ మహారాష్ట్ర పత్రికలో ప్రకటించబడతాయి, కనుక దీనికి ప్రొటెక్షను వచ్చినప్పుడు దానికి కూడ ప్రొటెక్షను రావలసిన అవసరం వున్నది. సెంట్రలు గవర్నమెంటు వారు ఆలోచిస్తున్నాము అన్నారు. అందువల్ల ఆనాడు డెఫర్ చేశాము. ఇప్పుడు అక్కడ అది ఏ స్థాయిలోవుందో మంత్రిగారు చెబితే దానినిబట్టి మనం ప్రొసీడ్ అవుతాము.

శ్రీ పి. వి. నరసింహారావు :—కేంద్ర ప్రభుత్వం నుంచి మాకు ఏమీ జవాబు రాలేదు. అందువల్ల దీనిని ఇంకా కొన్ని రోజులు వాయిదా వేసుకుంటే మంచిదని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—లేటెస్‌గా ఏమైనా వచ్చిందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—రాలేదు.

Mr. Deputy Speaker :-What shall we do Mr. Gopalakrishnayya

Sri Vavilala Gopalakrishnayya :—Let us defer it Sir.

I beg to move :

"That leave be granted to defer the Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication) Bill, 1967."

Mr. Deputy Speaker - Motion moved.

(Pause)

Mr. Deputy Speaker--The question is :

"That leave be granted to defer the Andhra Pradesh Legislature Proceedings (Protection of Publication) Bill, 1967."

The motion was adopted.

## RESOLUTION

*re* : DIRECTING THE ELECTRICITY BOARD NOT TO COLLECT ANY CONTRIBUTION FROM THE PEASANTS, WHEN EXTENDING THE ELECTRICITY TO THEIR IRRIGATION WELLS

Mr. Deputy Speaker : Further consideration of the following non-official Resolution moved on the 30th November, 1968 :—

"This Assembly recommends to the Government to direct Electricity Board not to collect any contribution from the peasants' when extending the electricity to their irrigation wells."

Discussion about this resolution was over and voting has to take place.

శ్రీ పి. వి. నరసింహారావు :—వోటింగ్ తీసుకోదలచుకుంటే నాకు అభ్యంతరం లేదు. నేను ఒకటి మనవి చేయదలచాను. రూలు 227 ప్రకారం ముందు మోషన్ తెస్తే ఆచారం పెట్టుకుంటే బాగుంటుంది. రూలు 227 క్రింద '227. Closure :—At any time after a motion has been made, a member may move 'that the question be now put ...'' అనే మోషన్ రావాలి. It is only for information for future use, Sir. You can take whatever decision you like.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఆ దినం ప్రొసీడింగ్స్‌లో మొదట అబ్జక్షన్ రాలేదు.

శ్రీ పి. వి. నరసింహారావు :— రెండు సార్లు వోటు తీసుకోవాలి. వోటుకు పెట్టాలా లేదా అనేది మొదట పెట్టాలి. తరువాత సభ వారు దానిపై వోటుకు పెట్టాలి. Motion should be in a proper form. That form should be "that the question be now put.'' ఇది ప్రాపర్ ఫారంలో ఉంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తరపున ఎలక్ట్రిసిటీ గురించి చెప్పడం అవసరం.

శ్రీ సి. వి. కె. రావు :— మంత్రిగారికి రెండు రోజులు పట్టింది ఈ విషయం లేవదీయడానికి. ఆ రోజున ఏమీ అనలేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— డిస్కషన్ తరువాత ఫారంలో లేదని చెప్పారు.

శ్రీ సి. వి. కె. రావు :—ఆ రోజున తమ మనుష్యులను తెప్పించడానికి ప్రయత్నం చేసారు. ఇప్పుడు ఇది చెబుతున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :—మనుష్యులు ఎప్పుడూ ఉంటారు.

Mr. Deputy Speaker :—Please sit down Mr. Rao.

Sri C. V. K. Rao :—I raise a point of order.

Mr. Deputy Speaker :—What is that ?

Sri C. V. K. Rao ;—The point of order is that the Minister having adopted dilatory tactics last time, again can not reopen the issue on Rule 227. It is a closure move admitted here, Sir. Therefore, next step to be followed is only voting.

Mr. Deputy Speaker :—Learned Member need not take any objection. The Minister has referred Rule 227, and we will go through it.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు చెప్పింది మనం అబ్జర్వ్ చేసాం. మేము క్లోజర్ మూవ్ చేసాం. గవర్నమెంటు రిప్లయ్‌తో అని చెప్పవలసింది. మొన్న ప్రొసీజర్‌లో పొరపాటు ఉందని నేను ఒప్పుకోను.

Sri P V Narasimha Rao —We will have to sort out in a much clearer way. క్లోజరు వచ్చిందంటె వోటు తప్ప మరొకటి లేదన్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— రిప్లయ్‌తో క్లోజర్ అని భావించుకున్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు :— క్లోజర్ అంటే వోటే కాని రిప్లయ్ కాదంటే —For future use, there should be a clearer form. That is what I say. According to Rule 227 for closure Motion the correct form is "that the question be now put" అంటే బాగుంటుంది. మాకు అందరికీ అర్థం అవుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని మోషన్లు మువ్ చేస్తే బాగుంటుంది.

Sri C. V. K. Rao :- That is his objection. What is your decision Sir ?

శ్రీ టి. సి. రాజన్ :—ఆ రోజు క్లోజర్ అన్న దానిని అర్థం పెడ త్రోవన పెట్టించారు. మేము అన్నది రెజల్యూషన్‌పై అంతవరకు చర్చించింది చాలును, అంతటితో ఆపుతామన్నాము. దానిపై మంత్రిగారిని మీరు ఏమైనా జవాబు చెబుతారా అన్నారు. క్లోజ్ చేసారు కాబట్టి నేను జవాబు చెప్పను అన్నారు. జవాబు చెప్పకపోతే వోటు పెట్టాలన్నాము. వోటు పెడితే వీగిపోతాం అనుకుని ఇవన్నీ తెస్తున్నారు కాని రెజల్యూషన్ క్లోజ్ చేయాలి, చర్చచాలును అన్నాము.

శ్రీ పి. వి నరసింహారావు :—రాజన్ గారు చెప్పింది నాకు అనుకూలంగా ఉంది.

Sri C. V. K. Rao :—Our hon. Minister is trying to bring new things, Sir.

Sri P. V. Narasimha Rao :—There is a contradiction, Sir. Just now he said, 'why did his intelligence go that way', and now he said 'he did something'.

Sri C. V. K. Rao : – 'Your intelligence is on correct lines'. Our Minister is, of course, intelligent, but not on correct lines.

Smt. B. Sarojini :—How can Mr. C. V. K. Rao intelligently manoeuvre, Sir ?

Sri C. V. K. Rao :—I yield to the hon. Lady Member, Sir.

Sri B. Ratnasabhapathi :—The Minister said that he has no objection now. I do not know what has happened on the previous occasion. That day the Minister has not given the reply.

Sri P. V. Narasimha Rao :—I am ready to reply if called upon to do so. I am ready for the voting if it is found that a reply is not called for under the Rules.

Sri B. Ratnasabhapathy :-I am requesting the Deputy Speaker to allow the Minister to reply. Then we can take up the voting as per the Rules. Closure means 'at any time after a motion has been

made, a member may move 'that the question be now put' and unless it shall appear to the Speaker that such a motion is an abuse of the rules of the Assembly or an infringement of the rights of reasonable debate, the question 'that the question be now put' shall be put forth with and decided without amendment or debate'. I am not questionning the interpretation you placed on the last two sentences. Now, the closure was called for last time. Then the Minister said that the voting should be taken after he replied and before the closure.

Sri C. V. K. Rao :—It is a very ticklish question. He has manoeuvred in such an intelligent manner that we have avoided the situation.

Mr. Deputy Speaker :—No accusations.

Sri B. Ratnasabhapathi :—The Minister is prepared to give a reply and take up the whole thing.

Mr. Deputy Speaker :—He says he is prepared for that.

Sri B. Ratnasabhapathi :— Last time the Minister said it is a qualified closure. The Chair must take a decision on the last two sentences of the Rule, viz 'That such motion is an abuse of the rules of the Assembly or an infringement of the rights of reasonable debate'. What has the Government to say in this? Let the Minister, if he is willing, give a reply and let us take a vote. That is my submission. You can give your ruling, Sir.

Sri K. Prabhakara Rao :— The Minister has referred to 'qualified closure'. What it means is, closure is a closure. But that motion can be allowed by the Speaker or not allowed by the Speaker according to the malafides of the situation. If the Speaker feels that the motion is put to prevent a reasonable debate, then he can disallow it. Otherwise, it must be put to vote forthwith. It does not remain in the hands of the mover.

Sri B. Ratnasabhapathi :— The discretion is with the Speaker.

Sri G. Siviah (Puttur) :— On that day, with the Members then in the Assembly I felt that we had enough discussion on the Resolution and that is why I moved the closure motion; but that includes the reply also. Knowing definitely that the Resolution will be debated by this Assembly, I only feel sorry to say, the Minister has sacked the democratic principles inside the House that day for about 15 minutes. That is my feeling, Sir. The way in which he tried to drag on the debate for 10 minutes without disposal makes me feel very much; it pains me much; The Government can accept the Resolution now because ..... .

Sri P. V. Narasimha Rao :— What one should feel is the way in which the closure was moved just 5 or 10 minuts before adjournment of the House: another 3 or 4 members could have been asked to speak, and their names were already there. So, the boot is on the other leg, Sir.

Sri C. V. K. Rao .— The only object is to take a vote and defeat the Government, and the Government would have been defeated then and there but for the dilatory tactics of the Minister.

Mr. Deputy Speaker :— Let him give the reply. We have come to the conclusion that voting was the only alternative, and let us not create another convention today.

Sri P. V. Narasimha Rao :— In that case, we have satisfaction that I was not heard and therefore no responsibility attaches to me.

Mr. Deputy Speaker :— The Minister need not escape like that.

Now, I put the motion to vote.

Sri B. Ratnasabhapathi rose in his seat

Mr. Deputy Speaker :— The Minister said that the closure qualified. I have heard him. You have also spoken. I know the circumstances the other day; you were not here then, Now, this will create another precedence. The question is :

" This Assembly recommends to the Government to direct the Electricity Board not to collect any contribution from the peasants, when extending electricity to their irrigation wells.

The Resolution was declared negatived.

Sri B. Ratnasabhapathi :— I demand division Sir.

The House then divided thus Ayes 38 Noes 72

The Resolution was negatived.

*re* ; SUGGESTING CERTAIN AMENDMENTS TO THE CONSTITUTION

**Sri** Vavilala Gopalakrishnayya ;— Sir, I beg to move :

"This Assembly recommends to the Government to impress upon the Government of India to amend the Constitution so as to confine Foreign Affairs, Defence, Communications, Planning and its co-ordination at States, to the Centre and to greatly enlarge the State List to ensure Federal Structure and real Democracy."

Mr. Deputy Speaker :— Resolution moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, 1937 ఎన్నికల తర్వాత పరిణామాలలో చాలా మార్పులు వచ్చాయి. యథాతథంగా ఆలోచిస్తే మన కాన్‌స్టిట్యూషన్ మొత్తం ఫెడరల్ సిస్టమ్‌గా వుంది. మనం స్వాతంత్ర్యం కావాలని కోరినప్పడు బ్రిటిష్ గవర్నమెంటు ఇండియాకు వచ్చినప్పుడు, ఏ విధమైన రాజ్యాంగం కావాలన్నప్పుడు మన వారు క్లియర్‌గా చెప్పారు. నేను దాని చరిత్ర కొద్దిగా చెబుతాను. ఇండియాకు స్వాతంత్ర్యం కావాలని కోరినప్పుడు ఏ విధమైన రాజ్యాంగం కావాలనేది తేలలేదు. డొమినియన్ స్టేటసా, లేక కంప్లీట్ ఇండిపెండెన్సా అనే వివాదం వచ్చింది. 1927 వ సంవత్సరంలో ఈ వివాదం వచ్చి 1929 వ సంవత్సరంలో జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్‌చంద్రబోస్ సెక్రటరీలుగా, మోతీలాల్ నెహ్రూ ప్రెసిడెంటుగా వుండి

అల్ పార్టీ కన్వెన్షన్ జరిపారు. దానిలో ఫెడరల్ స్ట్రక్చర్ కావాలని, లింగ్విస్టిక్ స్టేట్స్ కావాలని ఒక నివేదిక తయారు చేశారు. దానిని వారు ఒప్పుకొన్నారు, అయితే జవహర్‌లాల్ నెహ్రూగారు, సాంబమూర్తిగారు మేము కోరేది డొమినియన్ స్టేటస్ కాదు, మేము కోరేది సంపూర్ణ స్వాతంత్ర్యం అనే అభిప్రాయంతో ఇండిపెన్‌డెన్స్ లీగ్ ప్రారంభించారు. మీరు 29 వ సంవత్సరం డిసెంబరు ఒకటవ తేదీలోగా ఇండియాకు డొమినియన్ స్టేటస్ ఇస్తామంటారా అది మేము ఆలోచిస్తాం, లేకపోతే తెల్లవారేసరికి స్వాతంత్ర్యం ప్రకటిస్తాం అని చెప్పారు. 1930 జనవరి ఒకటవ తేదీ జవహర్‌లాల్ నెహ్రూ ఇండియాకు పూర్తి స్వాతంత్ర్యం కావాలని ప్రకటించారు. ప్రకటించిన తర్వాత జాతీయోద్యమంలో అనేక మార్పులు వచ్చాయి. సైమన్ కమీషన్ కూడా ఫెడరల్ ఎఫైర్‌గా వుండాలని చెప్పారు, అప్పుడు వీటి పేరు స్టేట్స్ కావు, రాష్ట్రాలు. ఈ రాష్ట్రాలలో వున్న జనం అంతా డెమోక్రటిక్ ఫారమ్‌లో వున్నారు, సంస్థానాల్లో వున్నవారు అటోక్రటిక్ ఫారమ్‌లో వున్నారు. ఈ రెంటిని కలిపి ఫెడరల్ చేయాలనేది వాదం, అప్పుడు వున్న కాంగ్రెసు జాతీయ సంస్థ, ఎలక్షన్స్ వచ్చిన రోజు నుండి పార్టీ అయింది అంతకుముందు జాతీయసంస్థ. వారు స్వాతంత్ర్య పోరాటం చేసినవారు. ఆ రోజు ఆ ఉద్యమం ఫెడరల్ గవర్నమెంటు కావాలని కోరింది. దాని తరువాత వారు చెప్పింది ఫెడరల్ పార్టు రిజెక్ట్ చేసింది. 35 యాక్టు ప్రకారం రాష్ట్రాలకు మనవారు మంత్రులుగా వెళ్లారు స్వాతంత్ర్యం రాష్ట్రాలకు ఎంత వుంది అన్న సమస్య వచ్చినప్పుడు వల్లభవంతుగారు బీహార్‌లో తగాదా పడి, సత్యనారాయణసిన్హా గారు వీరంతా అక్కడ వున్న రాజకీయ ఖైదీలను అండమాన్ నుండి పిలిపించడమా లేదా అన్న సమస్య వచ్చినప్పుడు పిలిపించడం లేదన్న కారణంగా రాజీనామా ఇచ్చిబయటకు వచ్చారు. ఆ తరువాత జాతీయోద్యమం జరిగింది. స్వాతంత్ర్య పోరాటంలో అన్నిటికంటె ముఖ్యమైన రిజల్యూషను ఆగష్టు రిజల్యూషను అని భావిస్తున్నారు. ఆగష్టు తీర్మానంలో ఇండియాకు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని చాలా క్లియర్‌గా చెప్పారు. భారతదేశంలో వున్న రాష్ట్రాలకు సర్వాధికారాలు వుంటాయి, రెసిడ్యుయరి పవర్స్ విత్ ఇన్ ది స్టేట్స్ అని చెప్పారు. రాష్ట్రప్రజలకు సంబంధించిన ఫెడరల్ గవర్నమెంటు కావాలని ఆరోజే కోరటం జరిగింది దాని తరువాత క్రిప్స్ మిషన్ వచ్చింది. వారికి కూడ కాంగ్రెసు క్లియర్‌గా వ్రాశారు. ఆగష్టు రిజల్యూషను మీకు చదివి వినిపిస్తున్నాను.

'The Constitution according to the Congress view should be a federal one with a large measure of autonomy with the federating units and residuary powers vesting in these units.''

ఆ తరువాత ఇండియాకు కాబినెట్ మిషన్ వచ్చింది. ఆ చరిత్ర నేనుచెప్పవలసినఅవసరం లేదు వారు వచ్చినప్పుడు రాజ్యాంగం ఎలాకావాలంటే వారుచెప్పింది ఇది.

''We recommend that the Constitution should take the following basic form : There should be a union of India embracing both

British India and the Indian States which would deal with the following subjects, viz foreign affairs, defence and communications, and should have the power necessary to raise the finances required for the above subjects. The States will retain all subjects and powers other than those ceded to the union ; all subjects other than union subjects and all residuary powers should vest in the provinces."

అని ఆ రోజు స్టేటుమెంటు ఇచ్చారు. దానిమీద కాంగ్రెసు ప్రెసిడెంటుగా మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ గారు 28-4-46 న జవాబు వ్రాసింది ఇది.

"In any event it would be wholly wrong to compel the provinces to function against its own wish. While we agree to the provines having full powers in regard to all remaining subjects as well as residuary powers, we have also stated that it should be open to any State to exercise its option to have more common subjects with the federal union."

దానిమీద ఇంకా ఫర్దర్ సజెషన్ కావాలంటే 12-5-46 న వ్రాసింది ఇది.

"The Constituent Assembly shall follow up a Constitution for a federal union. This will consist of an All India Federal Government and Legislature dealing with foreign affairs, defence, communications, fundamental rights, currency, customs and planning as well as such other subjects as on a closest scrutiny may be found to be intimately allied with them. All the remaining powers shall vest in the provinces or units."

ఆ తరువాత లెస్ యాక్టును తీసుకొని కాన్స్టిట్యూయెంట్ ఎసెంబ్లి ఏర్పాటు చేసి రాజ్యాంగం ఏర్పాటు చేశారు. రాజ్యాంగం ఏర్పాటు చేసినప్పుడు ఇండియా, పాకిస్తాన్ విభజన కాబోయే ముందు వరకూ కేంద్రకు తక్కువ పవర్స్, స్టేట్సుకు ఎక్కువ పవర్స్ కావాలని కోరారు. ఎప్పుడైతే ఇండియా నుండి పాకిస్తాను విడిపోయిందో అప్పట్నుంచి కేంద్రానికి రివర్స్‌లో వచ్చింది. దాని ఫలితంగా ఒక మిత్రుడు ఆంధ్రరాష్ట్రంలో కాన్స్టిట్యూయన్స్ బుక్ వ్రాశాడు. మన కాన్స్టిట్యూషన్ యొక్క నిజస్వరూపం ఏమిటో చెప్పారు వారు పి. రాజేశ్వరరావు అందులో వారు. "Constitution of India, a Survey : Though it is federal in form, it is unitary in content. In certain respects, it is a sort of synthesis of American federalism and French centralism. The type of federation envisaged in the Constitution is rather of Canadian type than of American or Australian type. It may with the British system of Cabinet turn out to be the weakest federation" అన్నారు. రెండు మూడు అటూ ఇటూ కలిపేటప్పటికి వీకెస్ట్ ఫెడరేషన్ అయినదనుకొంటున్నారు కాని వీకెస్ట్ ఫెడరేషన్ అయినదానికన్నా రాష్ట్రాలకున్న అధికారాలు, రెసిడ్యువల్ పవర్స్ సెంటర్‌కు ఇచ్చి సెంట్రలైజ్ చేశారు. రాష్ట్రానికి ఇచ్చిన అధికారాలు ఆర్థికంగా తగ్గాయి. మొత్తంగా సెంటర్‌లో పెట్టుకొన్నారు. పన్నులు వేసే విషయంలో కూడ యూనిఫార్మిటి అనే పేరుతో మా చేతుల్లో వుంచుకొని మేమే వేస్తాం అని తీసుకోవడం జరిగింది. అది ఇట్లాగే నడవాలా అనేది మనం ఆలోచించాలి. కేంద్రానికి ఒక అభిప్రాయం వుంది రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు వుంటే రాష్ట్రాలు స్వాతంత్ర్యం సాధించుకొంటాయని. అందువల్ల ఫెడరల్ గవర్నమెంటు ఇబ్బంది పడుతుందని అనుకొంటున్నారు. రాష్ట్రాల అధికారా

లన్నీ ఆక్రమించాలి అనుకుంటే వస్తుంది కాని రాష్ట్రాల వ్యక్తిత్వాన్ని వారికే వుంచి. అందరనూ సమాన దృష్టితో చూసి ఇండియా మొత్తాన్ని ఒకటిగా కేంద్రం ఆలోచిస్తే ఆ ఇబ్బంది రాదు. దానిమీద మహాజన్‌గారు చెప్పారు. ఆయన కాన్‌స్టిట్యూషనల్ ఎక్స్‌పర్టు. అయితే దురదృష్టం ఏమిటంటే ఆయన డెమోక్రటిక్ సెటప్‌లో లేదు. ఆయన కాశ్మీర్ సంస్థానంలో వున్నాడు. లేకపోతే సుప్రీంకోర్టు జడ్జిగా వున్నాడు అందువల్ల ఆయనకు తెలియక బాగాలేదు అన్నాడు కాని దానికి వ్యతిరేకంగా జవాబుచెప్పిన కాంగ్రెసు సిద్ధాంతపరులు, పెద్దలుచాలా మంది వున్నారు సంతానంగారు ఒకప్పుడు గవర్నరుచేశారు, ఫైనాన్స్ కమీషన్ ప్రెసిడెంటుచేశాడు. ముఖ్యంగా కాంగ్రెసుతరఫున కాన్‌స్టిట్యూషనల్ ఇస్యూస్ వచ్చినప్పుడు ఎక్స్‌పొనెంట్‌గా ఆయన చెప్పినమాటలు మీకుచెబుతాను There is reason to fear that the recent trends of the Indian Constitution as if it were unitary while preserving federal formula are doing great harm to the country and undermining resp-ct for the Constitution which is essential for political stability and growth. A practical unification of the country for policy and finance on account of planning has not resulted in strengthening the all India patriotism. On the contrary, it has given rise to bitter rivalries and exaggerated demands. Mr. Mahajan vaguely refers to the freedom of India. He has not explained how you would deal with it and whether he would continue English as official language of the unitary State of India he has advocated. For that purpose he has insisted on the retention of the language as medium of instruction in the Universities. He should have to face combined revolt of all the linguistic communities. A democratic constitution which ignores reality cannot survive and a unitary State in India may easily disintegrate into a dictatorship as in the case of Pakistan.

రత్నస్వామి కేంద్ర పార్లమెంట్‌లో వున్నారు. ఆయన చెప్పింది అథారిటీగా తీసుకొందాము. ఆయన ఇంకో మాట చెప్పారు.

For from saving the unity of India, centralization would imperil to the point of destroying it. A large country like India covering more than one million square miles with a population of more than 350 million speaking different languages in different regions and professing diffrent objects cannot be ruled by one single Centre. Even a despotic Government like that of the Turks as Burke reminded us had to rule a far-flung territory in a light vein; much more is the case with the democratic Government. Together with unity they will have to ensure .. Decentralized Government is the very essence of the democratic Government. True republicanism, said M. Lord Acton, is the principle of self-government on the whole and in all parts; any executive country can prevail only by the survival of independent countries in a single federalism. In other words, a great democracy must either sacrifice its Government to unitary or preserve by its federalism. Therefore, we shall have to remain a federal state even for prosperity which Mr. Mahajan thinks cannot be done in India under the present Constitution. I think the autonomy of the States encourages enterprise, experiment and competition which in the case of the people as of individuals is the high road to prosperity. A centralized administration, warned a great authority on democratic

government, tends to......it operates of increasingly diminishing public spirit and administration subsists in crystallising at a given moment or at a given point all the disposable resources of the people. It imperils the renewal of the resources: it may ensure victory in the hour of strife, but it gradually releases all the strength; it may help administratively the greatness of the man but it cannot ensure a durable prosperity of the nation.

ఇది యథార్థం అయినది. ఇండియామీద పాకిస్థాను యుద్ధానికి వచ్చినప్పుడు అన్ని రాష్ట్రాలూ వివిధ దృక్పథాలతో వున్నా, విభిన్న హక్కులు అడుగుతున్నా అవన్నీ మరచి యాజ్ ఎ మాన్ నిలబడి ఇండియా మొత్తం ఒకటిగా నిలబడి ఇతరదేశాలనుండి వచ్చిన ఎజిటేషన్ ఎట్లా ఎదుర్కొన్నదో జ్ఞాపకం చేసుకొంటే యూనిటి ఇన్ డైవర్శిటి ఎంత ప్రధానభాగం అవుతుందో బోధపడుతుంది. అమెరికాకూడా మొట్టమొదట స్టేట్సుగా వుండి రాష్ట్రాలుగా యూనిఫై అయింది దానికి ఉదాహరణ మనవి చేస్తాను. వారి ప్రియాంబుల్ లో "We the people of the United States in order to form a more perfect Union, establish justice, ensure democracy, tranquility, provide for the common defence, promote the general welfare and security of every citizen... do ordain and establish this constitution for the United States of America" అని ఉంది. ఈ మాట అన్నప్పుడు రాష్ట్రాలకు సర్వాధికారాలు ఇచ్చి కేంద్రానికి సంబంధించిన శాసనం, కాన్స్టిట్యూషన్ మాత్రం అమెరికా చేసింది. తరువాత సోవియట్ యూనియన్ యొక్క కాన్స్టిట్యూషన్ లోని ఆర్టికల్ 13 లో "The Soviet Socialist Republic is a federal State formed on the basis of a voluntary union of equal Soviet Socialist Republics" అని ఉంది. అని ఫండమెంటల్ లా చెప్పారు. తరువాతవచ్చిన స్టేట్స చూస్తే అవన్నీ ఫెడరల్ గవర్నమెంట్సలో వచ్చాయి కెనడా కాని, ఆస్ట్రేలియా కాని. ఆస్ట్రేలియా చిన్నదేశం, పది ఇరవై లక్షల మందికంటే ఎక్కువ జనాభా లేదు. అక్కడ నాలుగు స్టేట్స సమాన అధికారాలు కలిగిన రాష్ట్రాలుగా వున్నాయి. కెనడా కామన్వెల్తులో వున్నా దానిలో వున్న నాలుగు స్టేట్స ఫుల్ ఎటానమస్ స్టేట్సగా వున్నాయి. హయ్యెస్ట్ ప్రాస్పరిటితో అమెరికాతో సమానంగా వుండటం జరిగింది. అయితే మనది సావరిన్ డెమోక్రటిక్ స్టేట్. "We the people of India having solemnly resolved to constitute India into a sovereign democratic republic and to secure to all its citizens, justice, social and economic and political, liberty of thought, expression, belief, faith and worship equality of status and opportunity and to promote among them all fraternity assuring the dignity of the individual and the unity of the nation in our Constituent Assembly on the 26th day of November 1949 do hereby adopt, enact and give to ourselves the Constitution" అన్నారు.

*[Sri T. S. Murty in the Chair]*

దాని అర్థం ఏమిటంటే స్వతంత్రం ఎవరో ఇచ్చింది కాకుండా మనం ఏర్పాటు చేసుకొన్నదనేది చాలా ప్రధానమైనది. ఇక్కడ రాజేంద్రప్రసాద్ ప్రెసిడెంటుగా వుండగా ఐజన్ హోవర్ ఇండియాకు వచ్చారు, వారు ఇట్లా చెప్పారు. Eisonhover addressed Central Parliament. "You and we from our firstdays have sought by national policy the expansion of democracy.

You and we people of many strange races speaking many languages, worshipping in many ways, have achieved national strength out of diversity. ఆంధ్ర ఉద్యమం ప్రారంభించినప్పుడు కొండా వెంకటప్పయ్యగారు ఒక హెచ్చరిక చేశారు. రాష్ట్రాలను మీరు కోరితే దేశ స్వాతంత్ర్యత పాడై పోతుందని, దేశ ఐక్యత పాడౌతుందని, అంటే దానికి వారు ఒకమాట చెప్పారు. "The danger to the unity of India lies in not forming separate States on linguistic basis." 20 సంవత్సరాల పరిణామాలలో ఒకటి రాష్ట్రాలు కావాలని కోరడం. ఆంధ్ర రాష్ట్రం ప్రథమంగా వచ్చింది. తరువాత రిఆర్గనైజేషన్ ఆఫ్ ది స్టేట్స్ జరిగినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది. అన్ని భాషల వారు అన్ని స్టేట్స్‌గా ఏర్పాటు అయ్యారు. కాని సెంటర్‌లో కూర్చున్న వారు ఎకనమిక్‌గా కాని, పొలిటికల్‌గా కాని తమ చేతుల్లో అధికారం వుంచుకోవడం రెండు విధాలుగా వుంచుకొన్నది. ఒకటి బై కాన్‌స్టిట్యూషన్. ఇంకోటి బై కన్వెన్షన్, ఆర్ బై ఎడాప్టేషన్. ఎడాప్టేషన్ అంటే మనకువున్న హక్కులు తీర్మానంచేసి వారికి ఇచ్చినవి వున్నాయి. కొన్ని శాసనంచేసి తీసుకొన్నవి వున్నాయి. టాక్సెస్ సంబంధించిన యాక్టు చదివితే మన ఆదాయాలన్నీ కేంద్రం పెట్టుకొన్నది. రాష్ట్రాలకు వదిలించి మూడు పాయింట్లే. సేల్స్‌టాక్స్, లాండ్ రెవెన్యూ, మోటారు వెహికిల్స్ ఇలాంటి చిన్నచిన్నవి వేసుకోవడంతప్ప మేజర్‌గా పెరుగుతున్నవాటిలో మనకు ఆదాయం రాదు. దానిలోకూడా నష్టం వచ్చింది. ఇవాళ ప్లానింగ్‌లో స్తబ్ధత రావటానికి కారణం వ్యవసాయం మీద మీరు పన్ను వేయండి అని వారు అంటే ఎక్కడ ఇంకా వేస్తాం అని మనం అంటుంటే అయితే మేము ప్లాను వేయము అని వారు అంటున్నారు. దీనికి కారణం ఏమిటి? ఉన్నటువంటి రిసోర్సెస్ అన్నీ వారు పెట్టుకొన్నారు. ఇండియాకు స్వరాజ్యం వచ్చిన రోజున సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ 150 కోట్ల కన్నా లేదు. ఈ నాడు 1400 కోట్లు అయినది. మొట్టమొదట ఇన్‌కమ్‌టాక్స్ 40 కోట్ల కన్నా లేదు. ఈ రోజు 320 కోట్లకు పెరిగింది. కొన్ని ఎగ్జంప్షన్స్ ఇవ్వటంవల్ల అది మళ్లీ తగ్గింది. కార్పొరేషన్ టాక్స్ ఉంది. కార్పొరేషన్ టాక్స్ స్టేట్స్‌కు రాకుండా ఉండటానికి శాసనం నిషేధించింది. వారు ఒకమాట అన్నారు. కార్పొరేషన్ టాక్స్ అన్నది లేదు. ఇన్‌కమ్ టాక్స్ యాక్టు ఉన్నది. ఇన్‌కమ్ టాక్స్ యాక్టులో ఎక్సెప్ట్ కార్పొరేషన్ టాక్స్ అన్నారు కనుక, దానిని కార్పొరేషన్ టాక్స్ అన్నట్లయితే స్టేట్స్ పూల్‌లోకి పోకుండా ఉంటుంది అనే అభిప్రాయంతో వారు అన్నారు. అందువల్ల ఏమి మార్పువచ్చింది? ఇన్‌కమ్‌టాక్స్ తగ్గిపోతుంది. కార్పొరేషన్‌టాక్స్‌లో 52 లో 40 కోట్ల రూ.లు ఇవాళ 380 కోట్ల రూ.లు ఉన్నది. అందులో మనకు దమ్మిడీ రాదు. రైల్వేస్‌లో—పాసింజర్ అండ్ ఫ్రెయిట్ అని కాన్‌స్టిట్యూషన్‌లో ఉన్నది కాని ఫ్రెయిట్ అన్నమాట మరచిపోయి పాసింజర్స్‌మీద వేసే పన్ను మనకు ఇస్తామని చెప్పారు. ఆ పాసింజర్స్ ఫేర్ మాత్రమే మీకు ఇస్తామని చెప్పి 12 కోట్ల రూ.లు అందరికి పంచటం మొదలు పెట్టారు. ఇవాళ రైల్వేస్‌కు 800 కోట్ల రూ.లు వస్తున్నది. అందులో రాష్ట్రాలకుకూడా రావలసిన అధికారము ఉన్నది. కాన్‌స్టిట్యూషన్ ప్రొవిజన్‌లో రాష్ట్రాలకు రావలసిన సెంట్రల్

గ్రాంట్స్ ఏమిటో చెప్పబడినది. అంకులో ఉన్న ఫ్రెయిట్ అన్నదానిమీద ఇంతవరకు ఏమీ మాట్లాడకుండా ఉన్నారు. ఇది మన రాజకీయపరిస్థితి. రాజకీయంగా చూస్తే - మొరార్జీదేశాయ్‌గారు అక్టోబరు 2 వ తేదీన అమెరికాలో మాట్లాడుతూ ఇలా అన్నారు. Naturally, the problem which did not crop up when the same political party was ruling the whole country, are now facing constitutional tests. అక్కడక్కడ ఫెడరల్ స్పిరిట్ ఉన్నప్పటికీ ఆర్గనైజేషన్‌గా కాంగ్రెస్ ఒకటే పార్టీ అయినందువల్ల వీరు ఎవరైనా కాదన్నప్పటికీ—పైన ఉన్నటువంటి వర్కింగ్ కమిటీలో మాట్లాడుకొని తేల్చుకొనేవారు. ఇండియాలోని రాజకీయ నాయకులలో గొప్పవారైన బి. సి. రాయ్ చనిపోయేంతవరకు బెంగాల్ చీఫ్ మినిస్టర్‌గా ఉన్నాడు. ఆయన ఆనాడు వర్కింగ్ కమిటీలో సెంట్రల్ ఎక్సైజ్ మాకు ఇవ్వాలని అన్నప్పుడు, ప్రభుత్వం చెప్పింది అపోజ్ చేసినపుడు—మూడు సార్లు మీటింగ్ అయినా, ఆ విషయాన్ని వదిలివేశారు. ఆయన చనిపోయిన తర్వాత ఆ బిల్లు తెచ్చారు ఆనాడు ఆర్గనైజేషనల్‌గా వీక్‌గా ఉన్నవారు లొంగిపోయారు. మొదటినుండి జెయింట్స్‌గా ఉండి, తమ రాష్ట్రానికి ఏది కావాలని కోరారో, అది వారు ఉన్నప్పుడు చేయలేదు. 67 ఎలక్షన్ తరువాత వివిధ రాష్ట్రాలలో వివిధ పార్టీలు అధికారంలోకి వచ్చాయి. ఇవాళ రాష్ట్రాలకు కేంద్రానికిఉన్న అధికారాలు ఏమిటి అన్నప్రశ్న వచ్చింది. ఇవాళ సెంట్రల్ గవర్నమెంటులో ఏ రాజకీయపార్టీ అధికారంలో ఉన్నదో, అదే రాజకీయపార్టీ అధికారంలోఉన్న రాష్ట్రాలలోఉన్న వివాదంకూడ కేంద్ర ప్రభుత్వం తీర్చలేని పరిస్థితి వచ్చింది. కృష్ణా, గోదావరి తగాదాలుగాని, నర్మదా తపతీ తగాదాలుగాని ఎందువల్లవస్తున్నవి ? ఎక్స్‌ర్షన్ ఆఫ్ స్టేట్స్ రైట్ కావాలని ప్రతివాడికీ ఉంది. 15 సంవత్సరాలుగా ప్లానింగ్‌కు బయటనుండి డబ్బు వస్తుంటే, ధర్మ చందాలాగా ఇస్తుంటే అవన్నీ తీసుకోగలిగారు. అవి పంచేటపుడు కొన్ని స్టేట్స్‌ను మరచిపోయారు. ఇవాళ స్టేట్సుయొక్క ఆదాయాభివృద్ధి తగ్గిపోయింది మన రాష్ట్రానికి సెంట్రల్ పెట్టుబడిలో ఎంత వచ్చింది ? అది చాలా తక్కువ వచ్చింది. పూజనీయులు అరవిందఘోష్ స్వరాజ్యం వచ్చినరోజు ఆగస్టు 15—1967 న ఆంధ్రయూనివర్శిటీ కాన్వొకేషన్‌కు ఒక ఎడ్రస్ పంపించారు. దానిలో ఆయన ఇలా చెప్పారు— A Union of States and Regional people would be the form of the United India. యూనిటరీ గవర్నమెంట్ ఉండదు; యునైటెట్ గవర్నమెంట్ ఉంటుంది అని చెప్పారు యూనిఫార్మిటీ మాత్రం తేవద్దు, యూనిటీకోసం ప్రయత్నించండి, అది ఎపుడు వస్తుందంటే- రాష్ట్రాలకు సర్వాధికారాలు ఉన్నప్పుడు The old Bengal Presidency has already been split up and Orissa, Bihar and Assam are now self-govering regional people. A merger of the Hindi-speaking part of the Central Provinces and U. P. would complete the process. Annulment of the partition of India might modify, but would not materially alter this result of the general tendency. An Union of States and regional people would be the form of United India. అని చెప్పారు. దేశంలో భాషాయుక్త రాష్ట్రాలు ఏర్పడతాయి ; అవి స్వతసిద్ధం అవుతాయి. ఇంగ్లాండ్ దేశంలో

పోట్లాడటానికి వచ్చినటువంటి పేట్రియాటిక్ యూనిటీ ఎల్లకాలం ఉండేది కాదు. ఆ ఇంగ్లీషు అంతవరకే పనికి వస్తుంది. పేట్రియాటిక్ యూనిటీ వచ్చింది. ఆ పేట్రియాటిక్ యూనిటీతో ఇంగ్లీషు గవర్నమెంట్‌తో పోట్లాడాము. అది జరిగినతర్వాత వివిధ రాష్ట్రాలన్నీ విడిపోతాయి. విడిపోయినతర్వాత ఇవన్నీ ఏకంగా ఉంటాయి. భారతదేశ రక్షణకు అందరూ ఒకటే. ఏ రాష్ట్ర రక్షణ వారు ఒక్కరుగా ఉంటారు, ఇది మీరు మరచిపోతే చాలా ప్రమాదమవుతుంది- అని వారు చెప్పారు. అది ఇవాళ జరుగుతున్నది. కేరళగురించి ఇపుడు ఒక సమస్య వచ్చింది అది ఒక్క కేరళ సమస్యకాదు. ఎవరెవరి రైట్స్ ఎవరికి ఉన్నవి అని-ఎసర్ట్ చేసుకొనేటపుడు ఇవన్నీ బయటపడతాయి. రాష్ట్రాలకు రాష్ట్రాలకు మధ్య వివాదాలు ఉన్నట్లయితే—అందుకు కాన్‌స్టిట్యూషన్‌లో 263 వ క్లాజు ఉంది. స్టేట్‌కు సెంటర్‌కు మధ్య వివాదాలు వస్తే ఎవరెవరికి ఏ హక్కులున్నవనేదానికి-ఒక కౌన్సిల్ వేసి నిర్ణయించాలన్నారు. ఇదివరకు ఆ కౌన్సిల్ ఎక్కడ ఉండేది? ఇదివరకు కాంగ్రెసు వర్కింగ కమిటీలో ఆ కౌన్సిల్ ఉండేది. అక్కడ కూర్చొని మీరంతా అరవకూడదు వెళ్ళిపొండి అంటే వెళ్ళిపోయేవారు. అమెరికాలో కాన్‌స్టిట్యూషనల్ ఇష్యూస్ మీద స్పెషల్ బెంచి నిరంతరం పనిచేస్తున్నది. ఒకస్టేటుకు ఒకస్టేటుకు మధ్య వాటర్ విషయంలో: టెరిటరీస్ విషయంలో. టాక్సెస్ విషయంలో ఎన్నో తగాదాలు వస్తున్నాయి. కోటియా గ్రామాల తగాదామీద సుప్రీమ్‌కోర్టుకు వెళ్ళటం అన్నది—కాన్‌స్టిట్యూషనల్ పాయింట్ మీద వచ్చిన మొదటి తగాదా. ఎవరిది రైట్ అన్నది నేను ఇపుడు చెప్పను. ఇదివరకు ఎందుకు పోలేదంటే కాంగ్రెస్ ఆర్గనైజేషన్ అక్కడ ఉన్నప్పుడు—ఎక్కడైనా అన్యాయం జరిగినప్పటికీ నోరు మూసుకు ఊరుకోమంటే మాట్లాడకుండా ఊరుకొనే పరిస్థితి ఉండేది. మద్రాసుకు ఆంధ్ర రాష్ట్రానికి మధ్య హోసూరు రత్నగిరి సమస్య వస్తే—దానికి సంబంధించిన కాగితాలన్నీ గెజిట్‌లన్నీ మన కళా వెంకటరావుగారు ఇస్తే—పంత్‌గారు మన పాయింట్ నిజమేనని ఒప్పుకొనికూడ—మీలో మీరు ఏదోవిధంగా ఎడ్జస్ట్ చేసుకోకపోతే వీలులేదు: పోట్లాడవద్దు అన్నారు. ఆనాడు వారు మన పాయింట్ ఒప్పుకొన్నట్లయితే వారికి చాలా సమస్యలు వస్తాయి. అది ఇగ్నోర్ చేస్తే సమస్య పోతుంది. ఆనాడు కాంగ్రెస్ ఆర్గనైజేషన్ బలంగా ఉండేది. కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ కూర్చుని నిర్ణయాలు తీసుకోవలసివచ్చేది. ఇవాళ కాంగ్రెస్ ఆర్గనైజేషన్ బలం ప్రతి స్టేటులో అన్ని స్టేట్స్‌లోనూ లేదు. అందువల్ల యీనాడు స్టేట్స్ ఎసర్టు చేసుకోవటం కరెక్టు. ఎసర్టు చేసుకోకపోతే ఎన్నాళ్ళు ఉండాలి? కాన్‌స్టిట్యూషన్ ఎందుకు ఉన్నది? అసలు కాన్‌స్టిట్యూషన్ లోనే అనేక తప్పులు ఉన్నవి వాటన్నింటిని కాదంటున్నారు. ఇవాళ స్వతంత్రపార్టీ వెళ్ళి ఇంకో స్టేట్స్‌తో తన హక్కుకోసం పోట్లాడింది. ఇది యిక్కడ అయితే, Madras State చెపుతున్నారు. Madras Stateలో వాళ్లు list వ్రాసి పంపించారు. Constitution తీసుకొని 250 points మీద—how the Central Government is encroaching upon the State అని ఆదిత్యన్ ఆయన కలిసి ఒక list తయారుచేసి పంపించారు. దాని మీద

యింకా తేలలేదు. ఇవన్నీ ఎప్పుడు తేలేది ? Constitution levelలో తేలాలి గాని organization level లో తేలదు. Constitution level లో తేలాలి అనేటప్పటికి యివన్నీ వస్తాయి. అసలు మొట్టమొదట మన అభిప్రాయం ఏమిటి ? ఇండియాకు రాజ్యాంగం ఏర్పడ్డప్పుడు. పాకిస్తాన్ మనము కలిసి ఉన్నప్పుడు రాష్ట్రాలకు అధికారాలు ఎక్కువ యిస్తాము అన్నారు. ఎప్పుడైతే అది పోయిందో మనకే అధికారం కావాలి అన్నారు అంటే ఏమిటి ? ఆరోజున కాంగ్రెసు అధికారంలో ఉన్నది. కాంగ్రెసుకు ముస్లింలీగ్ కు, ఈ రెండు పార్టీలకు తగాదా వచ్చినది. ఆ తగాదా సర్దుకోడానికి రాష్ట్రాలకు అధికారాలు యిద్దాము అనుకున్నారు. కాని ఎప్పుడైతే వాళ్ళు విడిపోవడం మొదలు పెట్టారో Power Centreలోకి వచ్చినది. Power ఎవరి చేతిలో ఉంచుకోవాలి అని, centre, Powers కావాలని deviation వచ్చి Centre లోకే తీసుకున్నది. ఇది చాల ప్రమాదమైన స్థితి. ఏ Policy అయితే August Resolution అని దేశమంతాచెప్పి కాంగ్రెసుగాని, యింకెవరుగాని మాకు Constitutional హక్కు ఉన్నదని చెప్పుకొని ఆత్మానందం పొందేటటువంటి basis ఉన్నదో ఆ basis గా ఉన్నటువంటి ప్రధానమైన units కు autonomy ఉండాలని ఉన్నది. అది లేనందువల్ల ఏమి అవుతున్నది ? మనమే యిక్కడ చూస్తున్నాము. చీఫ్ మినిస్టర్ గారు ఎన్నోమార్లు centre కు పోతున్నారు. ఇదేమిటి, యిదేమిటి అని అడుగుతున్నారు. అక్కడ National Development Council లో చాల హోరాహోరిగా యుద్ధాలు జరుగుతున్నాయి. Working Committee లోకి పోయేటప్పటికి Congress Chief Ministers అంతా అటు సర్దుకుందాము అనుకున్నారు. కాని సర్దుకోలేని స్థితి వచ్చినది. ఇంక సర్దుకోవటం అసంభవం. ఎందుకంటె ఇతర ప్రజానీకం వస్తున్నది. వాళ్ళ అభివృద్ధి కార్యక్రమాలు వస్తున్నాయి. Centre కు వచ్చిన డబ్బు అంతా ఎక్కడికో అక్కడికి పెడుతున్నారు. తరువాత imbalances maintain చేయడానికి వీలు లేక పోయింది. అదే తమరు చూచారు. India కు వచ్చినది communal తగాదా కాదు. ముఖ్యమంత్రిగారు యిక్కడనే చెప్పారు. ఇది communal తగాదా కాదు. Language తగాదా కాదు. ఎన్నటికైనా తగాదా వచ్చేటట్లయితే imbalances మీద తగాదా వస్తుంది. ఒక State తోటి ఒక State పోట్లాడుతుంది అంటున్నారు. ఇదంతా దేనికి వచ్చింది ? Constitutional గా ఉన్నటువంటి Central powers అన్నీ తమ చేతులో పెట్టుకొని Central Government క్రింది వాటికి వీలు లేకుండా చేస్తున్నా ఎవరైనా, ఎక్కడైనా assert చేసుకోవాలంటే అరవవద్దు అని చెప్తున్నారు. నా అభిప్రాయంలో ఇప్పుడు నంబూద్రిపాద్ తీసుకువచ్చిన సమస్య law and order సమస్య కాదు. నా main point ఏమంటే- Constitutional గా రాష్ట్రానికి ఏమి అధికారం ఉన్నది. ఈ పోలీసుతో ఈ వ్యవహారం చేసుకొనే law and order వీళ్ళకు ఉన్నదా ? Economic aspect వీళ్ళకు ఉన్నదా, taxation వీళ్ళకు ఉన్నదా ? ఇవన్నీ వీళ్ళకు ఉన్నప్పుడు మీరు పై నుంచి మాకు చెపుతామనే పరిస్థితి వచ్చినట్లయితే మేము ఎందుకు చేయాలి ? కనుక యిది తేల్చమంటున్నాడు. ఆ aspect లో అది ప్రధానం వాళ్ళేకాదు,

అన్ని పార్టీలు కూడ-మొన్ననే జరిగింది లోక్ సభలో తప్పకుండా యిది తేల్చుకోవలసిందని లోక్ సభలో చెప్పారు. అంతే కాకుండా Financial administration అని ఒక కమిటిని వేశారు. వారు కూడ చెప్పారు యిది తేల్చేటట్లుగా లేదు. రాష్ట్రాలకు ఎక్కువ డబ్బు వ్యవహారం ఉండకపోతే లాభంలేదు అని. ఇక్కడ మొట్టమొదటగా ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డిగారు ఒక మాట చెప్పారు. ఏమిటి మా పని? మేము అందరం, ఇంజనీర్లంతా కూర్చుని list అంతా తయారు చేస్తాము. Finalise చేస్తాము, మీకు డబ్బు యిస్తారని పంపితే centre కు అధికారం ఉన్నదని, ఏ క్లర్కో ఏ U. D. C. యో తీసివేసి మళ్లీ return చేశారంటే మా కాగితాలన్నీ పోయేటట్లా? అని. Local Administration Conference లో సంజీవరెడ్డిగారు మొట్టమొదట ఉపన్యాసం చేసారు. States కు ఎక్కువ అధికారాలు కావాలని వారు చెప్పడం జరిగింది What he said is correct. I have spoken at the Public meeting I expressed the same before the National Development Council. We have started decentralisation of power because we thought that unless the burden of minor issues are reduced for the State Government it cannot concentrate attention on major issues. Similarly, the Central Government is already burdened with major issues I thought it is better that it should reduce its responsibilities a little and at least in small matters the State Government should be given moving space and as far as possible maximum responsibility should be entrusted to the people. It is a well given principle. Mr. Vavilala Gopalakrishnayya s resolution covers subjects like foreign affairs, defence etc. There are, of course, several other subjects posts, telegraphs, railways, etc , but I do not propose to go into details as to what powers may be given. What all I can say is that if only the Government of India reduces some of its burdens the works will be expedited,
అని వారు చెప్పారు. అందువల్ల యిప్పుడు దేశంలో ఉన్నటువంటి trend- (1) అవసరం, (2) ఆలోచన. దేశంలో ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు యివ్వకపోతే లాభంలేదు. Defence India మొత్తానికి కావలసిందే. అట్లాగే communications. Communications లో railways వస్తాయి. ఇవన్నీ Central Government కు ఉంచి మిగతావన్నీ రాష్ట్రాలకు యివ్వాలి. Planning ఏమిటి? We are wedled to Planning. Planning అక్కరలేదు. అనేవారు కూడ ఉన్నారు. That is a differnce of opinion, Planning ఉండాలని చెప్పిన తరువాత, ఈ planning లో కూడ ప్రధాన భాగం ఉన్నది. ఎవరు plan చేయాలి? Central Government Plan చేసినది. ఇవ్వాళ కూడ మీరు చదివి ఉంటారు. Central Government లో ఒక తగాదా వచ్చినది. అన్నాదురైగారు కూడ చెప్పారు. మీరు plan వేయడమా? డబ్బు ఉన్నది చూసుకొని plan వేయడమా? Plan ఎంతకు కావాలి అని అంటున్నారు, Development వేసి డబ్బు ఎక్కడ ఉన్నది? అంటున్నారు. దానికి రాష్ట్రాలకు అధికారం యిచ్చారా? లేదు. అందువల్ల ఇండియా మొత్తానికి సరిపోయేటట్లుగా plan ఒకటి centre లో తయారుచేసి దానికి కావలసిన implementation, Details States కు ఒప్పచెప్పండి అనేదే యివ్వాళ చాల serious గా Planning

Commission లో జరుగుతున్నది. కారణం ఏమిటి? ఇది వరకు ఉన్నటువంటి Planning Commission set up, దాని వెనుక ఉన్నటువంటి background of administrative set up, constitution set up మారి పోయింది. Political set up పూర్తిగా మారి పోయింది. నేనే కాకుండా సాధారణంగా Central Government కే సర్వాధి కారాలు ఉండాలనే మొరార్జి దేశాయ్‌గారు చెప్పినది. "There was a plurality of parties in power in different States of India. As a result, all decisions will have to be and are being institutionalised to a much greater extent than when the same party in power in centre was in power in all the States. Naturally, the problems which did not crop up when the same ruling party was ruling, the whole country is now facing the constitutional test." అని. అందువల్ల యింక రాబోయే పరిస్థితి — దేశాన్ని ఏకంగా ఉంచలేము. ఐక్యంగా మాత్రం ఉంచుతాము. అది మరచి పోవద్దు. Uniformity లో maintain చేయలేము. Unity ని మాత్రం maintain చేశాము. Unity మాత్రం maintain చేయాలంటే — units అన్నిటినీ సమానమైన గౌరవస్థాయిలో ఉంచి, వాళ్ళకుకూడ సమానమైన అభివృద్ధికి అవకాశాలు యిచ్చి సమానంగా చెప్పుకొనే స్థానం ఉన్నప్పుడే implement చేసేటప్పుడే వస్తుంది. అందువల్ల ఈ resolution ను Central Government కు పంపించమని ప్రభుత్వమును కోరుతూ మిత్రులందరు దీనిని బలపరచాలని కోరుతున్నాను. నాకు యీ అవకాశం యిచ్చిన తమకు నమస్కారములు చెపుతున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి :— అధ్యక్షా, వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రస్తుత పరిస్థితులలో చాల అవసరమైన తీర్మానం తీసుకువచ్చారు. ఆ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. బలపరిచేటప్పుడు యింకో విషయం కూడ చెప్పాల్సిన అవసరం ఉన్నది. ఈ తీర్మానంలో కేవలం foreign affairs defence, communications, Planning and its coordination with states అన్నది కాకుండా ప్రజాస్వామికం, democracy అన్నపదాలకు ఇంకా పరిపూర్ణత నిచ్చే నిర్వచనం యిస్తే బాగా ఉండేదని నేను అనుకుంటున్నాను. Democracy అన్న వ్యవస్థ కొన్ని తరాలనుంచి ప్రపంచంలో చలామణిలో ఉన్నది. దానిపైన అనుభవం వచ్చేకొలది, ఆలోచన పెరిగేకొలది concrete గా ఆ system నకు ఒక రూపం వస్తున్నది. కాని మార్పులేనటువంటి వ్యవస్థ ఏమిటంటే, 5 సంవత్సరాలకుగాని, 7 సంవత్సరాలకుగాని elections జరగడం, ఈ మధ్యకాలంలో ఎన్నికైన వ్యక్తులు అధికారంలోకి వచ్చిన వ్యక్తులు ఒక dictator rule ఏర్పరచడం, ఆ dictator rule కు ప్రత్యేకమైన checks, abuse of power, అధికారాన్ని దుర్వినియోగం చేయడానికి ఉద్యుక్తులైనప్పుడు దానికి కావలసిన protections లేకపోవడం అన్నది ఒక్కటే ఈ వ్యవస్థలో అసంపూర్ణంగా ఉన్నది.

ఈలోపుగా ప్రపంచంలో చాలా దేశాలు యీ రోజున యీ వ్యవస్థను అనుసరిస్తున్నవి. డెమొక్రటిక్ సిస్టమ్‌ను అమలుజరుపుకుంటున్నారు. అన్ని దేశాలలో కూడా యీ వ్యవస్థ పరిపూర్ణంగా లేదనే అంశంపైన దీర్ఘమైన ఆలోచన జరుగు

తున్నది. ఇంపార్టెంట్ పొలిటికల్ థింకర్స్ దీనిపై ఆలోచిస్తున్నారు. అయిదు సంవత్సరాలకుగాని, పదు సంవత్సరాలకుగాని ఒకసారి ఎలక్షన్సు జరుగుతున్నవి. ఆ తరువాత ప్రజలతో సంబంధం లేకుండా అధికారాన్ని దుర్వినియోగం చేసినప్పుడు యింక దానికి మార్గం లేదా? అనే అంశంపై ఆలోచన జరుగుతున్నది. అందువల్లనే కొంతమంది, యీ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ పవర్-డీసెంట్రలైజేషన్, జిల్లాపరిషత్తులు పంచాయితీ సమితులు, బోర్డ్సు అని పెట్టాము. కాని, అది ఒక ఆల్టర్‌నేటివ్ కాదనే ఆలోచన కూడా వున్నది. తమకు తెలుసు-వినోబాభావేగారు, జయప్రకాశ్ నారాయణ్ గారు ఒక సిద్ధాంతాన్ని ప్రబోధించారు. "గవర్నమెంట్ ఆఫ్ గుడ్ మేన్" అనేది ప్రజాస్వామ్యంలో రావడానికి, లేకపోతే, సరిదిద్దడానికి వీలువుంటుంది కనుక యీ వ్యవస్థను స్థాపించాలి అన్నారు. కాని. ఈ వ్యవస్థలో 'గుడ్ మెన్' అనే నిర్ణయానికి రావడానికి మార్గమేమిటో మాత్రం వారు చెప్పలేదు. ఇది ఒక పద్ధతి. రెండవ పద్ధతి—యీలోపల మనకు కొన్ని విషయాలు తెలిసివొచ్చాయి-సెంట్రల్ అమెరికాలోని యురోగె స్టేట్‌లో ఒక కొత్త విధానాన్ని అనుసరిస్తున్నారు. అధ్యక్షుని ఎన్నుకుంటారు. అధ్యక్షునికి సంపూర్ణమైన అధికారాలు వున్నట్లుగా వుంటుంది. రెండు పార్టీలు గాని, ఎన్ని పార్టీలు వున్నప్పటికిని, ఎలక్షన్సులో పార్టిసిపేట్ చేస్తాయి. మెజారిటీ పార్టీ అధికారంలోకి వస్తుంది. మైనారిటీ పార్టీస్ కూడా అధికారంలోకి వస్తాయి. మెజారిటీ పార్టీకి ఎన్ని అధికారాలు వుంటాయో మైనారిటీ పార్టీకి కూడా అధికారాన్ని వినియోగించడానికి అన్ని పవర్స్ ఉంటాయి పంపకం అంతా ఆ విధంగా జరుగుతుంది. దాదాపు పది, పదిహేను సంవత్సరాలనుంచి యీ కాన్‌స్టిట్యూషన్ అమల్లో ఉంది. ఇంతవరకు వారికి ఒడుదుడుకులు రాలేదు. 'ఇది లోపభూయిష్టమైనది' దీనివల్ల యిటువంటి పరిస్థితులేర్పడ్డాయి' అనే ఎసెస్‌మెంటు కూడా జరగలేదు' యీ రోజున యిక్కడ అమలుజరుగుతున్న ప్రజాస్వామ్యం యీ—కాన్‌సెప్టు ఆఫ్ డెమోక్రసీ కేవలం పరిమితమైనది; ఇన్‌ఎడిక్వేట్, వావిలాల గోపాలకృష్ణయ్యగారు యిచ్చిన తీర్మానంలో ఒక ముఖ్యమైన అంశంవున్నది. మన అనుభవం, కేంద్రంలోని అధికారాలు, రాష్ట్రాలకు, జిల్లాలకు యిస్తున్నవి ఈ మొదలైన వాటికి సంబంధించి వారు చాలా డిటెయిల్స్ యిచ్చారు. ఆ డిటెయిల్స్‌లోకి యిప్పుడు నేను వెళ్లడం లేదు. ఒకటి స్పష్టంగా చెబుతున్నాను ఈ నాడు దేశంలోని ప్రతి పార్టీకి ఒక సిద్ధాంతం వున్నది. ప్రణాళికలు ఉన్నవి. ఆయా ప్రోగ్రామ్స్ వారికి వున్నాయి. పాలసీస్ వున్నవి. అన్ని రాష్ట్రాలలోను యీ నాడు కాంగ్రెసు రావడం లేదు. తక్కిన పార్టీలకు అన్నింటికి వారి వారి విధానాలు వారికి వున్నాయి. అటువంటప్పుడు రాష్ట్రానికి వున్న అధికారాలను ఎక్కువచేయకపోతే ఒక ప్రమాదం వున్నదని మనవి జేసుకొంటున్నాను. ఈ రోజున మనకు లేదుగాని—వెస్ట్ బెంగాల్‌లోగాని, యు. పి. లోగాని వచ్చిన సంఘర్షణలు చూసినట్టయితే—రాష్ట్రానికి, కేంద్రానికి వున్న సంబంధాలేమిటో యిదమిద్ధంగా ఏర్పాటు చేయకపోవడంవలన యీ సంఘర్షణలు వస్తున్నవి. ఇవి ఇదమిద్ధంగా లేనప్పుడు కేంద్రంలో ఒక పార్టీ, రాష్ట్రంలో ఒక పార్టీ వున్నప్పుడు తప్పకుండా

సంఘర్షణ వస్తుంది; ఇది ప్రమాదకరమైన పరిస్థితులకు దారి తీయడానికి అవకాశముున్నది. అందువల్ల .... .

శ్రీ ప్రగడ కోటయ్య :— దేనిలో సంఘర్షణ వస్తుందో చెబితే బాగుంటుంది ఊరికే సంఘర్షణ వస్తుందనేకంటె.

శ్రీ బి. రత్నసభాపతి :— ఇది కోటయ్యగారికి తెలియని విషయమేమీ కాదు. పాలసీలు వున్నాయి; నిర్ణయాలు వున్నాయి; ఆచరణ విధానమున్నది ... దేనిలోనైనా సంఘర్షణరావడానికి అవకాశమున్నది. వారికి తెలియని విషయమేమీకాదు దేశంలో స్ట్రయిక్స్ జరుగుతున్నవి. ఈ స్ట్రయిక్స్‌పట్ల ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్క దృక్పథం వున్నది. ఇలాగే అనేక విషయాలకు సంబంధించి అనేక దృక్పథాలు వున్నాయి. భేదాభిప్రాయాలున్నాయి కనుక సంఘర్షణ రాకతప్పదు. ఎడ్యుకేషన్‌కు సంబంధించి సెంటర్ పాలసీ, లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేసే విధానం యివన్నీ వున్నాయి. కేరళ రాష్ట్రాన్ని తీసుకోండి. ఈ విషయాలన్నీ వున్నాయి. రాష్ట్రానికి వున్న దృక్పథం ప్రకారంగా నడవాలా; కేంద్ర ప్రభుత్వ పాలసీ ప్రకారం నడవాలా అనే విషయం వున్నది. వచ్చే రోజులలో అన్ని రాష్ట్రాలలోను కాంగ్రెసు వస్తుందని అనుకోవడానికివీలు లేదు. అటువంటప్పుడు ప్రత్యేకించి రాష్ట్రానికి వున్న అధికారాలేమిటి? కేంద్రానికి వున్న అధికారాలేమిటి? అనేది విభజన జరిగితే తప్ప ప్రజాస్వామ్యం పటిష్టంగా అమలు జరగదనే భావం ఒకటి వస్తున్నది.

తరువాత, యింకొక విషయమున్నది. పంచాయతీరాజ్‌ను ఏర్పాటు చేసుకున్నాం. ఈ పంచాయితీరాజ్ కూడా సక్రమమైన పద్ధతిలో జరగడంలేదు. పరిపాలనలో, ప్రజాసామాన్యానికి, పార్టిసిపేషన్‌కు ఎక్కువ అవకాశం వుండాలనే వుద్దేశంతో యిది ప్రారంభించడం జరిగింది. కాని, ఆచరణలో జరుగుతున్నది ఏమిటి? ఒకవైపున ప్రజల పార్టిసిపేషన్‌కు ఎక్కువ అవకాశాలు వుండాలి అంటూనే మరొకవైపున అందుకు అవకాశం లేకుండా ప్రతిబంధకాలు ఏర్పడుతున్నవి. అందువలన, మొదట ప్రజాస్వామ్యం అనే కాన్‌సెప్ట్‌కు యీ రోజున మనం కాంక్రీట్‌గా నిర్వచనం యివ్వవలసి వుంటుంది. ఇతర దేశాలలో యీ అనుభవం అనేక రకాలుగా వున్నవి. ఫెడరల్ స్ట్రక్చర్ యిచ్చినప్పటికి, ఫెడరల్ గవర్నమెంట్ అయినప్పటికి—ఫ్రాన్స్ వంటి దేశాలలో, మిగిలిన దేశాలలో అనుభవమేమిటో మనం చూస్తూనే వున్నాం. ఈ రిజల్యూషన్‌కు సంబంధించిన వివరాలన్నీ గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. నేను ఆ డిటెయిల్స్‌లోనికి వెళ్లడం లేదు. కాని, రాష్ట్రానికి వున్న ఫినాన్షియల్ రిసోర్‌సెస్ వెళ్లిపోతున్నందువలన రాష్ట్రంలో ఖర్చు పెట్టడానికేమీ వీలులేకపోతున్నది. అందువలన, యిటువంటి పరిస్థితులలో యీ రిజల్యూషన్‌కు ఎక్కువ ప్రాధాన్యత వున్నది. ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :— అధ్యక్షా, ఈ రోజున, యీ రిజల్యూషన్‌ను వ్యతిరేకించడంలో........ఒక దృక్పథంతో నేను చెప్పడమేగాని, యింకొకటేమీ కాదని మనవిజేస్తున్నాను. ఎవరు ఎన్ని చెప్పినప్పటికీ కూడా భారతదేశం

ముందుకు వెళ్లవలసినదే. భారతదేశ సంరక్షణ అవశ్యం. ఈ రెండు దృక్పథాలతోనే మన జీవనం, మన రాజకీయ విధానం వుండవలసివుంటుంది. ఇది నేను చెప్పినప్పుడు —యిందాక వావిలాల గోపాలకృష్ణయ్యగారు అన్నారు—రాష్ట్రాలు కూడా ఎక్కువ బలంగా వుంటే, మనం పాకిస్తాన్ పైకి, యుద్ధానికి వెళ్లినప్పుడు అందరం ఒక్కుమ్మడిగా వెళ్లలేదా ? కాబట్టి యిందులో ఏమి ప్రమాదం లేదు, అన్నారు. నేను సూటిగా వారికొక ప్రశ్న వేస్తున్నాను 1962వ సంవత్సరం చైనా మనపైకి దండెత్తివచ్చినప్పుడు—అంతకుముందు ఇంజినీరింగు ఎక్స్‌పర్ట్ కమిటీనొకదానిని ఏర్పాటుచేసి ఆ బోర్డరులో రోడ్లు వేయమంటే ఆ డబ్బును అంతా వారు స్వాహా చేశారుతప్ప రోడ్లు వేయలేదు; తత్ఫలితంగా మన సైనికులకు ఆహారపదార్థాలు మొదలైనవి విమానాలలోనుండి పాకెట్స్‌గా క్రిందకు పడవేయవలసిన దుస్థితి ఏర్పడిన విషయం మనకందరకూ తెలుసు. జాతీయ జీవనంలో మనం అనుభవించిన ఒక విషమపరిస్థితి యిది. అనేక వేల చదరపు అడుగులు చైనావారు ఆక్రమించుకుని ముందుకు వస్తుంటే మనం ఏమీ చేయలేని దుస్థితిలో పడిన సంగతి మనకు తెలుసు. దీనిని వ్యతిరేకించడం వ్యక్తిగతంగా కాదు. నేను ఒక దృక్పథాన్ని మీముందు వుంచుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— చైనావారు వేయలేదు అంటున్నారు. సెంట్రలు గవర్నమెంటు వేయలేదా, స్టేటు గవర్నమెంటు వేయలేదంటారా ?

శ్రీ ఎ. మాధవరావు :— సెంట్రలు గవర్నమెంటువారు ఎక్స్‌పర్టు ఇంజనీరింగు కమిటీని పెట్టి లక్షలాది రూపాయలిచ్చి రోడ్లు వేయమనిచెబితే వేయకుండా పోవడమే కాకుండా, ఆ డబ్బు స్వాహా చేస్తే. ఎయిరోప్లేన్స్‌లోంచి ఫుడ్ పాకెట్స్ మనం వారికి వేస్తే—మనం ఆనాడు ఓడిపోయిన సంగతి మనకు తెలుసు. వేలాది చదరపుమైళ్లు యీనాడు భారతదేశంనుంచి పోతున్నది. ఎవరికి ఏమి కోపం వచ్చినప్పటికీకూడా ఆనాడు పార్లమెంటులో యీవిషయంగురించి అడిగినప్పుడు ప్రధాని నెహ్రూ ఎ బ్లేడ్ ఆఫ్ గ్రాస్ కూడా ఇక్కడ మొలవదు అన్నారు. అటువంటి భావంతో యీదేశాన్ని పరిపాలిస్తే చాలా విపరీత, విషాద పరిస్థితులు వస్తాయి. వాటి పరిణామాలే యీనాడు విషపూరిత భావాలతోనిండి యీనాడు యావద్భారతదేశంలోను, రాష్ట్రాలలోను వున్న విషయం మనకు తెలుసు. రాష్ట్రాలు రాష్ట్రాలుగా పరిపాలించే పరిస్థితిగా వున్నట్లయితే ఫరవాలేదు. ఈనాడు రాష్ట్రాలను పరిపాలించే వ్యక్తులందరికీకూడా మిగతా పాశ్చాత్య దేశాలనుంచి—ఎక్స్‌ట్రా టెరిటోరియల్ లాయల్టీస్‌తో కూడుకునివుండటంకూడా యీనాడు మనం చూస్తున్నాము. డి. ఎం. కె. పార్టీ మదరాసును పరిపాలిస్తున్నది. ఈనాడు కమ్యూనిస్టుపార్టీ కేరళను పరిపాలిస్తున్నది. ఇవి పాలించేటప్పుడు వాటి నినాదాలు ఏమిటి? ఈ నినాదాలవల్ల జాతీయభావం ఎంతవరకు దెబ్బతగులుతున్నది? ఈనాడు వారుచేసే ప్రతిచిన్నపనికూడా యీ దృష్టితో ఆలోచించాలి. డి. ఎం. కె. వారు మదరాసు మదరాసువారికే అనేది కాకుండా యావద్భారతదేశాన్ని కూడా మేమే పరిపాలించాలనే నినాదం వరకూ పోయిన సంఘటనలు మనకు తెలుసు. ఈనాడు డి. ఎం కె. వారు పరిపాలించేటప్పుడు వారి భావాలు

మార్చుకోవచ్చు. జనసంఘంవారు ఇప్పుడు మారుతున్నారు. అంతకుముందు కేవలం హిందువులకు సంబంధించి వుండేవారు అంటూవుంటారు. డి. ఎం. కె. వారు ఎలక్షన్సులో గెలిచేటప్పుడు వారు ఎకనామిక్స్ పాలసీలమీద, ఇతర్రా లోకల్ ఇంటరెస్ట్సువుంటే వాటిమీద గెలిచినట్లయితే ఫరవాలేదు. మరో కారణం ఏదైనా అయితేమాత్రం డిఫికల్టీ వస్తుంది. ఈనాడు డి. ఎం. కె. వారు టామిల్ నాడ్ ఫర్ తమిలియన్స్ అండ్ సౌత్ ఇండియా ఫరజ్ అనే దృక్పథం అయితే ఇది వార్ పాత్ అంటారా, కాదంటారా? సెంట్రల్ అండ్ ప్రావిన్షియల్ రిలేషన్‌షిప్స్‌లో వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పడంలో యీనాడు అక్కడవున్న ప్రావిన్షియల్ గవర్నమెంటువారు ఒక పంథాను ఆలోచించదలచు కున్నప్పుడు, సెంటరులో కాంగ్రెసు గవర్నమెంటు అయినందువల్ల యిబ్బందులు చేస్తున్నారు అన్నారు. అంత మాత్రంలో అయితే నేను వారితో ఏకీభవించుతాను. అయితే, ప్రతి క్షణంలో కూడా ఇదే జరుగుతున్నది. Is it becoming a pocket for Communist Government with extra-territorial loyalties? Since there must be a definite policy I am putting it before the Assembly? ఈనాడు కేరళలో లెఫ్ట్ కమ్యూనిస్టులు— ప్రబలంగా వున్నవారు— రైట్ కమ్యూనిస్టులు కొంత మంది, మిగతావారూ వున్నారు. ఇటీవల చైనా ఎంబసీ నుంచి జాబులు కేరళకు వెళ్లడం, మనం చదివాము. వారు పరిపాలించడంలో జీవితవిధానంలో మార్పుకోసం లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు లాగ పరిపాలించడమా లేక విపరీత పరిస్థితులలో దీనిని ఆలోచించడమా? ఏ వ్యక్తికైనా ఏ ఒక్క అంగంలో దెబ్బ తగిలినా బాధపడేది ఎవరు? అట్లాగే దేశం మొత్తంలో ఏ ప్రాంతంలో దెబ్బ తగిలినా మొత్తంమీద వచ్చే లాభనష్టాలు భరించవలసినవారెవ్వరు? కాలులో ముల్లు గుచ్చుకున్నా తల వరకు ఆ వార్తవెళ్లి — ఆ స్పర్శాజ్ఞానం మనిషికి వుంటుంది కదా?. ఈ నాడు కేరళలోగాని, ఎక్కడైనాగాని జాతీయవిధానంలో ఒక ముప్పు వచ్చేటప్పుడు మొత్తం భారతదేశమంతటికీ వస్తుంది. భారతదేశానికి ఎప్పుడుకూడ బానిసత్వం లోనే జీవితాలు నడిచిపోయాయి. యీ నాటికీ సెల్ఫ్ గవర్నమెంటు, కాన్‌స్టిట్యూషను వచ్చినప్పటికీ కూడ యీ నాడు మానసిక బానిసత్వం కూడా ఏర్పడి వున్నది. కాన్‌స్టిట్యూషను వున్నది. దానిని నడిపే విధానంలో తప్పులు వుంటే వుండవచ్చు కాని కాన్‌స్టిట్యూషనులో తప్పుఏమిటి? కాన్‌స్టిట్యూషనులో తప్పు లేనప్పుడు జరిపే విధానంలో తప్పులు వుంటే ఎవరూ ఏమీ చేయలేరు.

మిస్టర్ చైర్మన్ :— కాన్‌స్టిట్యూషను జరిపే విధానంలో లోపాలు వుంటే వచ్చేది రివోల్టే కదా.

శ్రీ ఎ. మాధవరావు :— రివోల్టు అనేది మానసికంగా వచ్చేది. పరిపాలనా విధానంలో ఎవరైనా లోటుపాట్లు చూచి, ఆ అభిప్రాయాలను ప్రజల మనుగడలకు దూరంగా వుంచే పరిస్థితులు వున్నట్లయితే ఆనాడు రివోల్టు రాక తప్పదు. ఇక్కడ మనకు యింకా రాలేదు. మనవారు-మన నెత్తురులోనే వ్యక్తికి సమాజానికి వుండే సంబంధం పుట్టుకతోనే అలవాటు చేసినందువల్ల యీనాడు యింకా రాలేదు, లేకపోతే ఎప్పుడో వచ్చివుండేది,

శ్రీ సి. వి. కె. రావు :— మనం రివోల్టు చేసే యీ దశలోకి వచ్చాము. ఇప్పుడు రివోల్టు చేసేశక్తి వున్నదా లేదా — అది చెప్పమనండి.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ ఎ. మాధవరావు :— ఈనాడు నాగాలాండు వుంది. వెస్ట్ బెంగాల్ వుంది, కేరళవుంది, తమిళనాడు వుంది. అస్సాము బార్డరులో 20 మైళ్ల దూరంలో నాలుగైదు మైళ్ళ వెడల్పున చైనా బోర్డరు వుంది. అస్సామును ఏ సందర్భంలో అయినా కట్ చేయదలచుకుంటే ఒకటిన్నర నిమిషంలో మనకు మనకు వేరుచేసేయవచ్చు. ఈ విషయం మనం గమనిస్తే హృదయ ఆవేదనతో తప్ప యింకొక విధంగా మాట్లాడడానికి వీలులేదు. ఈనాడు బ్రిటనులోవలె మన దేశంలో కూడా రెండుపార్టీలే వుండి, దేశీయభావం కలిగిన పార్టీలే అయితే — దేశమే మనకు ముఖ్యం, ఏ సందర్భంలో అయినా దేశాన్ని భక్తితో కొలవాలి అనే వ్యక్తులు వుంటే ఫరవాలేదు. ఈనాడు అది లేదు యిక్కడ. మన దేశంలో వివిధములైన ప్రకృతి కలిగిన వ్యక్తులు వున్నారు. ఇక్కడ పాకిస్తానుకు సంబంధించి ఏమి పనిచేస్తున్నారో జాతీయ ప్రయోజనం దృష్ట్యా చెప్పడానికి లేదని ముఖ్యమంత్రిగారు అన్నారు. నాగాలాండ్‌లో విదేశ మిషనరీలవల్ల ఏమి జరుగుతోందో తెలుస్తూనే ఉంది. యావద్భారతదేశం అంతా చూస్తే, we should not use that language, but if you permit me to use that language, our mother land is being raped...

Sri C.V.K. Rao :—It is unparliamentary.

Mr. Deputy Speaker :—I am not allowing that.

Sri C.V.K. Rao :—I am surprised that with all his background a Jansangh leader is using that language.

Mr. Deputy Speaker :—He should not use that language.

Sri A. Madhava Rao :—That is why I said 'if you permit me to use that language.' జాతీయ భావమనే దృష్టితో మనం అసలు ఆలోచిస్తున్నామా అనేది ప్రతి వ్యక్తి ఆలోచించవలసి ఉన్నది జనసంఘపార్టీ దృష్టితో నేను చెప్పడం లేదు. వాస్తవిక విషయాలు సమగ్రంగా చూడాలి. నన్ను ఎవరూ అపార్థంచేసుకోకపోతే — కమ్యూనిస్టుపార్టీ వెస్టుబెంగాలులో అధికారంలో ఉన్నది. అది శ్రీకాకుళం వరకు వచ్చింది. శ్రీకాకుళం నుంచి నెల్లూరు, బుచ్చిరెడ్డిపాలెం వరకు వచ్చింది. కేరళకు పోయింది. ఇదంతా మనం చూస్తే, ప్రతిఒక్కరు కూడా జాతీయదృష్టితో ఆలోచించడం లేదు. మన రాజ్యాంగంలో పార్లమెంటరీ సిస్టం అన్నీ ఉన్నాయి. అమెరికాలో ఫెడరల్ సిస్టం ఉందని అన్నారు. వారి జీవనంలోనే ఒక మలుపు ఉన్నది. దానికి అనుగుణంగా వారి రాజ్యాంగం పద్ధతి ఉంది. ప్రతి జాతి అదేమాదిరిగా ఉన్నది. చదువు చెప్పే పద్ధతి, సంస్కృతి అదేమాదిరిగా ఉంది. బ్రిటన్‌లో కాని, అమెరికాలో కాని, వారి దేశానికి సంబంధించిన విషయాలలో ఎంత పట్టింపు, ఎంత అభిమానం? మనం ఇంటర్నేషనలిజం పేరుతో ఇంకా దిగజారిపోతున్నాము. రాష్ట్రాలకు ఏ పవర్స్ కావాలనేది ఈ దృష్టితో మనం ఆలోచించాలి. ఎక్కడనుంచో అప్పు

తెచ్చుకుంటున్నాము. ఏదో విధంగా పట్టు వస్తూనే వుంది. ఐనా మనం ఆదర్శప్రాయమైన పద్ధతిలో చేసుకోలేకపోతున్నాము. డిఫెన్సు, కమ్యూనికేషన్లు, ప్లానింగ్ మాత్రమే యూనియన్ సబ్జక్టులంటే అన్నీ అందులోనికే వస్తాయి. ఇంకా కంకరెంటు సబ్జెక్టులున్నాయి. "This Assembly recommends to the Government to impress upon the Government to amend the Constitution so as to confine foreign affairs, defence, communications, planning and its co-ordination with States to the Centre and to gradually enlarge the State list to ensure a federal structure and real democracy," రాజ్యాంగం 20 సంవత్సరాలు అమలు చేసిన తరువాత అనుభవంలో మరొక మాదిరిగా ఉంది. మన అభిప్రాయాలు మార్చుకోవలసి వస్తోంది. ఇటీవలనే కాంగ్రెసు అధ్యక్షులైన నిజలింగప్పగారు యూనిటరీ గవర్నమెంటు కావాలన్నారు. వారే కావాలంటే రాజ్యాంగంమీద నమ్మకం పోయింది కాబోలు అనుకోవచ్చు. అనుభవంలో ఎవరి అభిప్రాయాలు వారు చెబుతూంటారు. నాకు రాజ్యాంగం కావాలంటున్నాను.

శ్రీ సి.వి.కె. రావు :—ఇదిగో, రాజ్యాంగం ఇస్తున్నాను.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—ఏమి కావాలో చెప్పకుండా ఉపన్యాసం చేస్తున్నారు.

శ్రీ ఎ. మాధవరావు :—రావుగారిచ్చిన పుస్తకం కావాలి. ఆదర్శప్రాయంగా నడిపి జాతీయ జీవనాన్ని సమగ్రంగా చేయాలి రాజ్యాంగాన్ని పదేపదే సవరిస్తూపోవడంవల్ల రాజ్యాంగంమీద నమ్మకంపోయిందని చెప్పాలి. అమెరికాలో రాజ్యాంగం సవరణ కాలేదు.

డాక్టర్ టి.ఎస్. మూర్తి :—అసలు కాలేదంటే ఎట్లా? అక్కడకూడా చాలాసార్లు మారింది.

శ్రీ ఎ. మాధవరావు :—మన రాజ్యాంగం మారినన్నిసార్లు మారలేదు.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—దబాయించి స్టేటుమెంటు చేస్తే నేను చెప్పలేను.

శ్రీ ఎ. మాధవరావు :—అదే చేయవలసింది—కోర్టులోను, శాసనసభలోను కూడా. రాజ్యాంగంలోని పరిస్థితులు సమాజాన్ని దెబ్బకొట్టినప్పుడు మార్పులు చేశారు. రాజ్యాంగం ఉండినా ఉండకపోయినా, ఒకే దృక్పథంతో కార్యకలాపాన్ని నడిపే పద్ధతి ఉండాలి. జాతీయ జీవనాన్ని దెబ్బకొట్టే పద్ధతిలో ఏదీ ఉండకూడదు, అది ఉండడానికి రివోల్టు అవసరం. మిగతా వాటికి కాదు. ఒరిస్సావారు వెళ్ళారు అన్నారు, కేరళవారు, మద్రాసువారు వెళ్ళినా ఫరవాలేదు. ఎక్కడకు పోతారు? ఎవరైనా, ఎంతమంచి ప్రభుత్వం వచ్చినా, జాతీయ జీవనానికి దెబ్బకొట్టే పరిస్థితి ఐతే ఎంతమాత్రం సహించరాదు. దానిపై దెబ్బతీయవలసిందే. మన దేశంలో మెంటల్ థ్రోంబోసిస్ ఉందా, లేదా చెప్పండి. కాశ్మీరు, వెస్టుబెంగాలు నాగాలాండు సమస్యలు ఏమిటి? మొత్తం కేరళలోని పరిస్థితులు ఏమిటి? ఎకనామిక్ పాయింట్

ఆఫ్ వ్యూలో చర్చించవచ్చును. వాస్తవిక పరిస్థితి ఏమిటి? నిజానికి రాష్ట్రాలకు పవర్స్ లిమిటెడ్‌గా ఉండడమే మేలు. గజనీమహమ్మదు సోమనాథపురానికి వెళ్లినప్పుడు మన వారికి జయించే శక్తి ఉన్నప్పటికి రాజు పరిపాలించే వాడు, వానికి ఎదురుగా పోకూడదనే దృష్టితో లొంగిపోయిన పరిస్థితి ఉన్నది. ఇది భారతదేశ పద్ధతి. అటువంటి పరిస్థితులలో నడుస్తున్నాం. అటువంటప్పుడు మనలో ఉన్న వాస్తవ జీవితాన్ని అర్థం చేసుకోకుండా ఏదో ఎకనామిక్ దృష్టితో చూస్తే అది తప్పకుండా దెబ్బతీస్తుంది. దానివల్ల పరిణామాలు ఎక్కువ వస్తాయి. ఈ రోజు ఒక చిన్న మాట చెబుతున్నాను. ఏమీ లేకుండా ఉంటేనే కేరళలో ఈ రోజు ఏ సందర్భంలో చెప్పినప్పటికికూడా సెంట్రలు గవర్నమెంటు వారు వ్రాసినటువంటిది మేము చేయడంలేదని అన్నారు. రేపు యుద్ధం వస్తుంది. చైనా ఢిల్లీవరకు వస్తారు. వచ్చినప్పుడు మేము చేయడంలేదని రాష్ట్రప్రభుత్వం మాకు ఫరవాలేదని అంటే ఎలా ఉంటుంది? ఇది మనం వాస్తవ దృష్టితో చూస్తూఉంటే ఒకవేళ మనం చెప్పేటటువంటి రాజనీతి ఎట్లా ఉన్నప్పటికి ఒకటే దృష్టి కనిపిస్తుంది. ఇక్కడ ఉన్న మొలకలు వృక్షాలయినతరువాత జాతీయ మొలకలు కాకుండా పరతంత్రమైన మొక్కలు అయినప్పుడు ఏమవుతుంది? దీనినిబట్టి ఒకటి చెప్పదలచుకున్నాను, మనకు కావలసినది ఏ ప్రాతిపదిక అయినప్పటికి డబ్బు వచ్చే ప్రాతపదిక అయితే సపోర్టు చేయవలసినదే. సమాజ జీవనానికి ఎన్నయినా ఒప్పుకోవలసినదే. అయితే ఏ సందర్భంలోగాని ఒక రాష్ట్రం టూమచ్ అటానమీ ఉండడం టూమచ్ ఫెడరల్ ఉండడం దేశానికి సంబంధించినంతవరకు వ్యతిరేకమయిన భావం. అమెరికా వేరు. ఇంగ్లండు వేరు. అమెరికా రిపబ్లిక్ పెట్టుకుంటే ఇంగ్లండు పాత బూజుపట్టిన మోనార్కీ పెట్టుకున్నారు. కాబట్టి దేశానికి ఏది మంచిదో ఆలోచించండి. ఆ పద్ధతిలో కాకపోతే ఈ రిజల్యూషనును ఆపోజు చేయవలసి ఉంటుంది.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—నేను శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆమోదిస్తూ సపోర్టు చేస్తున్నాను. మిత్రులు మాధవ రావుగారు చాలా దీర్ఘమైన ఉపన్యాసం చేశారు. అయితే వారు చాలా తెలివైనవారు కనుక కన్విన్సింగ్‌గా ఉంటుందని చాలా శ్రద్ధగా విన్నాను. వారు ఎంత సేపు చెప్పినా దేశం యొక్క రక్షణ, రక్షణ, రక్షణ గురించి మాట్లాడారు కాని స్టేట్సు సెంటరు మధ్య ఉండే అనేకమైన యితర విషయాల గురించి చర్చించడం లేదు. వావిలాలగారు పెట్టిన రిజల్యూషనులో డిఫెన్సు, ఫారిన్ ఎఫెయిర్స్ సెంటరుకు ఉండవలసినదని ఉండనే ఉంది. దేశ రక్షణకు సంబంధించిన అధికారాలు సెంటరుకు ఉండాలి. అవింతా తప్పకుండా అమలు పరచవలసినదే. ఎవరికీ ఏ విధమైన ఆక్షేపణ లేదు. కాని కాన్స్టిట్యూషను వ్రాసుకున్నప్పుడు ఉద్దేశ్యం ఏమిటంటే దేశరక్షణ ఒకటే మనస్సులో పెట్టుకో లేదు. కాని దేశ రక్షణ కోసం ప్రజలను ఒకచోట రెజిమెంటేషనులో పెట్టి ప్రస్తుతం చైనాలో జరుగుతున్నట్లు రోజు రోజు జీవన ప్రమాణం క్రిందికి తగ్గిపోయే పరిస్థితిలో దేశరక్షణ అంటే ఉన్న విషయం దృష్టిలో పెట్టుకోవాలి. కడుపులు

మాడుతున్న ప్రజలు దేశ రక్షణ ఏమి చేస్తారు? లోపల అసంతృప్తి బయలుదేరి నప్పుడు దేశరక్షణకు రమ్మంటే ఎట్లా వస్తారు? ఇక్కడ జరుగుతున్న సెంటరు స్టేటు రిలేషన్సులో జరుగుతున్న అన్యాయం అక్కడే ఉంది ఫెడరేషను ఏర్పాటు చేసుకున్న తరువాత రెసిడ్యువలు పవర్సు ఏమి ఉన్నాయో చెప్పలేని పరిస్థితి ఉంది. తుణ్ణంగా లిస్టు తయారు చేశారు. మిగిలిన పవర్సు చాలా తక్కువ. అనేక సందర్భాలలో రెసిడ్యువల్ పవర్సు స్టేటుకు యిస్తారని మొట్టమొదట స్వరాజ్యం రాక ముందు అన్నమాట నిజమే. అది తీసిపారేశారు. ఏమయినా లిస్టులో లేనివి ఎనాక్టుమెంటు చేయాలంటే సెంటరుకే అధికారం పెట్టుకున్నారు, స్టేటుకి అధికారం పెట్టుకోలేదు. ఆ పేరుతో ఏ ఎనాక్టుమెంటు చేసినా చెల్లుతుంది. ప్లానింగు అనేటటువంటి పేరుతో చేతిలో అధికారాలను తీసుకుని ఇండియాకి వరల్డ్ బ్యాంకు పరిస్థితులు తయారు చేశారు. ఈరోజు ఫారిన్ ఎక్స్‌చేంజి కావాలంటే ఏమి గతి? మాక్నమారాకు బ్రహ్మారథం పట్టవలసిన పరిస్థితి, రెడ్ కార్పెట్ పరచవలసిన పరిస్థితి తెచ్చారు. దానికోసం గౌరవం పోగొట్టుకోవలసిన పరిస్థితి వచ్చింది. ప్లానింగు చేతిలో పెట్టుకుని డబ్బుకోసం రాష్ట్రాలు కేంద్రాన్ని బెగ్ చేసే పరిస్థితి ఉన్నప్పుడు స్టేట్సుకు ఉన్న అటానమీ ఏమిటి? ఏ విధముగా యిక్కడ ఉన్న జీవన ప్రమాణాన్ని వృద్ధిచేయడానికి అధికారాలు పనికి వస్తాయి? ఇది ఫండమెంటల్ తింగ్. ప్రజలయొక్క సౌభాగ్యానికి కాకపోతే ఎందుకోసం రాజ్యాలు ఏర్పడ్డాయి? ఇది చాలదన్నట్లు 5వ ఫైనాన్సు కమిషను రిపోర్టు చూస్తే రిజర్వు బ్యాంకు నుంచి ఓవరు డ్రాఫ్టు బాగా చేస్తున్నారు. కనుక సెంటరునుంచి ఫైనాన్షియల్ అడ్వయిజర్‌ని ఫైనాన్సు డిపార్టుమెంటులో డబ్బు సరిగా ఖర్చు చేస్తున్నారో లేదో చెక్ చేయడానికి చెక్‌గా పెట్టవలసినదని అన్నారు. ఉన్నటువంటి అధికారాలు పోయినవి. ఇచ్చిన డబ్బు ఖర్చు పెట్టుకోకుండా పైనించి అధికారిని తగ్గించారు. అంటే ఏమిటి? పంచాయత్ రాజ్ యినిస్టిట్యూషన్సుగా తయారు చేయాలని చూస్తున్నారు. వారికి ఉన్న అధికారాలు ఏమిటి? ఎంతసేపూ డిఫెన్సు, డిఫెన్సు, డిఫెన్సు అని చెబుతున్నారు. మనం ఒక విషయం రియలైజు చేయవలసి ఉన్నది. It is a Federtion of certain nationalities, ఫండమెంటల్ యూనిటీ దేశంలో ఉండవచ్చు. భాషరీత్యా కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు డైవర్సిటీస్ చాలా ఉన్నాయి. అందులో ముఖ్యమైనది భాష. ఇన్ని వైవిధ్యాలు ఉన్నప్పుడు వీరందరికి దేశంలో తగినట్లుగా ఉండాలి. డిఫైన్సు ఫారిన్ ఎఫెయిర్సు కేంద్రం చేతిలో ఉన్నవి.

శ్రీ టి. వి. రాఘవులు :—మనకు యావద్భారత దేశానికి ఒకటే సిటిజన్‌షిప్ ఉంది. ఫెడరేషన్ కాదు.

డాక్టరు టి. ఎస్. మూర్తి :—అంటే యిప్పుడు ఉన్నది ఏమిటో అర్థం కావడం లేదు.

శ్రీ టి. వి. రాఘువులు :—ఫెడరేషన్ అంటే స్టేటు స్థాయికి ఒక రకమైన సిటిజన్‌షిప్, దేశానికి ఒక రకమైన సిటిజన్‌షిప్. భారతదేశంలో ఫెడరేషను లేదు. అట్లాంటి నామకరణం చేయవద్దు. ఇంకా అర్థం చేసుకుందాము.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—అది ఫెడరేషను కాదు. యూనిటరీ కాదు. ప్రస్తుతం స్టేట్సుకి ఒక సిటిజన్‌షిప్, ఫెడరేషనుకి ఒక సిటిజనుషిప్ అనే టటువంటిది లేకుండా ఒకటే పెట్టినప్పటికి దాని ఉద్దేశ్యమం ఏమిటి ? నెమ్మది నెమ్మదిగా కొంచెం కొంచెం.........

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—టైపు ఆఫ్ గవర్నమెంటు యూనిటరీ అని వారు భావిస్తున్నారు సిటిజన్‌షిప్ ఒకటే అని వారి భావం.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—ఫెడరేషన్ అనే భావం పెట్టకుంటాము.

శ్రీ టి. వి. రాఘువులు :—మొట్టమొదట ప్రథమ లైనులోనే ఏమి నామకరణం చేసుకున్నాము ? మనది డెమోక్రాటిక్ సావరిను రిపబ్లిక్. ఆ మాట కూడా చెబుతున్నాము. సొసైటీకి ఎక్కువ అధికారం ఇవ్వాలి, వ్యక్తికి సమాజానికి ఎట్లా ఉండాలి దేశంలో పౌరుడు ఎట్లా ఉండాలి, ఇవన్నీ జాగ్రత్తగా తర్జనభర్జనచేసి వ్రాశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఫెడరేషను కాదంటారా ?

శ్రీ టి. వి. రాఘువులు :—కాదని చెబుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—సెంట్రలు గవర్నమెంటు ఒప్పుకుంటున్నది. ఆంధ్రస్టేటులో లా మినిస్టరు చెప్పినంతమాత్రాన ఫెడరలు కాక పోతుందా ?

Sri G. Venkata Reddy :—It is federal in structure and unitary in spirit.

శ్రీ టి. వి. రాఘువులు :—ప్రపంచ రాజ్యాంగ సూత్రం చెబుతున్నాను.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—సంతానంగారు వ్రాసిన పుస్తకంలో పేరమౌంట్ ఫెడరేషన్ అని అన్వయం చేశారు. బ్రిటిషువారు ఎన్‌జాయ్ చేసిన పేరమౌంట్ పవర్సును సెంట్రలు గవర్నమెంటు పెట్టుకున్నది. అందుచేత పేరమౌంట్ ఫెడరేషన్ అని నామకరణం చేశాడు. అటువంటివి పెట్టినందు వల్లనే మనకు ఉన్న పవర్సు కుంచితం అవడం, డబ్బు సంపాదించుకోడానికి ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెట్టుకోడానికి అధికారాలు లేకపోవడం వల్ల ప్లాన్సు కుంటుపడుతున్నాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మనకు రాష్ట్రపతిగా రాజేంద్ర ప్రసాద్‌గారు వున్నప్పుడు 10-12-59 న ఐసన్‌హోవర్‌గారు ఇండియావచ్చినప్పుడు వారు చెప్పింది ఇది. "We have, Mr. President, much in common with our aims and ideals Like yours, ours is a democratic country—a Federation and Republic."

శ్రీ టి. వి. రాఘవులు :—Federal and Republic అని రెండు కలిపి చెప్పాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మాకు అర్థం కాలేదు. It is a federation, no doubt.

Dr. T S. Murthy :—It is a Federal Republic. What is the doubt about it.

శ్రీ బి. నరశింహారెడ్డి :—మంత్రిగారి అభిప్రాయం ప్రభుత్వానికి తక్కువ అధికారాలు వుండాలని అన్నట్లు కన్పిస్తోంది.

శ్రీ టి. వి రాఘవులు :—అది కాదండీ కానిస్టిట్యుయంట్ ఎసంబ్లీలో ఎంతో సుదీర్ఘంగా చర్చించారు. స్ట్రాంగ్ సెంటర్ వుండాలా, వీక్ సెంటర్ వుండాలా, రాష్ట్రాలకు ఎక్కువ పవర్స్ వుండాలా రెసిడ్యుయరి పవర్స్ ఎక్కడ వుండాలి అనేవి చాలా తర్జనభర్జన చేసి, సుదీర్ఘమైన చర్చ జరిగిన తరువాత ఈ ఆర్టికల్స్ రూపొందించటం జరిగింది.

శ్రీ ప్రగడ కోటయ్య :—మూర్తిగారు మాట్లాడుతూ States కు అధికారాలు కావాలని జనరల్‌గా మాట్లాడుతున్నారు. States కు ఏమి అధికారాలు వున్నాయో సెంటర్‌కు ఏమి అధికారాలు వున్నాయో కన్కరెంట్ లిస్ట్‌లో ఏవి వున్నాయో నాలుగో అయిదో మినహాయించుకొని మిగిలిన యావత్తు భాగం States కే వెళ్ళాలనా, స్పెసిఫిక్‌గా States కు ఏ అధికారాలు కావాలనేది వివరించకుండా కేంద్రం డబ్బు వసూలు చేసుకొంటున్నది, మేము అడిగి తెచ్చుకోలేకపోతున్నాము. అని in general గా కాకుండా కేంద్రం ఎక్కడ ఎంక్రోచ్ చేస్తున్నదీ దానిని ఎలా ఎవాయిడ్ చేయాలో వివరంగా చెబితే మాకు కూడా అర్థం అవుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నా తీర్మానంలో clear గా వుంది. కానిస్టిట్యుయంట్ ఎసంబ్లీకి ఫెడరల్ స్ట్రక్చర్ కమిటీకి పంపించిన రిఫరెన్స్ తమరు చూడండి. వారు clear గా చెప్పారు, ఈ అయిదు subjects వుండాలి. మిగిలినవి అక్కరలేదు అని. జవహర్‌లాల్ నెహ్రూగారుకూడా అదే చెప్పారు.

శ్రీ టి. వి. రాఘవులు :—పటేల్‌గారు ఏమి చెప్పారో చెప్పండి.

శ్రీ ప్రగడ కోటయ్య :—డిఫెన్స్ అన్నారు. ఎయిర్ ఫోర్స్, నావల్ ఫోర్స్ అన్నారు. Industries intended for defence అన్నారు. ఇలా defence కు సంబంధించిన subjects 9, 10 వుండవచ్చు. మీరు చెప్పదలచుకొన్నది in general కాకుండా స్పష్టంగా చెప్పండి. మనకు ఏ పవర్ కావాలి, central list నుండి ఏవి మినహాయించాలి, ఇవన్నీ వివరంగా చెప్పండి.

శ్రీ సి వి. కె రావు :—తీర్మానంపై ఒకరితరువాత ఒకరు మాట్లాడుతున్నారా లేక ఒకరినొకరు ప్రశ్నిస్తున్నారా అనేది తెలియటం లేదు. నాకు మాట్లాడటానికి అవకాశం ఎప్పుడు వస్తుందని అడుగుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఫెడరల్ స్ట్రక్చర్‌గా కమిటీకి ఏది పంపించారో అది చదివితే బాగా అర్థమవుతుంది.

డాక్టర్ టి. ఎస్. మూర్తి:—కోటయ్యగారు clear గా చెప్పుచున్నారు. ఇప్పుడు స్టేటు సబ్జెక్ట్స్, సెంట్రల్ సబ్జెక్ట్స్, కన్కరెంట్ లిస్ట్ అని మూడు వున్నాయికదా. ఇంతవరకు కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ ఒకే పార్టీ పవర్ లో వుండటంవల్ల రాజ్యాంగబద్ధంగా కాకుండా - outside the constitution-working committee ద్వారా resolution pass చేయించి ఈ state subjects లో కేంద్రం జోక్యం కల్గించుకుంటూ కొద్దికొద్దిగా అధికారాలు గుంజుకొంటున్నది. అలా కాకుండా వుండాలని నా భావం. కాన్స్టిట్యూషన్ సరిగా అసలు చేయండి. ఎవరికి వున్న అధికారాలు వారికే వుంచనివ్వండి. ఎరోజన్ మాత్రం చెయ్యనివ్వకండి. ఏ powers కావాలని వారు అడిగారు. ముఖ్యంగా మోనోటరి పవర్స్ కావాలని గట్టిగా కోరుతున్నాను. ఈ నాడు income tax వేయటంలో పిచ్చిపిచ్చి పద్ధతులు నడుస్తున్నాయి. Headquarters Bombay లో వుంటుంది. సరుకులు ఇక్కడ అమ్ముతూవుంటారు. Head Quarters ఎక్కడ వుంటుందో అక్కడికే income పోతుంది. వారి share పోతుంది. ఇదంతా బొంబాయికే పోతుంది కాని ఆంధ్రకు రాదు. ఇక్కడ వసూలు అయ్యేది వారు ఉపయోగించుకొనే పద్ధతులు వున్నాయి. ఇక కేంద్ర పంపకాలు ఎక్కడ పలుకుబడి వుంటుందో, ఎవరు ఎక్కువ అల్లరి చేసి బాధలు పెడతారో వారికే ఎక్కువ డబ్బు వెడుతున్నది కాని వీక్ స్టేట్సుకు రావటంలేదు. అదే అధికారం States కు వుంటే ఇటువంటి పంచాయితీ రానివ్వము. Centre కు సరిపోయే defence కు సంబంధించినవి తప్ప మోనోటరి పవర్స్ మిగిలినవన్నీ States ఇవ్వాలనే విషయంలో నేను గోపాలకృష్ణయ్యగారిని సమర్థిస్తున్నాను. రేపు Centre లో యింకో పార్టీ ప్రభుత్వంలోకి వచ్చి States లో కాంగ్రెసు వస్తే Centre ఇవే అధికారాలు ప్రయోగిస్తే మీరు ఏమి చేస్తారు? చైనా వచ్చి కేరళలో దూరుతుందనే భయం వుండవచ్చు. Defence of India Rules క్రింద వెంటనే interfere కావచ్చు. అది defence క్రిందకు వస్తుంది. మిగిలిన పవర్స్ ఎరోడ్ చేయవలసిన అవసరంలేదు. D. M. K. వారు South India మాకే కావాలన్నారు. R. S. S వారు దేశాన్ని హిందుయిజం చేయాలని అన్నారు. అంటే దేశంలో అంతా హిందువులే వున్నారా? అందుచేత ఇటువంటి ఆర్గ్యుమెంట్స్ వద్దు. States అంతా సుఖితంగా జీవనం చేయుటానికి మోనోటరీ పవర్స్ వుండాలి. రోజురోజు Centre వద్దకు బిక్షపాత్ర పట్టుకొని రూపాయి ఇయ్యి అని అడిగే పరిస్థితి లేకుండా చేయగల్గిన పవర్స్ States కు వున్ననాడే ఈ federation సంతృప్తిగా నడుస్తుంది. అప్పుడే unity దేశంలో వస్తుంది, అప్పుడే దేశానికి రక్షణ జరుగుతుంది.

శ్రీ జి. వెంకటరెడ్డి:—అధ్యక్షా. ఈరోజు ఈ చర్చకు అవకాశం కల్గించిన గోపాలకృష్ణయ్యగారిని అభినందిస్తున్నాను. అమెరికన్ కాన్స్టిట్యూషన్, బ్రిటిష్ కన్వెన్షన్స్, స్విట్జర్లండ్ కాన్స్టిట్యుషన్ వీటన్నిటినీ క్రోడీకరించి ఆనాడు పెద్దలందరూ చర్చించి కాన్స్టిట్యూయెంట్ ఎసంబ్లీ మనకొక రాజ్యాంగం తయారుచేసింది. మన Constitution బాగా వుందనే అభిప్రాయం దేశంలో వుంది. దేశంలో

వివిధ భాషలవారు వున్నారు, వివిధ ట్రెడిషన్స్ గలవారు వున్నారు. వీరందరిలో ఐక్యతగా వుండాలనే ఉద్దేశంతో భారత రాజ్యాంగం తయారు చేశారు. ఏ భాషకు ఆ రాష్ట్రం అయితే చిన్న ప్రదేశం అయితే స్వతంత్రమైన పద్ధతిలో బాగా పరిపాలన చేయటానికి అవకాశం వుండని federal structure పెట్టాలని ఆలోచించారు. మన భారత రాజ్యాంగం it is a federation in structure and unitary in State Structure చూస్తే 15, 16 రాష్ట్రాలుగా వున్నాయి. అధికారాలు చూస్తే యూనిటరీగా వుంది. Republic అని పేరు పెట్టవలసి వచ్చిందంటే— So far as the unitary aspect is concerned they call it a Republic, but structurally it is a federal one. Constitution is not a flexible one. It is a rigid one. అని ఎందుకు పేరు పెట్టవలసి వచ్చిందంటే So far as unitary aspect is concerned they have called it as Republic; but it is structually a Fedaral one అందువల్ల యింకొకటి difficulty వున్నది మనకు ఈ నాడు. మన constitution కూడా it is not a flexible one. It is a rigid one మనం constitution ను amend చేసుకోవాలంటే, యిందాకా మాధవరావుగారు చెప్పినారు.....There are a number of occasions in America to amend the Constitution. ఏదో కూర్చుని Constitution ను amend చేసినంత మాత్రాన ఏదో భారత దేశమంతా పోతున్నది. లేకపోతే స్వతంత్రమైనటువంటి పద్ధతిలో నడపడంలేదనే మాటతో నేను ఏకీభవించడంలేదు—If you find any fault in the running of the administration we have to make a change. But the provision to amend the Constitution itself is a rigid one. In the present set-up it is too difficult to amend the Constitution. అసలు State Central position అని ఏమి తగాదా యిది! ఈ విషయాన్ని మనం ఆలోచించుకోవాలి. As per the Constitution, sovereignity is in the hands of the public, that is the lowest man --in the hands of the people. ఇప్పుడు ఈ తగాదాలన్ని దేనికి వస్తాయండి? మనిషి యొక్క అవసరాలను బట్టి కూడా ఈ తగాదాలన్నీ వస్తాయి. ఈ financial sovereignity ఎప్పుడైతే రాష్ట్రాలకు లేకపోయిందో ఈ నాడు ఈ వాదనలు రావడం కానివ్వండి, ఈ పద్ధతులు అనండి ఈ తగాదాలన్నీ రావడానికి అదే కారణం. ఈ Political Sovereignity ఖచ్చితంగా unitary గా ఒకటి వుండాలి ఈ దేశంలో అంటే financial Sovereignity లేనిది ఈ political Sovereignity achieve చేయడం చాలా కష్టమని నేను మనవిచేస్తున్నాను. ఒక argument చెప్పవచ్చు. ఈ నాడంతా integration లో పోతూ వుంది మీరంతా వివిధ పద్ధతులలో పోతారు. వాళ్లను control చేయడం కష్టం, రాష్ట్రాలు విడిపోతాయి అనే వాదనకు అర్థం లేదని నేను మనవిచేస్తున్నాను. There is no possibility to rebel against the Central Government; that is not provided in our Constitution and the Centre at any time can interfere and take action against people who are rebelling against the Government. ఆ provision వుందనుకోండి. దాని గురించి బాధ పడవలసిన అవసరం లేదు. అయితే Law and order situation వచ్చినప్పుడు కూడా unitary గా

మనం ఈ నాడు చేస్తున్నాం. కేరళ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఒక ordinance ను pass చేస్తే ఆ ordinance ను ధిక్కరించే పద్ధతులలో ఈ నాడు చేస్తున్నారు. అందువల్ల it will be unitary type of system of powers, అన్నీకూడా Central Government దగ్గర అంతవరకు వుండడం మంచిదే కాదని నేను మనవి చేశాను. మరి ఈ financial Sovereignity అనేది మనం 20 సంవత్సరాలు చూసినాం. Bombay వాళ్ళు, గుజరాత్ వాళ్ళు, లేకపోతే బెంగాల్ వాళ్లు, U. P. వాళ్లు మరి పెద్ద పెద్ద మంత్రులంతా వాళ్లేవున్నారు. పెద్ద పెద్ద మంత్రులంతా వాళ్ళే వుండి, రాష్ట్రాలకు సంబంధించిన industries అనండి, ప్రాజెక్టు లనండి, ఈ వ్యవహారమంతా కూడా clear గా కనపడుతుంది. వాళ్లు ఆ వ్యవహారాలలో central డబ్బును knock off చేశారు ఈ వాదన ఈనాడు వచ్చింది. అది population basis మీద Central finances States కు allocation జరగాలి. ఈ రీజయనల్ imbalanceపోవాలి. నేనొకటే ప్రశ్న అడుగుతున్నాను స్వతంత్రం వచ్చిన తరువాత ఏఏ రాష్ట్రాలలో Central Government ఎన్నెన్ని వందల కోట్లు ఖర్చుపెట్టింది? దానినిబట్టి ఈనాడు reallocation జరుగవలసినదే కాని "వెనుక ఏదో జరిగిపోయిందేదో జరిగిపోయింది, Develop అయినదేదో అయిపోయింది. ఇప్పుడుమట్టుకు population basis లో తీసుకుంటాం, ఆ వ్యవహారం" అనే పద్ధతి అంత మంచిది కాదని. Industrial గా వెనుకబడివుంటువంటి రాష్ట్రాలన్నిటికీ కూడా అందుకు proportionate గా allocation చేయడం బాగుంటుందనే అభిప్రాయంకూడా నా కున్నది. అందువల్ల వావిలాల గోపాలకృష్ణయ్యగారు పెట్టిన resolution కు సంబంధించినంతవరకు main forces అన్నికూడా వచ్చేశాయి. Defence వచ్చేసింది, communications వచ్చేశాయి. నేను ఇంకా దానికి additional గా add చేయాలనుకుంటున్న దేమిటంటే commerce. international trade ఇవి కూడా దీంట్లో include చేసి వుంటే దానికి కూడా వాళ్ళకు అధికారం యిస్తే బాగుంటుందనే అభిప్రాయం నా కున్నది. తరువాత main aspect ఏమిటంటే మనం ఈనాడు constitution కనుక amend చేస్తే అఖండ రాష్ట్రాలలో, హిందూరాష్ట్రం అనో ఈ పద్ధతిలో slogans అన్నీ పుడుతున్నాయి. లేకపోతే దక్షిణప్రదేశ్, ఏర్పడుతుంది, లేకపోతే ఉత్తరభారతం ఏర్పడుతుంది లేకపోతే పడమర ప్రదేశ్ ఏర్పడుతుంది అని యివన్నీ ఊరికే అనుకోవడం తప్పితే ప్రజలు ఆ విధమైన పద్ధతులలో అనుకోవడంలేదు. unity in diversity వున్నది మనకు మనకు మొదటినుంచికూడా అది వున్నది. ఇన్ని మతాలున్నా, ఇన్ని కులాలున్నా, యిన్ని భాషలు మాట్లాడుతున్నా, యిన్ని అలవాట్లు వున్నప్పటికీ కూడా మనం we have got that h bit, when once the time comes we will all unite and fight if anybody comes on us. కాబట్టి మనకు clear గా తెలిపోయింది Pakistan వారు వచ్చినప్పుడు అనండి, లేకపోతే China వాళ్ళు మనమీద దండయాత్ర చేసినప్పటినుండి మనం వివిధ భాషలు మాట్లాడుతున్నప్పటికీ వివిధమైన తగాదాలు మనమధ్య వున్నప్పటికికూడా భారతదేశంమీద ఒక దండయాత్ర వచ్చినప్పుడు మరి చిన్న పిల్లలు మొదలుకొని పెద్దవాళ్ళవరకు అంతాకూడా బంగారం

మొదలుకొని, డబ్బు మొదలుకొని, అన్నివిధాలా వాళ్ళ శక్తులన్నీ ఉపయోగించి భారత ప్రభుత్వానికి సహాయం చేసినారు. Defence Fund కూడా ఏ విధంగా యిచ్చారో ఆలోచించాలి. కాబట్టి భారతదేశంలో మనం ఏదో ఐకమత్యం చెడిపోతుంది, లేకపోతే మతాలకు మతాలకు మధ్య తగాదాలు వస్తాయి. రాష్ట్రాలమధ్య తగాదాలు వస్తాయి అనే భావనకు అర్థంలేదని మనవిచేస్తున్నాను. అయితే నేను యిందాక నే మనవి చేశాను, "Financial Sovereignity అనేది ఈ విధమైన పద్ధతులలో మనం చేసుకోకపోతే చాలా కష్టమౌతుంది. ఇంక Central Health Department వుంది Where is the necessity for the Central Health Department I could not understand it. Education is there: so far as official language is concerned, why should they start some high schools in the State. You give directions; give an administration, a type of thing. They will start high schools. మరి Central Government schools కొన్ని, State Government schools కొన్ని ఈ కథలో, ఈ పద్ధతిలో అయితే ఒక duel administration. duel type of things, Central Government employees కేమో యిక్కడ ఒక పద్ధతిలోను, యిక్కడ Central Government employees కు educational facilities ఏమి, State Government employees కు educational facilities ఏమి? అందువల్ల categories are there where Mr. Vavilala Gopalakrishnayya clearly stated, Defence అనండి, communications అనండి, education అనండి, health అనండి, ఇంకో transport అనండి అటువంటివన్నీ వచ్చాయి. అసలు ఈ transport విషయంలో నాకు కనపడేదేమిటంటే—I could not find there is any necessity to leave a centrally administered transport. There may be control; there may be one or two divisions, one office—just like General Administration ఒక section పెట్టుకోవచ్చు. కాని ఎంతో మంచిదానికి కదా. కార్యక్రమం, వ్యవహారం అని పెట్టుకోకుండా మరి ఈ విధమైనటువంటి duel administration వస్తూవుంది. ఈ State, Central అనేదానికి వస్తూవుంది. Health విషయం వచ్చేటప్పటికల్లా వీళ్ళేమి చేస్తున్నారు? దీనికి coordination ఎక్కడ వస్తుందో మరి. తరువాత యిది ఇలావుండగా family planning అని రెండు వందల కోట్లు యిచ్చామంటున్నారు మరి ఇవన్నీ ఉన్నాయనుకోండి. There are a number of problems we have to tackle. అందువల్ల there is no necessity in my view to have two types of departments that one of Central Government and one of State Government and all these things. మనం మొదటినుంచీకూడా decentralisation of administration కావాలంటున్నాము. క్రిందనుంచి పైవరకు మనము మాట్లాడుతాము decentralisation కావాలని. మనము కోరుకుంటున్నదే అది. In addition to decentralisation I would like to say that devolution is also necessary. Unless devolution is there there is no end for this decentralisation. You are decentralising the power and you are again concentrating the powers. Suppose we decentralise the Panchayat Raj Department and the lowest ebb of the power is Panchayat Samithi. దానిమీద మనం ఏదైనా scheme sanction చేసుకోవాలంటే మనం tier system ఏమీ మార్చలేదు. Decentralise చేస్తూ inadequate

delay కు కారణమైనటువంటి ఈ red tapism, trier system వున్నవే ఎడ్మినిస్ట్రేషన్‌లో; అవేమి మార్చలేము. మనం ఈనాడు ఏదైనా ప్రాజెక్టు కట్టుకోవాలనుకోండి. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన estimates ను అన్నిటినీ ఒక proforma లో తయారు చేస్తారు. మళ్లీ ఆ estimates అన్నీ Planning Commission కు పోవాలి. Planning Commission కు పోతే ఏదో అనుకోవచ్చు. అది Planning Commission Member కి పోదు, క్రింద clerk వుంటాడు. అతడు "we want this clarification" అంటాడు. దానివల్ల మన State Government కి రావడం—అసలు మన State Government లోంచి కాగితం కదలాలంటే 20 రోజులో, నెలరోజులో పడుతుంది; మరి Central Government తో State Government correspondence జరగాలంటే సంవత్సరాలు పడుతుందేమో. ఆ విధంగా కుంటుపడుతుండనేందుకు అవకాశం వుంది. మీరు plan యివ్వండి, Planning Commission కూర్చొని యిదుగో ఈ పద్ధతిలోనే ఈ రాష్ట్రంలో ఈ industry పెట్టవచ్చునని. ఈ విధంగా investgate చేయించండి Project కట్టవచ్చును, ఈ ప్రాంతాలలో ఇవి వున్నాయి మీరు చేసుకోండని State Governments కు full powers కనుక యిస్తే devolution వస్తుందని నేనంటున్నాను. అందుకనే ఆ devolution of power లేనిది పనికూడా మనం ఏదీ చేసుకోలేంకూడా. మనం ఏ పని చేయడానికికూడా చాలా కష్టం. అందువల్ల devolution is also necessary అని నేను మనవిచేస్తున్నాను. ఇంకొకటికూడా వుంది. Ours is a secular State. ఏదో కూర్చుని మనం ఒక కులంకోసమో, ఒక మతానికోసమో హిందూ రాష్ట్రం కావాలి, లేకపోతే అఖండ భారతం కావాలి అనే ఆ పద్ధతిలో కావాలి అని ఏదో ఒక మతానికి మనం రక్షణ కల్పించాలనే వాదన మంచిది కాదు. ఏదో దాని పేరుతోటి మొత్తం Central Government అంతా చేయాలి. ప్రతిదానికి suggestions Central Government నుంచి రావాలి. Central Government నుంచి వచ్చిన directions ప్రకారం administration నడపాలనే పద్ధతిలో చేసే విధానం అంత మంచిది కాదని నేను భావిస్తున్నాను. ఇంకొక విషయంలో controversy రావచ్చు. We have got the power to discuss అని వచ్చేశాము. దానికి ఒక amendment కావాలనే అభిప్రాయం ఉంది. మనకేమి power వుంది ఈనాడు ? దాని గురించి మాట్లాడడానికి, చేయడానికి, చెందడానికి అనే అభిప్రాయం రావచ్చు. Whether we have got the power to discuss—that doubt may be there. But in the constitution also there is a provision to discuss and recommend to the Central Government also. దీనిమూలకంగా ఈ Central Government కు recommend చేసినంత మాత్రాన material గా మనకు నష్టం వచ్చేదేమి లేదు. నేను ప్రభుత్వ పక్షమే కానీండి. దీనిని support చేయడమా చేయకపోవడమా అనే పద్ధతి కాదు నేననేది—లేకపోతే మనం Central Government కు వ్యతిరేకముగా దానిని భావిస్తున్నాం. మనం Central Government యొక్క resolution ను accept చేస్తే Central Government కు వ్యతిరేకంగా పోయినట్లవుతుందనే పద్ధతిలో నేను ఆలోచించడంలేదు It is an important topic. కాబట్టి ఆంధ్రరాష్ట్రంలో

శాసనసభలయొక్క అభిప్రాయం ఈ విధంగా ఉన్నదని చెప్పడంలో అయితే ఇప్పుడు యిక్కడ influence వుండవచ్చు, నేను కాదనడంలేదు. Financial విషయాలకు సంబంధించినంతవరకు దీనిని recommend చేయడం మంచిదని నాయొక్క ఉద్దేశ్యమని మనవిచేస్తున్నాను. మరి ఈనాడున్నటువంటి పద్ధతిలో ఏదో Central Government Finances ను చేతిలో పెట్టుకొని States ను weaken చేయడం అంత మంచిది కాదు అని నేను మనవిచేస్తున్నాను. పునాదులు వుండాలి. క్రింద మనకు ఈ పునాదులు లేనిది States ను financial గా weak చేసి Central Government "అంతా మేం కూర్చున్నాం, అంతా మా చేతిలో పెట్టుకొన్నాం. మా ఇష్టంవచ్చినటువంటి పద్ధతిలో చేస్తాం" అని అనడం, it is not desirable. ఇందులో schedule లో కూడా మనకు separate గా యిచ్చినారు. కాని constitution ను కూడా violate చేసి taxes కు గాని, finances కు సంబంధించినంతవరకు చూపిస్తాను. దానికి వావిలాల గోపాలకృష్ణయ్యగారుకూడా యిందాక చెప్పారు దాని విషయంలో. ఏమిటి—Constitution ను దాని time spirit లో అర్థం చేసుకోండి అని. Violate చేసి encroach చేస్తున్నారనే అభిప్రాయము నాకున్నది దీని విషయంలోకూడా ఆలోచించి సమగ్రమైన పద్ధతిలో వుండడంకోసం దానికి ఒక Commission లాంటిది, ఈ Central State relationship తేల్చడానికి వేయాలని దీంట్లో add చేయవలసిందిగా నేను వావిలాల గోపాలకృష్ణయ్యగార్ని అడుగుతున్నాను. ఈ పద్ధతిలో మనం Central Government కు కనుక recommend చేస్తే మంచిదని, మీరు దీని విషయంలో నేను నా వ్యక్తిగత అభిప్రాయమే అనుకోండి. ప్రభుత్వంయొక్క అభిప్రాయమని చెప్పలేమనుకోండి But I feel that there is the necessity in the present circumstances to raise this topic in the concerned States and see that the Centre has bent their attitude.

శ్రీ పి. సుబ్బయ్య:— అధ్యక్షా! వావిలాల గోపాలకృష్ణయ్యగారు తమ తీర్మానంలో సరైన టైమ్‌లో సరైన ప్రతిపాదనలు పెట్టారు. పక్ష రాజకీయాలతో నిమిత్తం లేకుండా, దేశ ఐక్యత దృష్ట్యా, దేశాభివృద్ధి దృష్ట్యా, దేశంలో యీనాడు ఉన్న పరిస్థితులను గమనములోనికి తీసుకొని మనము ఏమి చేయాలన్నది ముఖ్యమైన విషయము. ఈ తీర్మానంతో అందరూ ఏకీభవిస్తారని ఆశిస్తున్నాను. మాధవరావుగారు మాట్లాడుతూ, అఖండ భారతదేశం బలహీన పడుతుందేమో, ఇతర దేశస్థుల చేతులలో పడుతుందేమోనని భయాన్ని వ్యక్త పరిచారు. అటువంటి భయానికి మన దేశంలో తావులేదని మనవిచేస్తున్నాను. దేశంలో ఉన్న సాంఘిక రాజకీయ ఆర్థిక పరిస్థితులను, దేశంలో విభిన్న వర్గాలలో ఉన్న పరిస్థితిని మన సంస్కృతి, తెగల స్వభావాన్ని చూసుకొన్నప్పుడు అటువంటిదానికి తావులేదని మనవి చేస్తున్నాను. మన దేశంయొక్క పరిస్థితి — యూనిటీ ఇన్ డైవర్సిటీ అండ్ ప్రాస్పరిటీ ఇన్ డైవర్సిటీ—లో ఉన్నది కాని వేరే విధంగా లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు:— అధ్యక్షా! 1757 లో ప్లాసీ యుద్ధం జరిగింది. అంతకుముందు భారతదేశం అనైకమత్యం వల్ల దాస్యానికి దారితీసిందో లేదో

తమరు చరిత్రచదువుకొన్న విద్యార్థులుగా చెప్పండి. చరిత్ర నేర్పిన గుణపాఠమే అది. 1757 ప్లాసీ యుద్ధం. 1857 ప్రథమ స్వాతంత్ర్య ఉద్యమం. 1947 స్వాతంత్ర్యము. ఈ 10 సం.లు మినహాయిస్తే యీ భారతదేశ దాస్యానికి కారణం ఏమిటో, చరిత్ర ఏమి చెప్పిందో మనవిచేయండి.

శ్రీ పి. సుబ్బయ్య:— పాత చరిత్ర, పాత దేశకాల పరిస్థితులు, అపుడు ఉన్న వ్యవహారాలను, అపుడు ఉన్న దేశ అనైక్యత వగైరాలను దృష్టిలో యీనాడు పెట్టుకొంటే సరిపోదు. ఈరోజు ఉన్న ప్రపంచ ఐక్యత, ఒక దేశాన్ని ఒక దేశం కబళించటానికి వీలులేదు అనే అంతర్జాతీయ కట్టుబాట్లు, ఒకవైపు ప్రపంచంలో సోషలిస్టు దేశాలు ఒక దేశం కబళించటానికి వీల్లేని విధంగా వ్యవహరిస్తూ ఉండటం— యీ పరిస్థితి ఉండగా— వారి అభిప్రాయాలు అవుట్ డేటెడ్, అవుట్ మోడెడ్. ఇప్పటి పరిస్థితులకు అనుకూలమైనవి కావు మన జాతీయ ఉద్యమంలో పుట్టి పెరిగిన ప్రతిఒక్కరు మన దేశం ఎట్లా ఉండాలనేది దీర్ఘంగా ఆలోచన చేశారు. 1946 లో ఆజాద్ లార్డు వేవెల్ కు మెమోరాండం సమర్పిస్తూ—మనదేశం ఫెడరల్ గా ఉండాలని చెప్పారు. వారి మెమోరాండంలో కేంద్రానికి, డిఫెన్స్, ఫారెన్ఎఫైర్స్, ఫైనాన్స్ కమ్యూనికేషన్స్ దఖలు పర్చాలని చెప్పారు. సంతానం తనయొక్క వ్యాసంలో ఇలా అన్నారు — A democratic Constitution which ignores realities cannot survive. A unitary State in India may easily degenerate into dictatorship as in the case of Pakistan. అంతేకాదు. కాంగ్రెస్ నేషనల్ ఆర్గనైజేషన్ గా ఉన్న పరిస్థితిలో వారు చేసినటువంటి ఒక రిజల్యూషన్ కూడ మనం మనసులో పెట్టుకోవాలి. This Constitution according to the Congsess view, should be a federal one with the largest measure of autonomy for the federating unit and with the residuary power vesting in these units. All India Congress Committee Resolution, Bombay, 8th August, 1942. కేంద్రంలో కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ మంత్రిగా ఉన్నటువంటి మనుభాయిషాగారు యీవిధంగాచెప్పారు —' Sri Manubhaishaw is reported to have said that the trend towards increasing concentration of power, authority and functions in the Union Government was detrimental to the interests of both the people and the Government. The Centrel is becoming a steam roller and the State appeared to be in a pitiable position.'' ఇవన్నీ మంత్రిగారు ఒకసారి గమనంలోకి తీసుకోవాలి. జవహర్లాల్ నెహ్రూ గారు ఇచ్చిన అభిప్రాయాలు కూడ గమనంలోకి తీసుకొన్నప్పుడు యీ దేశం బలహీనమవుతుందనిగాని, యీ దేశాన్ని ఇంకో దేశం కబళిస్తుందనిగాని వెర్రి వాదనలు చేయవలసిన అవసరంలేదని నేను మనవిచేస్తున్నాను. ఇపుడు గతంలోని పరిస్థితి ఏర్పడింది. గత జనరల్ ఎన్నికల తర్వాత కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం గుత్తాధిపత్యం అధికారాన్ని పెట్టుకొనలేదు నాలుగైదు రాష్ట్రాలలో యునైటెడ్ డెమాక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వాలు ఏర్పడినవి. అపుడు స్టేట్స్ అండు సెంటర్ రిలేషన్స గురించి తప్పనిసరిగా ఆలోచించవలసిన ఆవశ్యకత్వం ఏర్పడి తీరుతుంది. ఎల్లకాలం కాంగ్రెస్ అధికారంలో యీ దేశంలో ఉండ

Industries, agriculture ఈ రెండు ఏకోన్ముఖంగా అభివృద్ధి జరిగితే తప్ప, మన living standard పెరగదు. అట్లాంటప్పుడు మన regional imbalance పోగొట్టుకోవాలి. కేంద్రం రాష్ట్రాల యొక్క సంబంధాలవల్ల మనకు రావలసిన వాటాలు సక్రమంగా రావడం లేదు. జరగవలసిన రీతిగా అభివృద్ధి జరగడం లేదని మనవి చేస్తున్నాను. Public Sector లో కేంద్రం మనకు చేస్తున్న అన్యాయం, చేసిన అన్యాయం నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు, మన ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారే దానిని ఎంత గట్టిగా చెప్పాలనో అంత గట్టిగా అసెంబ్లీలో చెప్పారు. అట్లాంటి పరిస్థితులలో finances కేంద్రంలో ఉండి వారి చిత్తం వచ్చినట్లుగా వ్యవహరించినట్లయితే — మన రాష్ట్రం లెక్కనే చాల రాష్ట్రాలు వెనకబడి ఉన్నాయి. వాటి పరిస్థితి ఏమిటి? అదే కాదు. Canstitution లో మూడు భాగాలుగా చేశారు. (1) Central list (2) Concurrent list (3) State list. State list లో ఉన్న agriculture, industries వగైరాలకు మనం చట్టం చేసుకోవచ్చు. కాని కేంద్రం ఆమోదం పొందాలి. ప్రెసిడెంట్‌గారు assent యివ్వకపోతే ఎంత పెద్ద చట్టం చేసుకున్నా, యిక్కడ ఈ రాష్ట్ర ప్రజలకు అనుగుణంగా చేసుకున్నప్పటికీ కూడ లాభం లేదు. తప్పకుండా కేంద్రం యొక్క అనుమతి అంటే ప్రెసిడెంటుగారి assent రావాలి. ఇది ఎక్కడి విచిత్రమో అగపడడం లేదు. అందువల్ల State list లోని కూడ concurrent list లోకి కొన్ని సందర్భాలలో రావడం జరిగి మనకు అన్యాయం జరిగే పరిస్థితి ఉన్నది. ఇట్లాంటివన్నీ మనం దీర్ఘంగా ఆలోచన చేయాలి— Planning Section గా మన రాష్ట్రంలో జరుగుతున్న projects వగైరాలు తీసుకున్నప్పుడు—ఇక్కడ మన ఇంజనీరుగారు estimate వగైరాలు అంతా చేస్తారు. చేసి పంపించిన వెంటనే C. W. P. C. లో ఏ జూనియర్ ఇంజనీరో అంతకంటె పెద్ద ఇంజనీరో పరిశీలన చేసి సక్రమంగా లేదని ఒక్క కలంపోటుతో అది యిక్కడికి రావాలి. క్రిందికి పైకి తిరిగి మాసాల కొలది జాప్యం జరిగే పరిస్థితులు ఉన్నాయి. ఆ విధంగా ఎన్నో ప్రాజెక్టులు మూలపడ్డాయి. ఎన్నిటికో technical sanction లేవు. ఇంకా C. W. P. C. elearance యివ్వలేదని, కేంద్ర ప్రభుత్వం యింకా sanction చేయలేదని మన మంత్రులు సమాధానంలో చెప్తూ ఉంటారు. ఇట్లాంటి పరిస్థితులు మన రాష్ట్రానికి ఉన్నాయి. Services విషయం తీసుకోండి. Services లో మనకు అన్యాయం జరుగుతున్నది. I. C. S. ఆఫీసర్సుకు సంబంధించినంతవరకు మనకు అన్యాయం జరుగుతున్నదని పదే పదే చెప్తున్నాము. Administrative side అన్యాయం జరుగుతున్నదని చెప్పడమేనా, దానిని సవరించే పరిస్థితులు లేవా అని మనం ఆలోచన చేసినట్లయితే—యిట్లాగే కేంద్ర రాష్ట్రప్రభుత్వాల సంబంధాలు ఉన్నప్పుడు అది ఎట్లా జరుగుతుందని నేను ప్రశ్నిస్తున్నాను. అదే కాదు మనకు యితర రాష్ట్రాలకు ఎన్నిటికో అంతర్‌రాష్ట్రీయ సంబంధాలు ఉన్నాయి. వీటిని మెరుగు పరచుకోవాలి, మెరుగుపరచుకోవాలి అన్నప్పుడు ఆ రాష్ట్రము ఈ రాష్ట్రము కాంగ్రెసు చేత పరిపాలించబడినట్లయితే న్యాయం జరగడం లేదు. వారి సంకుచిత దృష్టితో కోటియాల గ్రామాల విషయమై ఒరిస్సా ప్రభుత్వం

Supreme Court కు తీసుకుపోయింది. అది ఒక సమస్యగా Supreme Court ముందుకు వస్తుంది. దానిని Supreme Court పరిష్కారం చేస్తారు. వారు Supreme Court కు appeal దాఖలు చేసుకున్నారు. అంతమాత్రాన నే వాళ్లు నెగ్గినారని మనం అనుకోవలసిన అవసరం ఏమి లేదు. ఇంతవరకు దాగి ఉన్నటువంటి సమస్య. మనలో మనకు తేలకుండా ఉన్నటువంటి సమస్య ఈ రోజు Supreme Court కు పోయింది. అక్కడ వారు తీర్మానం చేసే పరిస్థితికి వచ్చిందన్న మాట. అందువల్ల దేశం మొత్తంగా ఒకే పార్టీ ఉన్నప్పుడు వాళ్ళ చిక్కు సమస్యలను పరిష్కారం చేసుకోలేక అదంతా కేవలం పార్టీకే అప్పజెప్పడం రీత్యా జరిగింది. దానివల్ల రాష్ట్రాలకు అన్యాయం జరిగింది. Defence, foreign affairs కొంతమటుకు అంతర్ రాష్ట్రాలకు సంబంధం ఉన్నాయి కాబట్టి Planning మినహా తక్కినదంతా రాష్ట్రాలకు పూర్తి స్వేచ్ఛ ఉండాలి. అటు socialistic దేశాలయొక్క అనుభవాలు తీసుకున్నా, యిటు పెట్టుబడి దారీ దేశాలలో జరుగుతున్న democracy ప్రయోగాలు చూస్తున్నా federal structure వల్ల దేశానికి ప్రమాదం ఏమి జరగలేదు అట్లానా ఏకో క్రొత్తగా కలిపినారు అనుకుంటాను దాదాపు 49 రాష్ట్రాలతో ఉన్న U. S. A. కు ఏమి ప్రమాదం సంభవించింది. అదే విధంగా Soviet Union లో republics అన్నీ ఉన్నాయి. దేనికి దానికే autonomous. అంతా federal structure క్రింద ఉండి ఈ రోజు అభివృద్ధి కార్యక్రమాలలో ముందరికి పోతున్నాయి గదా అట్లాంటప్పుడు federal structure వల్ల మనకు ఏమి భయము అని నేను ప్రశ్నిస్తున్నాను. అదే కాదు. మన దేశంలో democracy deep seated అయింది. Deep seated అయిన democracy ని రక్షించుకోవాలంటే కేంద్రంలోనే అధికారం ఉంటే అది సాధ్యం కాదు. అది వికేంద్రీకరణ జరగాలి. It must be devolved in such a way as to make the State Units self-sufficient and self-autonomous. అప్పుడే ఈ దేశం బాగుపడుతుంది. అప్పుడే మనం ఐక్యంగా ముందరకు పోతాము. అదే national దృక్పథం అనేదానిలో ఎవరికీ భిన్నాభిప్రాయం ఉండవలసిన అవసరం లేదు. దీనిలో విభేదాలు అయిన విషయాలు ఏమి లేవు. ఇదివరకు కేంద్రంలోను వివిధ రాష్ట్రాలలోను ఉండే వారు, జాతీయోద్యమంలో ఆరితేరిన మహానాయకులుఅంతా దీనిని బలపరిచారు మంత్రిగారికి ఆ విషయాలన్నీ క్షుణ్ణంగా తెలుసు. ఇదేమి party issue కాదు. దేశానికి సంబంధించినటువంటి broader prospect తో చూడవలసినటువంటిది మంత్రిగారు తప్పకుండా ఆమోదిస్తారని అనుకుంటున్నాను. ఆమోదించినంత మాత్రానే కాకపోదా అంటారు గాని మనం various states నుంచి వచ్చే అభిప్రాయాలను గమనించాలి. The opinion that we express on the floor of the Assembly has its own force, and its own way. Like-wise all the States in our country will similarly express their own opinion on the question of State-Central relations. Therefore, Sir this point which we have to take, which the Central Government has to take, the Parliament has to take. Now, this is the appropriate time. Therefore, Sir, we must all unanimously support this resolution and send this to the Centre, with a request that you should

immediately define the powers between the Centre and the States in such a way that this country will scrvive long, will maintain its indipendence long. The country which has auquired its democratic spirit will survive more long. Then only the country will survive, Sir. Thanks.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— అధ్యక్షా, ఈ నాడు మనం డిస్కస్ చేసిన యీ విషయాలు—రాజ్యాంగానికి సంబంధించిన యీ విషయాలు - చాలా ముఖ్యమైనవని నేనుకూడా భావిస్తున్నాను. ఈ నాడు, స్వాతంత్ర్యం వచ్చిన ఇరవై సంవత్సరాల తరువాత మనం మనకు యూనిటరీ సిస్టం ఆఫ్ గవర్న మెంటు కావలయునా ; ఫెడరల్ స్ట్రక్చర్ కలిగిన గవర్నమెంటు వుండవలయునా ? అని ఆలోచిస్తున్నాం. రాజ్యాంగం రచిస్తున్న సమయంలో ఆ సమస్య తలెత్త లేదని అనుకుంటున్నాను. ఈనాడు అనేక రకాలైన సమస్యలను మనం ఎదుర్కొంటున్నాము. పాలనా విషయాలలో ప్రజలకు అవకాశముండవలయు ననే ఆనాడు వారూ, యీ నాడు మనమూ అనుకుంటున్నాము. ఎప్పుడైతే కేంద్రంలో ఒక పార్టీ, రాష్ట్రంలో ఒక పార్టీ అధికారంలో వుంటాయో అప్పుడది యూనిటరీ ఫారమ్ ఆఫ్ గవర్నమెంటు అవుతుందా ? అనే ప్రశ్న కూడా మనముందు వున్నది. దీనిని గూర్చి చర్చించవలసిన సమయం ఆసన్న మైనదని నేను భావిస్తున్నాను. గత ఇరవై సంవత్సరాలుగా ఒక పార్టీ కేంద్రంలో గుత్తాధికారం తీసుకుని వున్నప్పటికి, రాష్ట్రాలలోకూడా యింతవరకూ అదే పార్టీ అధికారంలో వున్నప్పటికి, కొన్ని రాష్ట్రాలు మాత్రం అభివృద్ధి చెందలేని, కొన్ని రంగాలలో, కొన్ని రాష్ట్రాలు చాలా వెనుకబడివున్నాయనేది మనం చూస్తున్న విషయం. ఆ విధంగా యీ దేశంలో జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రం విషయమే చూడండి. స్వాతంత్ర్యం వచ్చి ఇరవై సంవత్సరాలు అయినప్పటికి, ఒకే పార్టీ యింతకాలమూ అధికారంలో వుంటూ వస్తున్నప్పటికీ పారిశ్రామికంగా మన రాష్ట్రం ఎంతో వెనుకబడివున్నది. దేశంలోని అన్ని రాష్ట్రాలకంటేనూ వెనుకబడివున్నది. దానికి వారు అనేక కారణాలు చెప్పవచ్చు. కేంద్రంలో వారికి పలుకుబడి లేకపోవచ్చు ; కేంద్రం తమపై చిన్నచూపు చూస్తున్నదని చెప్పవచ్చు ; కాని, మన రాష్ట్రంలో జరగ వలసిన కనీసాభివృద్ధికూడా జరగలేదని నేను మనవిచేస్తున్నాను. అలాగే స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ విషయంలోకూడా దేశంలోని యితర రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రంలో పరిస్థితి చాలా దారుణంగా వున్నది. రాష్ట్రాలకు సరియైన అధికారాలు లేకపోవడంవలనగాని. రాష్ట్రాలకు సరియైన ఆర్థిక సంపత్తులు లేకపోవడంవలనగాని ఇటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అన్ని రాష్ట్రాలూ ఒకటే, అందరి సంస్కృతీ ఒకటే అనే పద్ధతిలో వెళ్ళినప్పుడే దేశమంతా ఒకటిగా, అన్ని రాష్ట్రాలూ సమానంగా అభివృద్ధి చెందడానికి అవకాశం కలుగుతుంది.

ఇంక, భాషా సమస్యను తీసుకుందాం. స్వాతంత్ర్యం రాకముందు మన దేశానికంతటికీ ఒకేభాష కావాలనే వాతావరణం నేషనల్ మూవ్ మెంట్లో

వున్నదని కొంతమంది చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వంకూడా ఒకే భాష జాతీయ భాషగా ప్రవేశపెట్టడానికి ఆలోచిస్తున్నది. అయితే స్వాతంత్ర్యం రాకముందు ఆ విధంగా అనుకోవడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పరిస్థితి ఏమిటి? ఉత్తరదేశంలో కొన్ని రాష్ట్రాలు మాట్లాడే భాషను గనుక జాతీయభాషగా గనుక ప్రవేశపెట్టినట్లయితే మైనారిటీ భాషలవారు, దక్షిణ భారతంలోని వారు, ఉత్తర భారతంలోని వారు తమపై పెత్తనం చలాయిస్తారనే అభిప్రాయం వచ్చింది. అంతేగాని, అది హిందీపైన ద్వేషం కాదు. తమపై ఆ భాషమాట్లాడేవారు పెత్తనం చెలాయిస్తారని మైనారిటీ వారికి ఆ అభిప్రాయం కలగడం జరిగింది. అటువంటి అభిప్రాయం దృఢంగా కలిగినప్పుడు, ఆ అభిప్రాయాన్ని కలగనివ్వని విధంగా కేంద్రం వర్తించనప్పుడు కేంద్ర ప్రభుత్వంపై నమ్మకం పోతుంది. దానివల్ల ఐక్యత చెడుతుంది. మద్రాసులో కాంగ్రెసు పార్టీ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధిలోకి వెళ్లేటుగా కృషి చేసినప్పటికి, యీ విషయంపైనే అక్కడ ఓడిపోవడం జరిగిందని నేను అనుకుంటున్నాను. మన ప్రాంతీయభాష అభివృది కావాలి; ఆ భాషే వుండాలి; యితర రాజకీయ అభిప్రాయాలు ఎట్లా వున్నా, ముఖ్యంగా లాంగ్వేజ్ యిస్యూమీదనే అక్కడ ప్రజలు డి. ఎం. కె. పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగింది. కాంగ్రెసు సిద్ధాంతాలకు వ్యతిరేకం కాకపోవచ్చు కాని భాష విషయంలో కేంద్ర ప్రభుత్వం యొక్క యిన్‌ఫ్లుయెన్స్‌పడవచ్చును; మనరాష్ట్రాన్ని మనం అభివృద్ధి చేసుకోగలం అనే అభిప్రాయం మద్రాసు రాష్ట్రంలో వుండబట్టే అక్కడ కాంగ్రెసుపార్టీ ఓడిపోయింది.

ఇంగ్లండులో యూనిటరీ ఫారమ్ ఆఫ్ గవర్నమెంటు వున్నది. వారి జనాభా, ఏరియా చాలా చిన్నది కాబట్టి, ఒకే పార్లమెంటు దేశానికివున్నది. ఇక్కడ మన జనాభా ఎక్కువ, మన సమస్యలు వేరు; మనం మాట్లాడే భాషలు ఎక్కువ. ఏ ప్రభుత్వం కేంద్రంలోవున్నప్పటికి యివి గుర్తుంచుకోవలసిన విషయాలు. కాని, కేంద్ర ప్రభుత్వం యీ విషయాలను దృష్టిలోకి తీసుకోలేదని నేను చెబుతున్నాను. అందువలననే భారతదేశం యీనాడు అనేక కష్టాలలో వున్నది. ఈనాడు డిఫెన్సు విషయంలో మన కేంద్ర ప్రభుత్వానికి దేశంలో యూనిటీ కంటె ప్రక్క దేశాలతో స్నేహసంబంధాలు పెంపొందించుకొని ఎట్లా వుండాలా అనే వాతావరణమే ఎక్కువగావున్నట్లు కనుపిస్తోంది. దేశంలో జరిగే అన్యాయాలు, హెచ్చు తగ్గులు చూడడానికి కేంద్రప్రభుత్వానికి సరైన పరిస్థితి లేకపోవచ్చు. అలాంటప్పుడు రాష్ట్రాలకు పూర్తి ప్రతిపత్తి యిచ్చినట్లయితే ఏ రాష్ట్రంవారు ఆ రాష్ట్రానికి తగువిధంగా ప్రాంతీయ అభివృద్ధులు చేసుకోడానికి వీలవుతుంది. ప్రతివారికి కూడా ఇది నా రాష్ట్రం, తరువాత నా దేశం అనే భావం కలుగుతుంది కాబట్టి ముఖ్యమైన కొన్ని విషయాలలో కేంద్ర ప్రమేయం వున్నా, లోకల్‌గా మాత్రం రాష్ట్రాలకు స్వయం సమృద్ధం కావడానికి అవకాశం యివ్వాలని మనవి చేస్తున్నాను. మనది చాలా పెద్దదేశం. అనేక భాషలు, అనేక కులాలు వున్నాయి. ఏ రాష్ట్రానికారాష్ట్రం అభివృద్ధికావడానికి రాష్ట్రాలకే

ఎక్కువ అధికారాలిచ్చి దానిమీద ముఖ్యవిషయాలలో కేంద్రప్రభుత్వం పెత్తనం వుండేటట్లు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. వి. రమణయ్య (అల్లవరం) :—గౌరవ అధ్యక్షా, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తెచ్చిన తీర్మానం— కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసే చాలా ముఖ్యమైన విషయాలలో ఇది ఒకటి. దీనిమీద చాలమంది గౌరవ సభ్యులు మాట్లాడారు. మనం ఫెడరేషనా లేకపోతే ఇండియన్ యూనియనా అంటే— మనం సాధారణంగా ఇండియన్ యూనియన్ అనే చెప్పుకుంటున్నాము. అయినప్పటికీ శ్రీ బుచ్చిరాయుడు, డాక్టర్ మూర్తిగారుకూడ చెప్పారు. India is neither a unitary nor a federal Constitution. ఇది చాలమంది కాన్‌స్టిట్యూషనల్ ఎక్స్‌పర్ట్స్, మన పార్లమెంటరీ వేత్తలు చెబుతున్న విషయం. అయితే, ఈ విషయాలలో కేంద్రానికి ఉన్నతమైన స్థానం వుండాలి. రాష్ట్రాలకు ఏ ఏ విషయాలలో ప్రత్యేకమైన అధికారాలు, హక్కులు వుండాలనే విషయంమీద ఇంతకాలంగా ఎట్లా జరిగినప్పటికీ గత సార్వత్రిక ఎన్నికలు జరిగిన తరువాత, కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలు, కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర మిశ్రమ మంత్రి వర్గాలు ఏర్పడిన తరువాత కొన్నికొన్ని ముఖ్యాంశాలు— కొన్ని రాజ్యాంగ సంబంధమైనవి, కొన్ని న్యాయసూత్రానికి సంబంధించినవి, కొన్ని ఆచరణ యోగ్యం కావడానికి సంబంధించినవి-చాలా విషయాలను చర్చిస్తూనే వున్నాము. కాన్‌స్టిట్యూయంట్ అసెంబ్లీలో ప్రొవిజనుపై చర్చిస్తున్నప్పుడు ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ చీఫ్ ఆర్కిటెక్ట్ అయిన డాక్టర్ అంబేద్కర్ గారిని చాలమంది విమర్శ చేశారు Dr. Ambedkar has reduced the status of the States to the status of municipalities and local boards. అని చాలమంది ఆయనను విమర్శించారు. డాక్టర్ అంబేద్కర్‌గారు బ్రిటిష్ కానిస్టిట్యూషన్‌యొక్క, వెస్ట్రన్ యూరపియన్ డెమొక్రాటిక్ కంట్రీస్‌యొక్క ప్రభావానికిలోనై భారతదేశంయొక్క స్వభావాన్ని గుర్తుంచుకోకుండా, రాష్ట్రాలకు విస్తృతమైన అధికారములు యివ్వకుండా సెంటర్‌యందే పవర్ కాన్‌సెంట్రేషను చేయడంకోసం ప్రయత్నం చేశారని చాలామంది పెద్దలు ఆయనను విమర్శ చేసినప్పుడు ఆయన చాల చక్కటి సమాధానం చెప్పారు. కాన్‌స్టిట్యుయంట్ అసెంబ్లీ రిపోర్టులు చదివితే తెలుస్తుంది. భారతదేశంయొక్క రాజకీయ పరిణామం— ఆర్థిక సమస్యలు, కులాలు, మతాలు, ప్రాంతీయాలు మున్నగు అనేక దృక్పథాలను మనసులో పెట్టుకొని యీ రాజ్యాంగాన్ని ఉత్తమమైన సాంప్రదాయాలతో ఆమోదించాలనే విషయం చెబుతూ, ఈ రాజ్యాంగం చాలా ఉత్తమమైనది, ఎంతోమంది అహోరాత్రాలు కష్టపడి తయారు చేశారు. ప్రపంచంలో ఏ ఒక్క దేశంలోకూడా ఏ రాజ్యాంగాన్ని ఇంత తక్కువ కాలంలో ఇంత ఉత్తమమైనదిగా తయారు చేయడం జరగలేదు, యీ రాజ్యాంగాన్ని భవిష్యత్తులో ఎవరైనా తప్పు అంటే నేను అంగీకరించను అనికూడా ఆయన చెప్పారు. The Constitution is not at wrong but I will charge the people with the power and the responsibility will be in the hands of the people who will be in power. కాన్‌స్టిట్యూషన్ అంటే మియర్

స్కెలిటన్ వంటిది. రక్తనాళాలు, మాంసకృత్తులు అన్నీ కలిసినప్పుడే ప్రాణం, జీవం కదలిక వుంటాయి. That is why Dr. Ambedkar demanded for constitutional morality. What we need is constitutional morality but we cannot be satisfied with the mere skeleton of the Indian Constitution We have achieved political freedom, political independence and we have yet to achieve social and economic freedom for the people of Bharath. అప్పుడే మనం స్వరాజ్యాన్ని, సుస్థిరమైన స్వతంత్రాన్ని నిలబెట్టుకో గలుగుతాము కాని ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ ఫ్రం బ్రిటిష్ హాండ్స్ టు ది ఇండియన్ పీపుల్ అనిమాత్రం శాటిస్‌ఫై అయితే లాభంలేదని ఆయన హెచ్చరిక చేయడంకూడా జరిగింది. 20 సం. ల స్వాతంత్ర్యం అనుభవించిన తరువాత హిందూదేశం అనే స్లోగన్ ఎవరైనా యిచ్చినట్లయితే అదిచాలా పెద్ద స్లోగన్ అని చెబుతాను. భారతదేశం యీ వేళ సుస్థిరమైన ప్రజాస్వామ్యాన్ని– ఆచరణలో పెట్టాలనుకున్నా– తుమించాలి, నేను చెప్పకతప్పదు. ఆర్.ఎస్.ఎస్. చీఫ్ గోల్వాల్కర్ ఢిల్లీలో మాట్లాడుతూ– It is a mad slogan I say. "India is for Hindus. Bharath is for Hindus. We want Akhand Bharath. India is not a joint stock company to be shared and Muslims, a minority, cannot be shareholders in this freedom", అనే యీ రకమైన ఉపన్యాసాలు, దేశానికి. ప్రజలకు నాయకత్వం వహిస్తున్నవారే ఒక ప్రక్క యిస్తుంటే యీ దేశ స్వాతంత్ర్యం ఏ రూపంలోకి పోతుందో చెప్పలేను. కాబట్టి దేశానికి ఆర్థికమైన స్వాతంత్ర్యం కావాలని వావిలాల గోపాలకృష్ణయ్య గారు చెప్పారు. కొన్ని విషయాలలో సాధకబాధకాలున్నప్పటికీ స్వరాజ్యం వచ్చిన తరువాత రాష్ట్రాలు ప్రతి చిన్న విషయానికి కూడా కేంద్రం దగ్గరకు పోయి ఒక కోటి రూపాయలు కావాలి, యివ్వండి అని దేవురించవలసిన పరిస్థితులు రాష్ట్రాలకు కల్పించకూడదని శ్రీ గోపాలకృష్ణయ్యగారి ఉద్దేశం. గోదావరి బ్యారేజిమీద రోడ్ కం రైల్ బ్రిడ్జి కావడానికి రెండున్నర - మూడు కోట్లు ఖర్చు అవుతుంది, ఒకటి - ఒకటిన్నర కోట్ల రూపాయలు రాష్ట్ర గవర్నమెంటు యిస్తుంది, మిగతా ఒకటి - ఒకటిన్నరకోట్లు మీరు యివ్వండి అని సెంట్రలు గవర్నమెంటును అడిగితే ఆనాటి కేంద్ర ఆర్థికమంత్రి లాభంలేదు, ఫైనాన్సెస్ సరిగా లేవు, కట్టడానికి వీలులేదు అన్నారు. అది తూర్పు గోదావరి జిల్లాలో వుండదు, పశ్చిమ గోదావరిజిల్లాలో వుండదు, మదరాసు-కలకత్తాలను లింక్‌చేసే నేషనల్ హైవే అది. దేశానికంతటికీ కావలసిన ముఖ్య విషయాన్ని కూడా కేంద్రం అంగీకరించలేదు. అనేక పర్యాయములు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు ఘోష పెడుతున్నప్పటికీ 14–15 కోట్లు యివ్వండి, నాగార్జున సాగర్ పూర్తిచేస్తాము, మేము తినడానికేగాక. ఇతర ప్రాంతాలకు కూడా ధాన్యం సరఫరా చేస్తాము అన్నప్పటికీ కూడా డబ్బులేదు, డబ్బులేదు అంటారు. కొత్త ప్రాజెక్టులు కట్టడానికి డబ్బులేదు. ప్లానింగు కమిషను ఒక సూపర్ బాడీగా వుందని చాలమంది ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. నెహ్రూగారు కూడ ఆఖరి రోజులలో యిట్లా ఫీల్ అయ్యారు. ఆయన ప్లానింగుకమిషను అధ్యక్షులుగా వున్నప్పటికీ కూడా ఆఖరి రోజులలో ఏమిటిది, సూపర్ కాబినెట్

లాగ వుంది, సూపర్ పవర్ ఏమిటి. పది లక్షలు కావాలన్నా, 20 లక్షలు కావాలన్నా ప్లానింగు కమిషనుకు రిఫర్ చేయాలి, డబ్బు కావాలంటే వారు డబ్బు లేదు అనడం, దానితో ఆగిపోవడం, ఏమిటి ఇదంతా అని భావించారు. పూల సుబ్బయ్యగారు చెప్పినట్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేక ఆగిపోతున్న పరిస్థితులున్నాయి. ఇక్కడనుంచి ఎస్టిమేట్సు కమిటీ పంజాబు, యు. పి. వెళ్ళినప్పుడు మేము డిల్లీలో ప్రధానమంత్రిని కలిసే అవకాశం దొరికింది. ఆమె ఆంధ్రులు బాగా పండిస్తున్నారు, దేశ సేవ చేస్తున్నారు, చాలా మంచిది అని చెప్పినప్పుడు చైర్మను అచ్యుతరెడ్డిగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారూ కూడ మేము ఎప్పుడూ కూడ పండించడానికి సిద్ధంగా వున్నాము, కాని మాకు కావలసిన పోచంపాడు ప్రాజెక్టు మున్నగు ప్రాజెక్టులకు డబ్బు యివ్వండి, మీరు ఎంత పుష్కలంగా డబ్బు యిస్తే అంతగా—దానికి పది రెట్లు పండించి దేశానికి యిస్తామని చెబితే ఇది నేషనల్ అవుట్‌లుక్‌తో తీసుకోవాలి, చాలా మంచిది, వుంటే అవైలబుల్ రిసోర్సెస్‌నుబట్టి చూస్తామని ఆమె సమాధానం చెప్పారు. ప్రతిచిన్న విషయానికీ కేంద్రం దగ్గరకు వెళ్ళవలసిన పరిస్థితి వుండకూడదు. భాష విషయంలో బుచ్చిరాయుడుగారు చెప్పారు. మదరాసువారు భాష విషయంలో ఒక స్టాండ్ తీసుకన్నారు. సూళ్లూరుపేట దాటిన తరువాత మదరాసు బార్డరులో ఎంటర్ అయితే రైల్వే స్టేషనులలో మూడు బోర్డులు కనుపిస్తాయి. ఒకటి టామిల్, రెండు తెలుగు, మూడు ఇంగ్లీషు. హిందీ ప్రస్తావన లేదు. ఆ రాష్ట్రం ఆ విధానం అవలంబిస్తోంది. నార్థరన్ ఇండియన్ స్టేట్సులో—పంజాబులో పంజాబీ భాష తప్ప రెండవ భాష లేదు. యు. పి. లో హిందీ తప్ప మరొకటి లేదు. సదరన్ లాంగ్వేజస్ విషయంలో వారిచ్చిన అస్యూరెన్సెస్ ప్రకారం దక్షిణభారత భాషలను వారి యూనివర్శిటీలలో, పాఠశాలలో పెట్టుతున్నారా? వారిచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు కనబడలేదు, అందుచేత యీ నేషనలిజంలో ఫెడరలిజం — స్టేట్సువారు గుత్తాధికారం తీసుకొని — ఫెనటిజం అనేది నార్దరన్ స్టేట్సులో డెవలప్ అయితే చిన్న రాష్ట్రాలవారు సబ్ సిటిజన్స్‌లాగ ఎంతకాలం వుండటం? ఇది చాలా దారుణం. జయప్రకాశ్ నారాయణ్ వంటి సుప్రసిద్ధ జాతీయవాది, సర్వోదయ వాది ఇటీవల చెప్పారు—బీహారు. రాజాస్థాన్, యు.పి రాష్ట్రాలను విడదీసి చిన్న రాష్ట్రాలను చేయడం మంచిదని సలహా ఇచ్చారు. ఎప్పుడైనా నదీ జలాల వివాదం, సెంటరు రాష్ట్రాల మధ్య వివాదం, ఆంధ్ర కన్నడ వివాదం, ఒరిస్సా-ఆంధ్ర వివాదం వంటివి రావడానికి అవకాశం ఉంటుందేమో అని ప్రజా సాంఘిక వాదులు అభిప్రాయపడుతున్నారు. మొత్తం అందరమూ ఒకటే అనే భావం ఉండవలసిందే. కాని బుచ్చిరాయుడుగారు చెప్పిన విషయాలు కూడా ఆలోచించాలి. ప్రస్తుతం నాలుగు రాష్ట్రాలు కలిస్తే దేశం అంతటా ఏమైనా చేయవచ్చు. అమెరికన్ సెనేటు మాదిరి ఉండాలని అంబేద్కరుగారు సూచించారు. అక్కడ పెద్ద, చిన్న అనే భేదం లేకుండా ఏ రాష్ట్రానికైనా రెండే స్థానాలుంటాయి. కేరళ ఐనా రెండు స్థానాలే. బీహారైనా రెండు స్థానాలే. ఆ రకమైన భావం రాజ్యాంగం అమలులోనికి వచ్చిన తరువాత కలిగింది. ఆయన

కూడా చెప్పడం జరిగింది. ఇటువంటి విషయాలు దృష్టిలో పెట్టుకుంటే భారత ప్రజలమైన మనం అన్ని రాష్ట్రాలలోను ఉత్తమ సాంప్రదాయాలను ఆర్థిక ప్రతిపత్తిని పెంపొందించుకోడానికి ఉపయోగపడుతుంది అమెరికాది ఫెడరల్ రాజ్యాంగం. తెల్ల, నల్ల భేదం లేదని, నీగ్రోలు అన్ని పబ్లికు స్థలాలలోనికి వెళ్ళవచ్చునని తీర్పు ఇచ్చిన తరువాత కూడా టెక్సాస్ ఇంకా కొన్ని రాష్ట్రాల గవర్నర్లు అంగీకరించలేదు. దానిని ధిక్కరించారు. యూనివర్సిటీకి వెళ్ళే నీగ్రోలను కాల్చి చంపారు. అక్కడ అటువంటి వీలున్నది. అక్కడ గవర్నర్లకు అటువంటి అధికారాలున్నాయి. It is an anomalous position in the American federal law or federal legislature or federal judiciary. మన ఇండియన్ రాజ్యాంగం అట్లా కాదు. సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన తరువాత చెన్నారెడ్డిగారైనా వెనకకు రాకతప్పదు. అధికారంలో ఉన్నాము కదా అని పెద్ద పార్టీ కదా అని కాదనడానికి లేదు. ఏదో ఒక శాసనం చేసిన తరువాత పూర్తిగా ఎంత చిన్న రాష్ట్రమైనా ప్రజలైనా గౌరవించవలసిన పరిస్థితి ఏర్పడింది. మన రాజ్యాంగం చాలా సాంప్రదాయాలతో మేధావులచేత అమలులో ఉన్న లోపాలను సరిచేసే వీలుండేట్లా తయారుచేయబడింది. వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రవేశపెట్టిన ఫెడరల్ విధాన తీర్మానాన్ని బలపరుస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను.

శ్రీ బి. నరసింహారెడ్డి (తుంగతుర్తి) :— అధ్యక్షా, మా పార్టీ వివిధ జాతులకు రాజకీయ స్వపరిపాలనా హక్కు కావాలని కోరుతుంది. దానికి ఇప్పుడున్న సమస్యల పరిష్కారానికి వావిలాల గోపాలకృష్ణయ్యగారి తీర్మానం. అందులో ఇమిడిఉన్న భావం దోహదం చేస్తుందనే ఉద్దేశంతో కొన్ని విషయాలు మనవిచేయదలచుకున్నాను. మనదేశం ప్రపంచంలో గొప్ప నేషన్ అనడంలో సందేహంలేదు. ఇది కేవలం ఒక జాతి మాత్రమేకాదు. అనేక నేషనాలిటీస్ సమ్మిళితం మాత్రమే. మనదేశ చరిత్రలోని అనేక ఘట్టాలు చూస్తే వివిధ జాతులవారైన ప్రజలు తమ రక్త తర్పణంచేసి సువర్ణాక్షరాలతో లిఖించిన సత్యం మనకు రుజువు అవుతుంది. విదేశ సామ్రాజ్యవాదం, ఔరంగజేబు నుంచి బ్రిటిషు సామ్రాజ్యవాదం వరకు వారి దురాక్రమణ చరిత్రలో మన దేశాన్ని మొత్తం ఆక్రమించుకోలేకపోయారు. కొన్ని తరాలు కావలసివచ్చింది. అనేక మారణాయుధాలుకల బ్రిటిషు సామ్రాజ్యవాదం జాతులను విభజించి పాలించు అనే ఎత్తుగడలలో ఆరితేరిన వారుకూడా కొన్ని తరాలు తీసుకొన్నారు. దానికి కారణం ఏమిటంటే నాటినుంచి నేటివరకు దేశాన్ని ఆక్రమించుకునే విదేశ పాలకులకు వ్యతిరేకంగా ఏ జాతికి ఆ జాతి తన స్వాతంత్ర్యంకోసం, దేశ స్వాతంత్ర్యంకోసం వీరోచితమైన పోరాటం నిర్వహించింది. దేశాన్ని మొత్తం ఆక్రమించడం సాధ్యంకాలేదు. ఔరంగజేబు కాలంలో శివాజీ తిరుగుబాటు చేసాడు. బ్రిటిషువారికి వ్యతిరేకంగా అనేక జాతులు స్వాతంత్ర్యం కోసం పతాకం ఎగరవేసారు. ఇది ఒక నేషన్ మాత్రమే కాదు. అనేక నేషనాలిటీస్ సమ్మిళితమనే చారిత్రక సత్యాన్ని గుర్తించి వ్యవహరించవలసి ఉంటుంది

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధించనప్పుడు నిజమైన స్వాతంత్ర్యం లేదని అందరికి తెలిసిన విషయమే. లోగడ అనుసరిస్తూ వచ్చి అపఖ్యాతిపాలైనా, జాతుల గౌరవానికి, జాతుల అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా తయారైన విభజించి పాలించు అనే దుర్నీతినే నేటికి కాంగ్రెసు పాలకులు అనుసరిస్తున్నారు. అంటే జాతుల స్వేచ్ఛను నిరాకరించి ఒక జాతిపై మరొక జాతిని ఉపయోగించుకుంటున్నారు. మూడు చెక్కలను తెచ్చి నైజాం నిరంకుశత్వానికి పాలు చేసినట్లుగానే కనీసం భాషాప్రయుక్త రాష్ట్రాలను ఏర్పరచడానికికూడా నిరాకరించిన సంగతి మనకు తెలుసు. కొందరి రక్తదానం చేసిన తరువాతనే ఆంధ్ర రాష్ట్రం అంగీకరించబడిన సంగతి తెలుసు. తిరిగి విశాలాంధ్ర ఏర్పర్చడానికికూడా పెద్ద చరిత్ర కావలసివచ్చింది. ప్రజలు బ్రహ్మాండమైన పోరాటం చేసిన తరువాతనే అంగీకరించారు. మిగతా భాషా రాష్ట్రాలు కూడా ప్రజలు పోరాటంచేసి ఆత్మ బలిదానంచేసిన తరువాతనే ఏర్పడ్డాయి. అయినప్పటికి ఒక జాతి మరొకజాతిపై పెత్తనంచేసే ధోరణిలోనే సాగుతోంది. దీని పర్యవసానమే అన్ని జాతులకు సమానమైన స్థానం పరిపాలనలో కాని ప్లానింగులో కాని లేదు. దీని పర్యవసానమే నేడు ఏర్పడి వున్న అసమానత్వం. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగం పేరుతో అనుసరిస్తున్న విధానం జాతుల స్వేచ్ఛకు ఆటంకం మాత్రమే కాక జాతుల అభివృద్ధికి వాటి ఆర్థిక, రాజకీయ, సాంఘిక వికాసానికి గొడ్డలిపెట్టుగా ఉన్నది. అందువల్లనే నేడు ఏర్పడి ఉన్న అసమానత్వం బ్రిటిషు సామ్రాజ్యవాదం కాలంలో అనుసరించిన జాతుల విచక్షణ విధానం కాంగ్రెసు కొనసాగిస్తూ వచ్చిన ఫలితమని చెప్పవచ్చును. రాష్ట్రాలకు కేంద్రానికి రిలేషన్స్ సమస్య వచ్చిందంటే రాజ్యాంగం సమస్య మాత్రమే కాదు. ఆయా జాతుల ప్రతిపత్తిని జన్మహక్కును గుర్తించకుండా నిరాకరించి ఒక జాతిమీద మరొక జాతి పెత్తనం చేసే పాలసీ ఫలితమని చెప్పవలసి ఉంటుంది. నాగాలాండునుంచి కేరళవరకు కేరళనుంచి కాశ్మీరువరకు జాతుల సమస్య, రాష్ట్రాల సమస్య ఏదో ఒక రూపంలో పరిష్కరించరాని సమస్యగా 20 సంవత్సరాల తరువాతకూడా అట్లాగే ఉంది. ఎందువల్ల ఆయా జాతులకు స్వతంత్ర ప్రతిపత్తి, ఆయా జాతులకు స్వపరిపాలనా హక్కు అనేటటువంటి సూత్రంమీద ఐచ్ఛికంగా ఈ దేశంలో నిలబడి, ఐచ్ఛికంగా తమ జన్మ హక్కులను సాధించుకుని దేశ అభివృద్ధిలో దేశ రక్షణలో దేశ భవిష్యత్తును తీర్చి దిద్దడంలో తమతమ పాత్రను ఐచ్ఛికంగా నిర్వహించే అవకాశం ఈ జాతులకు యివ్వడం లేదు. దాని పర్యవసానంగానే సెంటర్ స్టేటు రిలేషను సమస్య. వాస్తవంలో సెంటరు స్టేటు సమస్యలో ఆర్థిక అంశాలు యిమిడి ఉన్నాయని మనకు తెలుసును ప్లానింగు ఆ రూల్సే వేరే రూపాలలో వస్తున్నవని తెలుసును. దీని మూలకందం ఏమిటంటే జాతులను అణచే నిరంకుశ విధానం. బ్రిటిషు ప్రభుత్వం అనుసరించిన జాతి విచక్షణ విధానం. అగ్రజాతులు వెనుకబడిన జాతులను దోచుకునే విధానం. ఏదో ఒక రూపంలో అమలు జరుగుతున్నది. గుత్త పెట్టుబడిదారియొక్క పాలసీకి అనుగుణంగా ఉండడంవల్లనే కాంగ్రెసు ప్రభుత్వం దీనికి లొంగి ఈ పాలసీ అనుసరిస్తున్నందువల్లనే ఈ పరిస్థితి

ఏర్పడినది. లేకపోతే ఉక్కు ఉద్యమంలో 32 మంది వీరులు ఎందుకు బలికావలసి వచ్చింది? బ్రహ్మానందరెడ్డిగారు బొంకి ఒక వీరుని ఉపవాసదీక్షను వాయిదా వేయించి ఉద్యమంనుంచి తప్పుకోవలసిన దుర్గతి ఎందుకు పట్టింది? స్టీలు ఫ్యాక్టరీ సందర్భంలో బ్రహ్మానందరెడ్డిగారు పాదయాత్రలు చేసి అక్కడ కొన్ని యిక్కడ కొన్ని చెప్పి అవస్థలు పడడం దేనికోసం? ఈ నాడు ప్లానింగు చర్చలు జరుగుతున్న సందర్భంలో నంబూద్రిపాద్‌గారు చెప్పారు. ప్లానింగు చర్చలలో ఆయా రాష్ట్రాల ప్లానింగును తీర్చి దిద్దడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు గాని ప్రతినిధులకు గాని తగిన పాత్రగాని వారి వాయిస్‌కు తగిన అవకాశంగాని లేదని కూడా నంబూద్రిపాద్‌గారు చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని నిర్ణయించడంలో ఈ రాష్ట్ర ప్రతినిధులకు గాని పాలకులకు గాని ఏమయినా తమ అభిప్రాయం చెప్పుకునే అవకాశం ఉందా? సంజీవరెడ్డిగారి ప్రభుత్వ కాలంలో జ్ఞాపకం ఉంది. వారు స్వయంగా నిస్సహాయతను వెల్లడిస్తూ అన్ని పక్షాలను పిలుస్తూండేవారు మీరయినా ఆందోళన చేయండి వారు గుర్తించే పరిస్థితి లేదు అనేవారు. వెనుకబడ్డ రాష్ట్రాలకు అన్యాయం జరుగుతున్నదని ఆంధ్ర రాష్ట్ర అనుభవం ద్వారా తెలుస్తున్నది. ఆయా జాతులకు రాజ్యాంగబద్ధంగా స్వేచ్ఛ లేనట్లయితే తమ స్వపరిపాలనా హక్కు లేనట్లయితే తప్పనిసరిగా ప్లానింగులోనే కాదు సాంఘికంగాను మానసికంగాను తప్పనిసరిగా మాంద్యం ఏర్పడుతుంది అనడంలో సందేహం లేదు. ఈ నాడు కేరళకు కేంద్రానికి ఏర్పడిన సమస్య యిందువల్ల వచ్చింది. దానికి మూలకారణం కేంద్రప్రభుత్వం అనుసరించిన జాతుల విచక్షణపాలసీ పర్యవసానమే అయితే పరిష్కార సమస్య వచ్చినప్పుడు ప్రతిజాతికి తమభవిష్యత్తును తాము తీర్చి దిద్దుకునే అధికారం ఉండవలసి ఉంటుంది. అందుకోసం స్వపరిపాలన హక్కు ప్రతి జాతికి కావలసి ఉంటుంది. దానిని అమలు జరపడంలో కనీసం రాష్ట్రాలకు యింతకంటె ఎక్కువ అధికారాలు యిస్తే అది ఈ సమస్య పరిష్కారానికి కొంతవరకు దోహదం చేస్తుందని అభిప్రాయపడుతున్నాను. లేకుంటే దేశ రక్షణ పేరిట దేశభక్తి పేరిట చేస్తే చెల్లని రోజులు వచ్చినాయని గమనించాలని కోరుతున్నాను. ఈ దేశం ఒక జాతి కాదు. అనేక జాతుల సముదాయమని చరిత్రచెప్పిన సత్యం దేశరక్షణ పేరిట దేశభక్తి పేరిట ఒక జాతి మరొక జాతిని దోచుకోవడం, అగ్రవర్గాలవారు క్రింది వర్గాలను దోచుకునే పాలసీ అనుసరించబడుతున్నది అందుకు బాగా గురి అయిన జాతులలో వ న ఆంధ్ర జాతి ఒకటి అనేది మనకు బాగా తెలుసును. దానికి పరిష్కారం వివిధరాష్ట్రాలకు స్వపరిపాలన హక్కు యివ్వడమే. సోవియటు యూనియను చూసినా పెట్టుబడిదారి సమాజంలో అమెరికా చూసినా అర్థం చేసుకోవచ్చు. అందుచేత బ్రిటీషు సామ్రాజ్యవాదుల పాలసీయొక్క అవశేషంగా మనకు ఉన్న జాతుల విచక్షణ పాలసీ మానుకుని జాతుల స్వపరిపాలన హక్కు అంగీకరించే సూత్రం అంగీకరించాలని నేను కోరుతున్నాను.

శ్రీ జి. సత్యనారాయణరావు (ఎల్లంప) :—అధ్యక్షా, ఈ రోజుఇలాంటి చర్చకు అవకాశం కలిగించినందుకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారిని అభినందిస్తున్నాను. కాని వారు ప్రవేశపెట్టిన తీర్మానంలో to enlarge the

State list to ensure federal structure and real democracy' అంటున్నారు. అయితే మన రాజ్యాంగ ప్రణాళిక రీత్యా ఆలోచించినప్పుడు కేవలం ఫెడరల్ స్ట్రక్చరు లేదని చెబుతున్నాను. రాజ్యాంగ ప్రణాళిక ఏమి చెబుతున్నదంటే సామాన్య పరిస్థితిలో ఫెడరల్ స్ట్రక్చరు ఉంది, ఎమర్జెన్సీ పరిస్థితిలో యూనిటరీ అవుతుంది. ఫెడరల్ స్ట్రక్చరు అనే మాటలో రియల్ డెమాక్రసీ ఎన్ష్యూర్ చేయడానికి కావాలంటున్నారు. ఈ రోజు పరిస్థితి ఆలోచించినప్పుడు వారు ప్రవేశపెట్టిన తీర్మానం ద్వారా రియల్ డెమోక్రసీ ఎన్స్యూర్ అవుతుందా అనేది అనుమానాస్పదంగా ఉంది, మన రాజ్యాంగ ప్రణాళిక తయారుచేసినప్పుడు డాక్టర్ అంబేద్కర్ గారు, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ గారు, రాజేంద్రప్రసాద్ గారు మొదలైన మహాశయులు కూర్చుని బాగా చర్చించి మన దేశం ఏ విధముగా స్వాతంత్ర్యం పోగొట్టుకున్నదీ దృష్టిలో పెట్టుకని 1857 సంవత్సరంలో జరిగిన చారిత్రక సంఘటనలను దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగ ప్రణాళికను సృష్టించారు. ఏదో ఒక దేశాన్ని దృష్టిలో పెట్టుకొని ఫెడరలు కాన్స్టిట్యూషను ఉండాలని గాని యూనిటరీ కాన్స్టిట్యూషను దృష్టిలో పెట్టుకొని చేయలేదు. భౌగోళిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చారిత్రిక సంఘటనలను దృష్టిలో పెట్టుకొని సామాన్య పరిస్థితులలో ఫెడరలు కాన్స్టిట్యూషను, ఎమర్జెన్సీలో పూర్తిగా యూనిటరీ కానిస్టిట్యూషను ఉండాలని నిర్ణయించారు. ఈ రోజు రెండే భావాలున్నాయి. ఫెడరలు కానిస్టిట్యూషను ఉండాలా లేక యూనిటరీ కానిస్టిట్యూషను ఉండాలా అని చర్చిస్తున్నారు. రీసెంటుగా జస్టిసు చాగ్లా, సెతల్వాద్ గార్లు యిప్పటి పరిస్థితులలో ఫెడరల్ కానిస్టిట్యూషను కాదు, యూనిటరీ కాన్స్టిట్యూషను కావాలని వక్కాణించారు. ఈ రోజు మన దేశంలో ఘాతకమైన పరిస్థితులున్నాయి. ఒకవైపు చైనా మరొకవైపు పాకిస్తాన్ మనలను కబళించాలని దురుద్దేశంతో ఉన్నారు. అంతేకాకుండా మన దేశంలో అంతరంగిక పరిస్థితులు ఎలా ఉన్నాయంటే మన దేశాన్ని యితర దేశాలకు అప్పచెప్పాలని స్వతంత్రాన్ని భగ్నం చేయాలని కొందరు ఆలోచిస్తున్నారు, ఇలాంటి పరిస్థితులలో స్టేటులిస్టులో పవర్సు ఎక్కువ చేయడం వాంఛనీయమా అని అనుమానాస్పదంగా ఉంది. ఈ రోజు పరిస్థితిని అనుసరించి దేశ రక్షణను పెంపొందించాలన్నా పౌరుల హక్కులను రక్షించాలన్నా సెంటరు గట్టిగా ఉండవలసిన అవసరం ఉంది. సెంటరు వీకుగా ఉంటే పౌరుల హక్కులకు భంగం కలగడానికి ఆస్కారం ఉంది. రాజ్యాంగ ప్రణాళిక యిచ్చే హక్కులు ముఖ్యమా స్టేట్సు యొక్క హక్కులు ముఖ్యమా భారతదేశ రక్షణ ముఖ్యమా అని ఆలోచించినప్పుడు భారతదేశం యొక్క రక్షణే ముఖ్యము కాని తక్కినవి ముఖ్యమని అనుకుంటే అది పొరపాటు అవుతుందని సభవారి దృష్టికి తెస్తున్నాను మన మిత్రులు మనది నేషనాలిటీస్ సమ్మేళనం అంటున్నారు. ఇండియా ఈజ్ ఏ నేషన్ ఇలాంటి భావనలు చూస్తే విచారం కలుగుతుంది. స్టేట్సు యొక్క రిసోర్సెస్ కావాలనుకున్నప్పటికికూడా స్టేట్సు యొక్క లిస్టు ఎక్కువచేస్తే దాని పరిణామం యింకొక విధముగా తేలుతుంది. టు ఎన్లార్జ్ ది స్టేట్ లిస్ట్ అంటున్నారు. అది కాదు. నిజంగా యిప్పుడు

మాట్లాడిన మిత్రులు అందరూ ఫైనాన్సియలు రిసోర్సెస్ ఎక్కువ కావాలన్నారు కాని స్టేటు లిస్టు ఎక్కువ చేయాలని చెప్పడం లేదు. కనుక టు ఎన్‌లార్జ్ ది ఫైనాన్సియల్ రిసోర్సెస్ ఆఫ్ ది స్టేటు అనాలిగాని వారు చెప్పినట్లు గాదు. స్టేటు లిస్టును ఎన్‌లార్జ్ చేస్తే సెంటరును వీక్ చేస్తున్నాము. అప్పుడు భారతదేశ రక్షణ అనుమానాస్పదముగా ఉంటుంది. దేశంలో మానసిక పరిణామాలు చూసినప్పుడు భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి త్యాగాలు చేసిన ఫలిత నిలబెట్టుకోగలమా అని అనుమానంగా ఉంది. ఈ రోజు మన రాజ్యాంగ ప్రణాళికను భారతదేశ స్వాతంత్ర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలి గాని కేవలం స్టేట్సు యొక్క రిసోర్సెస్ ఎక్కువగా లేవు ప్లానింగు దెబ్బ తింటుంది అనే దృష్టిలో ఆలోచిస్తే చివరకు స్టేటు లిస్టు ఎక్కువచేసే సెంటరు వీకు అవుతుంది, భారతదేశ రక్షణ దెబ్బతింటుంది. మనది రిజిడ్ కాన్‌స్టిట్యూషనుకాదు. ఫ్లెక్సిబిల్ కానిస్టిట్యూషను కనుక మన ఫస్టు సెంటస్సే రిపబ్లిక్ అని చెప్పారు. భారతదేశంలో ప్రతివారికీ వయోజన వోటింగు హక్కు యిచ్చారు. సెంట్రలు గవర్నమెంటు ఎప్పుడయినా స్టేటుకి ఆర్థికవనరులు కలిగించకుండా ఉంచే డిమాండు చేయడానికి ఆస్కారం ఉంది. మన ఆర్గ్యుమెంటు మీద ఆధారపడి ఉంటుంది. ఇండస్ట్రియలుగా మనరాష్ట్రం బలహీనంగా ఉందంటే మనఆర్గ్యుమెంటు సెంట్రలు గవర్నమెంటు ముందు బాగా పెట్టలేదన్నమాట. అంతే కాని కానిస్టిట్యూషనులో లోపం అనుకోవడం పొరపాటని మనవిచేస్తున్నాను. మన constitution ను మనం చాలా బాగా ఆలోచించి పెట్టినటువంటిది. కాని దానికి యింతకు ముందు ఎన్నో amendments వచ్చాయని నేను ఒప్పుకుంటాను. కాని ఇప్పుడు ఈ state list ఎక్కువ కావాలని పెడుతున్నటువంటి ఈ amend ment చాలా భయోత్పాతమైనటువంటిదని మాత్రం అందరిముందు చెప్పక తప్పదు. కారణం ఏమిటంటే financial resources ఎక్కువకావాలని మీరు అడగవచ్చు కాని state list ఎక్కువకావాలని అడుగుతున్నారంటే మీరు centre ను దెబ్బతీయాలని కోరుకుంటున్నారన్నమాట. కనుక మన మిత్రులు యిప్పుడు తీసుకువచ్చిన ఈతీర్మానం నిజంగా centre ను weak చేసేదిగా వుంది. దానియొక్క పరిణామం ఏమి తేలుతుంది? అంటే పూర్తిగామనం ఏ పౌరహక్కులు కావాలని కోరుకుంటున్నామో, మనం ఏదేశరక్షణనైతే అత్యంత ప్రధానంగా ఎంచుకుంటున్నామో వాటిని పూర్తిగా దెబ్బతీసుకోడానికి ఆస్కారంవుంది. కనుక నేను మన మిత్రులను కోరేదేమిటంటే ఒక వేళ యిలా కాకుండా యింకెలా పెడితే బాగావుంటుందనే విషయాన్ని ఒక పర్యాయం ఆలోచించమని మనకు resources ఎక్కువకావాలన్నమాట వాస్తవమే. కాని ఈరోజు resources విషయంలో కూడా చూచుకుంటే ఒక విధంగా defence యొక్క బడ్జెట్ ఎలా ఎక్కిపోతున్నదంటే దేశంయొక్క రక్షణకు చేసుకొనే దృష్ట్యా defence విషయంలో ఎన్ని రూపాయలు ఖర్చుపెట్టినప్పటికీ అది యింకా తక్కువె అనిపిస్తూ వుంటుంది. కారణంఏమిటంటే దేశంయొక్క రక్షణయే మనకి ముఖ్యాతి ముఖ్యమైనటువంటి అవసరమైనది. కనుక state resources ఒకవేళ కొంచెం నాఫర్వాలేదు కాని central resources ఎక్కువగా వుండాలనేది మాత్రం

అనుమానాస్పదం అయినటువంటి విషయం కాదు. ఇది తప్పకుండా వుండితీరాలి. Central Government ఒకవిధంగా ఎక్కువ కావాలని యింతమట్లో ఎక్కువగావుండాలి. Defence, foreign trade కూడా యిందులో లేదు. Foreign trade ఏదో Central Government చేస్తుందకాని State Governments చేయవుఅని నేనంటున్నాను కనుక అదికూడావుండాలి యిక్కడ; '' so as to confine to foreign affairs, defence, planning and co-ordination to the Centre and to enlarge the financial resources and it must not be to enarge the State List. but not to enforce the federal structure, given by the Constjtution.'' అని వుండాలి. మనం federal stucture అని లేకుండానే యిక్కడ ఏదో real democracy అని అంటున్నారే ఆ real democracy ని ప్రభుత్వం నిరూపించే ఆస్కారంవున్నది. Democracy లో మనం ఏమి కోర్తున్నాం? పౌరులయొక్క రక్షణ కావాలని కోరుకుంటున్నాము. ప్రయోజన ఓటింగు కావాలని కోరుకుంటున్నాము. మహాత్మాగాంధీ గారియొక్క పోరాటంవల్లమనకు స్వాతంత్ర్యం వచ్చింది. ఈ సూత్రం కనుక ప్రవేశపెట్టే పక్షంలో మహాత్మాగాంధీ గారు ఏదైతే కోరారో, సుభాస్ చంద్రబోస్ గారు ఏదైతే కోరారో దీనిద్వారా మనదేశంయొక్క రక్షణ, దెబ్బవుండదు. డెమోక్రిసీ యొక్క సూత్రాలు ఏవైతే వున్నాయో అవి దీనివల్ల దెబ్బతినే అవకాశం, ఆస్కారం వుంది. కనుక ఈ సూత్రం ఏదైతేవుందో దానికి తీర్మానంవల్ల చాలా నష్టం కల్గుతుంది. ఇప్పుడు తీసుకువచ్చి ప్రవేశపెట్టిన ఈ తీర్మానంవల్ల చాలా భయోత్పాతమైన పరిణామం వుంటుందని నేననుకుంటున్నాను. మనకు కావలసినంత financial resources ఎక్కువ కావాలని కోరవచ్చు, but not the federal structure Federal sturcture కావాలని కోరుకోకూడదు నిజంగా ఈవేళ దేశంలో వున్నటువంటి పరిస్థితులు చూస్తుంటే మనకు unitary sturcture మాత్రం కావాలని నేను ఒక్కొక్కప్పుడు కోరుకొంటున్నాను.

Not the federal structure ; keeping in view the interests of the country and the fostering of real democracy in our country, if the resolution of Sri Vavilala Gopalakrishnayya is accepted, our democracy is bound to be a failure ; and he will be nowhere. I request the hon. Mover of the Resolution to consider the issue realistically and not in an emotional way.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, యీ తీర్మానము చాలా చర్చకు అవకాశం యిచ్చేటటువంటి తీర్మానము. దురదృష్టవశాత్తు అటువంటి చర్చకు అవకాశం యిచ్చే తీర్మానంలోనే నాకు అట్టే మాట్లాడడానికి time వుండడంలేదు ఎందుచేతనంటే ఒకవిధంగా ఈ సమస్యపైన చర్చించేటప్పుడు అసలు substance miss అయిపోయి shadow తో యెంతైనా కీచులాటో గుంజులాటో చేసేటటువంటి అవకాశం వుంటుంది. ఇప్పుడు ఒకదేశంయొక్క రాజ్యాంగ విధానం ఆ దేశపు ప్రజలయొక్క ఆర్థిక, రాజకీయ సాంఘిక జీవనాన్ని ప్రతిబింబింపజేసేటటువంటి నిర్మాణ సూత్రాలకు సంబంధించినటువంటిది. కనుక మనదేశంయొక్క రాజ్యాంగ విధానం యిప్పుడు Indian

Constitution ఆ పుస్తకం చూస్తే దాంట్లో నిర్వచించినటువంటి మాటలను చూస్తే సమ్మోహం అయిపోతే అది అర్థం చేసుకున్నట్లుకాదు. అది యేటట్లయితే దీనిని Government of India Act తో పోల్చినట్లయితే యెంతమటుకు దానితో సంబంధం వున్నది. State Legislature యేమిటి, Governor యేమిటి తరువాత Common Wealth తో దానికి వున్నటువంటి సంబంధాలు యేమిటని చూచినట్లయితే నిజంగా కొన్ని సంబంధాలు వుండనే వున్నాయి. అంతేకాక రాజ్యాంగ విధానాన్ని మనము తీసుకున్నట్లయితే నిజంగా మనం ఒక Sovereign Republic అయినప్పటికికూడ, యిందులో వింత యేమిటో, దురదృష్టం యేమిటో కాని మనం full member of the Common Wealth, అని accept చేస్తూ British Queen ను మనం Symbol గా వప్పుకుంటున్నాము. Free association of independent members లో మనం ఒకళ్ళుగా వున్నాం. కనుక Common Wealth కు ఆవిడ ఏవిధంగా హెడ్డో మనకుకూడా ఆవిడే Head గా వున్నది. కనుక దీనినిబట్టి చూచినట్లయితే నిజంగా మనం Constittion తీసుకున్నట్లయితే మొట్టమొదటిది "We, the people of India, having solemnly resolved to constitute India into Sovereign Democratic Republic and to secure to all its citizens :

Justice, Social, Economic and Political :

Liberty of thought, expression, belief, faith and worship ;

Equality of Status and of Opportunity ; and to promote among them all

Fraternity assuring the dignity of the individual and the unity of the Nation." అని ఈవిధంగా మనం 1949 లో నిర్వచించుకున్నాము. ఈ సూత్రాలు బ్రహ్మాండమైనటువంటి సూత్రాలు. వేరొకమూల చూచినట్లయితే రెండువందల సంవత్సరాలు ఈదేశాన్ని పీల్చి పిప్పి చేసినటువంటి సామ్రాజ్యానికి అధిపతిగానున్నటువంటి ఆవిడె మనకు ఈనాడు Head క్రింద వున్నది, ఒక symbol క్రింద వున్నదనే ఈ మాటలతో సమ్మోహితులం అవడానికి వీటులేదు. కనుక అసలు ఈ తీర్మానంలో States కు ఏ ఏ powers ఎన్నెన్ని ఉన్నాయి? Concurrent list లో ఏ subjects వుండాలి ? State list ఏమిటి, union list ఏమిటి ? ఏ list దేనికి వుండాలి ? మన అధికారాలు ఏమిటి ? ఇవన్నీ పైకి మామూలుగా కనుపించే form లో, స్వరూపంలో ఒకవిధంగా వాదించడానికి పెద్ద సమస్యగా వున్నప్పటికీకూడా మనం కొంచెం లోతుకు పోవలసినటువంటి అంశంక్రింద యిది చర్చించవలసినటువంటి విషయం అధ్యక్షా ! కనుక సాంఘికంగా, ఆర్థికంగా రాజకీయంగా మనం వున్నటువంటి ఈ వ్యవస్థ ఈ వేర్లనుబట్టి కాకుండా దీని నిర్మాణం అంతాకూడా కలిగినటువంటి వాళ్ళకు ఆధిపత్యం యిచ్చేటటువంటి నిర్మాణంక్రింద వున్నది. అయితే General Voting వున్నది. స్వతంత్రం వచ్చింది, ప్రజలందరికి Voting హక్కు వున్నది. ఈ Voting హక్కుద్వారా మన రాజ్యాంగ విధానాన్ని నడుపుకునేటటువంటిది వున్నది. కాని ధనవంతుడు పేదవాడికి సమానం అయినప్పటికి

కూడా జీవితంలో సమానత్వంలేదు. ఆధిపత్యంలో States లో కాని, Centresలో కాని ఆధిపత్యంలోకి వచ్చేటటువంటి వర్గాలన్నీకూడా నిజంగా కల్గినటువంటి వర్గాలన్నీ పోతున్నాయి. కనుక ఈ రాజ్యాంగ విధానం అమలు ఎట్లా వున్నప్పటికీకూడా యిది అంతాకూడా ఈనాడు వచ్చే conflicts, ఈనాడు మన ఆలోచనలో వచ్చేటటువంటి భేదాలు ఈనాడు మనం పెట్టేటువంటి తీక మకలన్నీకూడా ఈ సాంఘిక విధానంపైన వున్నదని మరచిపోడానికి వీలులేదు. అర్థ్యంగా, అదే లేకపోయేటట్లయితే Government of India Act కి, Indian Constitution కి అట్టే తేడాలేదు. కనుక లోతుగా దీనిలోనికి పోవలసి వుంటుంది. మిగతా విషయాలు తరువాత చెప్తాను.

Mr. Deputy Speaker :—The House is adjourned till 8–30 A.M tomorrow.

The House then adjourned till Half-Past Eight of the clock on Friday, the 6th December, 1968.